సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 265
బుధవారం | 16 జూలై 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ షష్టి రా.8.24 వరకు, పూర్వాభాద్ర ఉ.6.13 వరకు వర్జ్యం మ.3.18 నుంచి 4.49
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.37 నుంచి 12.29 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



- లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు
- 317 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 113 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

వివరాలు-5లో

## రష్యా ఇంధనం కొంటే 500శాతం టారిఫ్‌లు

### భారత్, చైనాకు అమెరికా స్ట్రాంగ్ వార్నింగ్



6లో

రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ సహా ఇతరదేశాలకు షాక్ ఇచ్చేందుకు అగ్రరాజ్యం అమెరికా సిద్ధమవుతోంది. రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారత్ సహా ఇతర దేశాలపై 500 శాతం టారిఫ్లు విధిస్తామని హెచ్చరించింది.

## శుభాంశుకు సీఎం రేవంత్ అభినందనలు

- అంతరిక్ష కేంద్రం నుంచి భూమిపై అడుగుడిన శుభాంశు శుక్లా బృందం
- శుభాంశు ధైర్యం, అంకితభావం స్ఫూర్తిగా నిలుస్తుందన్న రేవంత్ రెడ్డి



2లో

## ఇష్టానుసారం పోస్టులు
# పెడతారా?

- వీటి కట్టడికి ఏదో ఒకటి చేయాల్సిందే..
- సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులపై సుప్రీం
- తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న ధర్మాసనం



6లో

సోషల్ మీడియాలో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది.

## భూమిపై దిగిన
# భారతీయ వ్యోమగామి

- 20 రోజుల అంతరిక్ష యాత్ర విజయవంతం
- శుభాంశు శుక్లా రాకకు 22 గంటల సమయం
- ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు
- శుభాన్షు శుక్లా కుటుంబం సంబరాలు



6లో

భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా ఆగస్టు 17న భారత్ కు తిరిగి రానున్నారు. శుభాన్షు శుక్లా తన ఇతర సహచరులతో కలిసి జూలై 15 మంగళవారం అమెరికాలోని కాలిఫోర్నియాలోని శాన్ డియాగో తీరంలోని పసిఫిక్ మహాసముద్రంలో భూమిపై దిగారు. స్పేస్‌ఎక్స్ కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో భారత్ కు చెందిన శుభాంశు శుక్లా అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలాండ్ కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నివ్స్కీ, హంగేరీకి చెందిన టిబోర్ కాపులతో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో ఆక్సియోమ్ మిషన్ 4ను విజయవంతంగా పూర్తి చేసి భూమికి తిరిగి వచ్చారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ
# అనవసరం

- బనకచర్ల అజెండాపై తెలంగాణ అభ్యంతరం
- పెండింగ్ ప్రాజెక్టులు సహా వివిధ అంశాలను అజెండాగా పంపిన తెలంగాణ
- బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవన్న తెలంగాణ ప్రభుత్వం
- కేంద్రానికి లేఖ పంపిన తెలంగాణ సర్కారు

ఏపీకి తెలంగాణ ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. బనకచర్ల ప్రాజెక్టు వ్యవహారంపై ఏపీతో చర్చలు జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం నో చెప్పింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఓ లేఖ రాశారు.



7లో

## దేశ వ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణ

సీఈసీకి 7 సూచనలు చేసిన టిడిపి ప్రతినిధి బృందం 6లో

## చివరి క్షణంలో నిమిష ఉరిశిక్ష వాయిదా!

ఫలిస్తున్న విదేశాంగ శాఖ యత్నాలు 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పారిశ్రామిక రంగాన్ని
# ప్రోత్సహిస్తాం

- పారిశ్రామిక రంగం అభివృద్ధికి సహకరిస్తాం
- నూతన పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- రాయితీలతో అనుమతులు ఇస్తాం : సీఎం రేవంత్ రెడ్డి

పారిశ్రామిక రంగంలో పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



2లో

## రైల్వే జీఎం శ్రీవాస్తవతో
## పురందేశ్వరి భేటీ



పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవను కలిసి, నియోజక వర్గ పరిధిలోని రైలు అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. రైల్వే అధికారులు, అలాగే రైల్వే యూనియన్ నాయకుడు ఉన్ని కృష్ణన్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, కొవ్వూరు మున్సిపాలిటీ బిజెపి కౌన్సిలర్ పిఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాంగ బద్ధమైన
# హక్కులు కల్పించాలి

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు, ఆర్డినెన్స్ అమలుపై, న్యాయపరమైన అంశాలపై చర్చ
- బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ హరికృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్య



## అంతా ఇంతే!




మీకు పీవీనే స్ఫూర్తినా సార్

## దూం ధాంగా ఇందిరా
# మహిళా శక్తి సంబురాలు

- రూ. 20.56 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కు అందచేత
- ఇందిరా మహిళా శక్తిని చాటే విధంగా దేవతా వేషధారణలో మహిళలు
- ఆడబిడ్డల ఆనందమే తెలంగాణ సౌభాగ్యం
- దేశానికి స్ఫూర్తిగా ఇందిరా మహిళా శక్తి విజయాలు
- స్పష్టం చేసిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ఆడబిడ్డల ఆనందమే తెలంగాణ సౌభాగ్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో తెలంగాణ మహిళలు గణనీయమైన విజయాలను సాధిస్తు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు.



7లో

## బోనం ఎత్తిన ఉస్మానియా
# యూనివర్సిటీ



2లో

- ఆల్ బ్యాక్వర్డ్ క్యాస్ట్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పణ
- ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ టీ. చిరంజీవులు

## ప్రస్తుతం డిగ్రీలు కాదు
# స్కిల్స్ అవసరం



2లో

- ప్రస్తుత పరిస్థితుల్లో సక్సెస్‌కు మంత్రం ఇదే
- స్మార్ట్ వర్క్‌తో కూడిన హార్డ్ వర్క్ చేయాలి
- ఆటోమేషన్ వల్ల కొత్త ఉద్యోగాలు వస్తాయి ఆందోళన వద్దు
- విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు దిశా నిర్దేశం

సూర్య
హైదరాబాద్
బుధవారం
16 జూలై 2025



# మహిళల భద్రతపై పోలీసుల కట్టుదిట్టు చర్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ నగరంలో బోనాల పండుగ సందర్భంగా సంబరాలు మిన్ను చీల్చాయి. అయితే ఈ ఉత్సవాల్లో కొంతమంది యువకులు అసభ్యంగా ప్రవర్తించి శాంతిని భంగపరిచే విధంగా వ్యవహరించడంతో పోలీసులు కఠినంగా స్పందించారు. బోనాల సందర్భంగా మహిళల భద్రతకు గట్టి ఏర్పాట్లు చేసిన పోలీసులు %-% ముఖ్యంగా షీ టీమ్స్ కీలకంగా వ్యవహరించాయి. వివిధ ప్రాంతాల్లో డ్రోన్లు, సివిల్ డ్రస్లో పోలీసులు, సీసీ కెమెరాల ఆధారంగా నిరంతర నిఘా పెట్టారు. బోనాల సందర్భంగా మహిళలపై అసభ్య వ్యాఖ్యలు, చెడు చూపులు, అసౌకర్యకరంగా వ్యవహరించిన 478 మంది ఆకతాయిలపై కేసులు నమోదు చేశారు. వీరిలో కొంతమంది యువకులు మద్యం సేవించి అసభ్య ప్రవర్తనలో పాల్గొన్నారు. ఇటువంటి ప్రవర్తనకు పాల్పడిన 288 మందిని పోలీస్ కౌన్సెలింగ్కు తీసుకెళ్లారు. తల్లిదండ్రుల సమక్షంలో వారిని చైతన్యపరిచి, మరోసారి ఇలాంటిదే చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వదిలారు.సాక్ష్యాధారాల ఆధారంగా ఐదుగురిపై జరిమానాలు, ఒకరికి న్యాయస్థానం జైలుశిక్ష విధించింది. ఇలా శిక్షలు విధించటం ద్వారా ఇతరులకు హెచ్చరికగా మారాలని పోలీసులు పేర్కొన్నారు. సిటీ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బోనాల పండుగ ప్రజల ఉత్సాహంతో కొనసాగుతోంది. కానీ కొన్ని చోట్ల మహిళలపై అసభ్య ప్రవర్తన మాకు గుర్తించబడింది. ఎవరైనా తప్పులు చేస్తే వారి ప్రవర్తనకు తగిన కఠిన శిక్షలు విధిస్తాం. షీ టీమ్స్, ప్రత్యేక బృందాలు చురుగ్గా పని చేస్తున్నాయి. హైదరాబాద్లో బోనాల పండుగ సందర్భంగా ఆకతాయిల వేధింపులు పోలీసులకు సవాలుగా మారాయి.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు పోలీసుల చర్యలు ఇంకా కఠినతరంగా ఉండాలన్నది పలువురు నిపుణుల అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తాం



● పారిశ్రామిక రంగం అభివృద్ధికి సహకరిస్తాం ● నూతన పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
● రాయితీలతో అనుమతులు ఇస్తాం : సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పారిశ్రామిక రంగంలో పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రాయితీలు, అనుమతులను మంజూరు చేయడం వంటి సానుకూల వాతావరణం కల్పిస్తామని చెప్పారు. శామీర్పేట్ జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయాలజిక్స్ కొత్త యూనిట్కు ముఖ్యమంత్రి గారు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, వివేక్ వెంకటస్వామి గారు, శాసనసభ్యులు పి. సుదర్శన్ రెడ్డి గారు, ఐకార్ మేనేజింగ్ డైరెక్టర్ సూదిని ఆనంద రెడ్డి గారితో పాటు అధికారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఐటీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఫార్మా, బయో సైన్సెస్లతో పాటు ఇతర రంగాల్లో పెట్టుబడులతో ముందుకొచ్చే పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పెట్టుబడులకు చైనాకు ప్రత్యామ్నాయంగా పారిశ్రామిక రంగం భారత్ వైపు దృష్టి సారించగా, అందుకు అత్యుత్తమ గమ్యస్థానంగా తెలంగాణ ఉండాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నది మా ఆలోచన. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని నిర్దేశించగా, అందులో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్దేశిత గడువు నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యంతో పెట్టుకున్నాం. బల్క్ డ్రగ్స్, వాక్సిన్ల తయారీలో ప్రపంచంలోనే తెలంగాణకు పేరు ప్రఖ్యాతులు వచ్చాయంటే ఇక్కడి పారిశ్రామిక వేత్తల కృషి ఎంతో ఉంది. కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని బయపెడుతున్న సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే వ్యాక్సీన్లు తయారు చేసి దాదాపు వంద దేశాలకు సరఫరా చేసిన సందర్భం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. దేశంలో 33 శాతం వ్యాక్సీన్లు తెలంగాణ నుంచి ఉత్పత్తి అవుతుండగా, 40 శాతం మేరకు బల్క్ డ్రగ్స్ ఉత్పత్తు చేస్తున్నామంటే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టిన వారు ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. ఈ మధ్య కాలంలో బయో, ఫార్మసీ రంగంలో కూడా ప్రపంచంలోని అత్యాధునిక విధానాలు అవలంభిస్తున్న పరిశ్రమలను అహ్వానించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. జినోమ్ వ్యాలీ పెట్టుబడుదారులకు స్వాగతం పలుకుతున్నాం. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ప్రోత్సాహకాలను అందిస్తుంది. మీ మద్దతు కావాలి. పెట్టుబడులు పెట్టండి..” అని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు ఐకార్ లోగో ఆవిష్కరించగా, మంత్రి వివేక్ వెబ్సైట్ను ప్రారంభించారు.

## శుభాంశు శుక్లా బృందానికి సిఎం రేవంత్ అభినందన





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అంతరిక్షంలో సాహసోపేతమైన, చారిత్రాత్మక మిషన్ను విజయవంతంగా పూర్తి చేసుకుని భూమికి సురక్షితంగా తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించడం భారత అంతరిక్ష చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. శుభాంశు ప్రదర్శించిన ధైర్యం, అంకితభావం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలుస్తారని అభినందించారు. పైలట్ శుభాంశు భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకోవాలని, దేశానికి మరింత సేవ చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కాగా, రోదసిలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే పలు ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా మంగళవారం భూమికి తిరిగి వచ్చారు.

# ఫ్యూచర్ సిటీ గేమ్ చేంజెర్




## హైదరాబాద్ నగరం భవిష్యత్తులో అభివృద్ధి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భవిష్యత్తులో హైదరాబాద్ అభివృద్ధితో ఊహించని రీతిలో అభివృద్ధి చెందడం ఖాయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు.మూసి పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊహకు అందదు అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా సీఎం రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్, ఉన్నతాధికారులను సంప్రదించవచ్చు.. మా ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. పెండింగ్ పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ప్రభుత్వం పరిశ్రమలు పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం.. హైదరాబాదులో సృష్టించే సంపదను రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్దాం అని అన్నారు. సంపద సృష్టించడం ఒక సాధన మాత్రమే మన ప్రజల గౌరవాన్ని పెంపొందించడం వారి ఆశయాలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కీ వందేళ్ల పైగా అనుభవం ఉంది. హైదరాబాద్ నగరం ఒక వర్తక నగరం నుంచి ప్రపంచ స్థాయి నగరం గా ఎదిగే వరకు ప్రతి దశలోనూ ఎఫ్ సి సి ఐ ముందు నడిచింది.ఫోర్త్ సిటీగా పిలుచుకుంటున్న ఫ్యూచర్ సిటీ ఈ రాష్ట్రానికి ఒక గేమ్ చేంజర్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాదులోని ఎఫ్ టి సి సి ఐ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం ప్రసంగించారు. మూసి పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పనులు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఎవరి ఊహకు అందదని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కు ఔటర్ రింగ్ రోడ్డు కు మధ్య ఐటీ, ఫార్మా, హౌసింగ్ వంటి అనేక క్లస్టర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రచిస్తున్నామని, వాటిని అభ్యుదయ పారిశ్రామికవేత్తలకు కేటాయించి ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిపారు. మాది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తల కోసం మా ద్వారాలు తెరిచే ఉంటాయి అన్నారు. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు చిన్న సమస్య వచ్చినా స్పందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పారిశ్రామికవేత్తలు కోరినట్టు పెండింగ్లో ఉన్న పవర్ బిల్లులను సింగిల్ టైం సెటిల్మెంట్ చేసేందుకు ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు హైదరాబాద్ నగరం అత్యంత అనుకూలమైనదని ఇక్కడి వాతావరణం, పెద్ద ఎత్తున ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల ద్వారా వచ్చే నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు ఎంతమంది పెట్టుబడిదారులనైనా అక్కున చేర్చుకుంటుందని, అవకాశాలు కల్పిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. సంపద సృష్టికర్తలైన పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుంది, సంక్షేమం, అభివృద్ధిని జోడేడ్లుగా భావించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రపంచవ్యాప్తంగా పర్యటించి రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా జరుగుతుందని, త్వరలో పరిశ్రమలకు గ్రీన్ పవర్ సరఫరా చేసే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు.

తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగి పరిశ్రమలకు ఒక మార్గదర్శిగా నిలిచిందని తెలిపారు. హైదరాబాద్ ఒక వర్తక నగరంగా ఉన్న కాలం నుంచి అంతర్జాతీయ నగరంగా ఎదిగే వరకు ప్రతి దశలోనూ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ముందు నడిచిందని తెలిపారు. కొత్త ఆవిష్కరణలు, ప్రతిభ, కష్టపడే తత్వంతో కొత్త సంపద రూపొందించేందుకు హైదరాబాద్ ఒక గని లాంటిదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. చాంబర్ ఆఫ్ కామర్స్ లాంటి వేదికల ద్వారానే పరిశ్రమలు పుడతాయి, సాంకేతికత జన్మిస్తుంది, పరిష్కారాలు రూపొందుతాయి ఇవి కేవలం తెలంగాణ రాష్ట్రం కోసం కాదు ఈ దేశం ఈ ప్రపంచానికి ఉపయోగపడతాయని అన్నారు.

హైదరాబాద్ వంటి ఆవిష్కరణ కేంద్రాల ద్వారా సంపదను సృష్టించి ఆ సంపదను న్యాయంగా సమానంగా సమ సమాజ నిర్మాణానికి వినియోగించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

సంపద ఈ ప్రభుత్వ లక్ష్యం కాదు అది ఒక సాధన మాత్రమే, మన రాష్ట్ర ప్రజల గౌరవాన్ని పెంపొందించడం వారి ఆశయాలు నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వా లక్ష్యం అని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి నగరాల శాసన నిలబెట్టే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు, టెక్నాలజీ కారిడార్లు, స్థిరమైన అభివృద్ధి, నగర నవీకరణ వంటి రంగాల్లో భారీ పెట్టుబడులతో రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఇది కేవలం హైదరాబాద్ కి పరిమితం కాదు హైదరాబాద్ లో సృష్టించబడిన సంపద రాష్ట్రం అంతట వ్యాపించాలనేది ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన యువతను సిద్ధం చేసేందుకు స్కిల్ యూనివర్సిటీ, గ్రామాల వరకు డిజిటల్ సాక్షరతను తీసుకు వెళ్లేందుకు అంబేద్కర్ నాలెడ్జి సెంటర్లు, మహిళా సాధికరత లక్ష్యంగా ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో ముందుకు పోతున్నామని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి సంపదను పంచుదాం అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కాంగ్రెస్ సీనియర్ లీడర్ మైనంపల్లి హనుమంతరావు, ఎఫ్ టి సీసీ ఐ అధ్యక్షుడు సురేష్ కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్, వైస్ ప్రెసిడెంట్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల చైతన్యం కోసం "మాస్" పర్యటన




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ ఉద్యమం మరింత బలోపేతం చేసేందుకు బీసీ కులాలను చైతన్యం చేసేందుకు మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు భువనగిరి నియోజవర్గంలో పర్యటించారు. మంగళవారం మాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గునిగంటి చంద్రశేఖర్ గౌడ్ అధికార ప్రతినిధి డా. అవుల వెంకట్ యాదవ్, ప్రచార కార్యదర్శి పెదవుర బ్రహ్మయ్య మాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, సోషల్ మీడియా యారాల ప్రకాష్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంచు వాసన్న, రాంగోపాల్ రామ్మూర్తి, భువనగిరిలో బీసీ మేధావులతో విద్యావేత్తలతో కుల సంఘ నాయకులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజు సత్యనారాయణ నువ్వుల కృష్ణ, శ్రీధర్, రాజేశ్వర్ చంద్రపాల్ వేణుగోపాల్, బలరాం, మల్లికార్జున సత్యనారాయణ, పాశం రాములు తదితరులు పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో మాస్ నాయకులు పర్యటించారు. మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆర్గనైజింగ్ సెక్రటరీ, సత్యనారాయణ, సోషల్ మీడియా యారాల ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంచు శ్రీనివాస్, రాంగోపాల్, రామ్మూర్తి, పాలకుర్తి లో బీసీ మేధావులతో, విద్యావేత్తలతో, కుల సంఘ నాయకులతో సంగం వెంకన్న యాదవ్ మరియు గణేష్ గౌడ్ నాయకత్వంలో ఒక ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమంలో పులి గణేష్ గౌడ్, సాంబయ్య రజక, శ్రీనివాస్ గౌడ్, మహేష్ గౌడ్, కమలాకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లెర్న్... అన్ లెర్న్... రీ లెర్న్...

● ప్రస్తుత పరిస్థితుల్లో సక్సెస్కు మంత్రం ఇదే ● డిగ్రీలు కాదు... స్కిల్స్ అవసరం ● స్మార్ట్ వర్క్తో కూడిన హార్డ్ వర్క్ చేయాలి
● ఆటోమేషన్ వల్ల కొత్త ఉద్యోగాలు వస్తాయి... ఆందోళన వద్దు ● విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు దిశా నిర్దేశం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంతో పాటు మనం కూడా మారాలి. కాలం చెల్లిన జ్ఞానాన్ని విడిచిపెట్టి, నిరంతరం నూతన విషయాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలి. అప్పుడే సక్సెస్ మనల్ని వరిస్తుంది’ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ‘లెర్న్, అన్ లెర్న్, రీ లెర్న్’ అనేది ఇప్పుడు సక్సెస్ కు ఫార్ములా అని వివరించారు. మంగళవారం మాసబ్ ట్యాంక్ లోని తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన “మన అమెరికా తెలుగు సంఘం(మాట) – టాస్క్ ఫ్రీ ఆన్ లైన్ ఐటీ ట్రైనింగ్” సర్టిఫికేట్ల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఒకప్పటిలా చేతిలో డిగ్రీ ఉంటే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు. 50 శాతం మంది గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలకు అవసరమైన స్కిల్స్ లేవని నాస్కామ్ గుర్తించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో కనీస అవగాహన ఉండటం లేదని తేల్చింది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు కనుమరుగైపోతాయనే ఆందోళన వద్దు. 2025 నాటికి 8.5 కోట్ల ఉద్యోగాలు రోబోలు, ఏఐ వల్ల పోతే... కొత్తగా 9.7 కోట్లు పుట్టుకొస్తాయని వరల్డ్ ఎకానమిక్ ఫోరం తేల్చింది అని చెప్పారు. ‘చేతిలో డిగ్రీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై పట్టు ఉంటేనే కొత్త ఉద్యోగాలను సాధించలేరు. క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, టీం వర్క్, అడాప్టబిలిటీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ లాంటి స్కిల్స్ కూడా అవసరం. ఆ దిశగా విద్యార్థి దశ నుంచే కృషి చేయాలి’ అని సూచించారు. ‘లక్ష్యం అంటూ లేని జీవితం చిరునామా లేని లెటర్ లాంటిది. విద్యార్థి దశలోనే ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. ఆ దిశగా నిరంతరం పరిశ్రమించాలి.

అపజయాలకు కుంగిపోవొద్దు. తప్పులను సరిదిద్దుకొని మరింత శ్రమించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో స్మార్ట్ వర్క్ తో కూడిన హార్డ్ వర్క్ చేస్తేనే సక్సెస్ వస్తుంది’ అని వివరించారు. ‘సాంప్రదాయబద్ధంగా కాకుండా వినూత్నంగా ఆలోచించండి. కొత్త ఆలోచనలకు మేం ఎల్లప్పుడూ అండగా ఉంటాం. స్కిల్ కేపిటల్ ఆఫ్ గ్లోబ్ గా తెలంగాణను మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. నైపుణ్యాభివృద్ధి కోసం మా ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది.

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, టాస్క్ వంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలి. సమాజం కోసం కూడా ఆలోచించాలి’ అని సూచించారు.

మాట చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, సీవోవో సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి, మాట ప్రతినిధులు శ్రీనివాస్, ప్రదీప్, విజయ్ భాస్కర్, నగేష్, కళ్యాణి, డా.విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బోనం ఎత్తిన ఉస్మానియా యూనివర్సిటీ

● ఏఐఓబిసి, జేఏసీ ఏబీసీ స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో బోనాలు
● డా. అవ్వారు వేణు కుమార్, నూకల మధు యాదవ్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పణ ● ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి:మంగళవారం సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో అన్ని వెనుకబడిన కులాల జేఏసీ అధ్యక్షులు నూకల మధు యాదవ్ మరియు యూనివర్సిటీ బీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బోనాలు ఘనంగా నిర్వహించారు ఆర్ట్స్ కళాశాల నుండి యూనివర్సిటీలోని ఎల్లమ్మ దేవాలయం వరకు బోనాలతో ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున బోనాలను ఎల్లమ్మ తల్లికి సమర్పించారు.

ఈ కార్యక్రమానికి బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు ఐఏఎస్ రిటైర్డ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లతో పాటు అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విద్యా ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వంతో ఆమోదింప చేసుకోవడానికి ఎలాంటి ప్రయత్నం చేయట్లేదని ఈ సందర్భంగా తెలిపారు, కాంగ్రెస్ పార్టీ గానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గానీ బీసీలకు ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి తేవడం లేదని అందువలన త్వరలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల విద్యార్థులతో పాటు బీసీ సంఘాలతో పాటు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళి 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేసుకోవడానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి మోడీని కలుస్తామని తెలిపారు. డా.అవ్వారు వేణు కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ నుండి మాట్లాడుతూ బోనాలు తెలంగాణకు ప్రతీక , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రపతితో మోడీగారితో చర్చలు జరిపి 42 శాతం బీసీ బిల్లును తమిళనాడు మాదిరిగా 9 వ షెడ్యూల్లో చేర్పించాలని అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బీసీ ప్రొఫెసర్ రామ్ షెఫర్డ్ భినవేని, పరంధాములు, నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు పాలకూరి అశోక్ గౌడ్, బీసీఐఎఫ్ కమిటీ సభ్యులు వేముల కొండల గౌడ్, కెవి గౌడ్, చెన్నశ్రీకాంత్ తో పాటు ఏబీసీ స్టూడెంట్ జేఏసీ , భారీ అశోక్ యాదవ్, అభి, అశ్వాన్, శ్రీధర్, శివ, శ్రీకాంత్, రమేష్ యాదవ్, ఎరమాద వెంకన్న, ప్రముఖ రచయిత దాసోజు లలిత, యూనివర్సిటీ విద్యార్థినీలు శ్వేత, స్వప్న, శృతి, బీసీ మహిళా సంఘం రోజా నేత, హరిత,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తే ఇక చుక్కలే..



● కేంద్రం వ్యవస్థతో జీహెచ్ఎంసీ ఒప్పందం ● కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తున్న వ్యవస్థ
● ధృవీకరణ పత్రాల జారీలో అవకతవకలకు అడ్డుకట్ట ● ఇప్పటికే ఏపీ సహా పలు రాష్ట్రాలలో అమలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గ్రేటర్ హైదరాబాద్లో జనన-మరణ ధృవీకరణ పత్రాల జారీలో అవకతవకలను అడ్డుకట్టే వేసేందుకు రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించి తెరవెనుక పనులు వేగంగా జరుగుతున్నాయి. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్-సీఆర్ఎస్ను తీసుకొచ్చింది.ఈ వ్యవస్థ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ పరిధిలోకి ఉంటుంది.ఇప్పటికే ఏపీ, అస్సాం, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్, ఛత్తీస్గఢ్ వంటి రాష్ట్రాలు వాటిని ఉపయోగించుకుంటున్నాయి. జనన- మరణ ధృవీకరణ పత్రాలను జారీ చేయడానికి కేంద్రం సాఫ్ట్వేర్ని ఉపయోగించుకోవాలని ఆలోచన చేస్తోంది జీహెచ్ఎంసీ. ఓఆర్జీఐ వెబ్ పోర్టల్ను ఉపయోగించుకునేందుకు అనుమతి ఇచ్చింది జీహెచ్ఎంసీ. త్వరలో కొత్త విధానం అమల్లోకి వస్తుంది. జనన ధృవీకరణ పత్రాలను జారీకి తల్లిదండ్రుల తమ ఆధార్ వివరాలు ఇవ్వాలని జీహెచ్ఎంసీ ఇప్పటివరకు పట్టు బట్టలేదు. సీఆర్ఎస్ కింద భారతీయ పౌరులకు ఆధార్ తప్పనిసరి కానుంది. శరణార్థులకు జనన, మరణ ధృవీకరణ పత్రాలను జారీ చేయడానికి ఐక్యరాజ్యసమితి శరణార్థుల హై కమిషనర్ నెంబర్ తప్పనిసరి కానుంది. ప్రక్రియ పాత పద్దతుల మాదిరిగా ఉంటుందని, మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆమోదం పొందిన తర్వాత కేంద్రం నుండి సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. సీఆర్ఎస్ కింద మీ-సేవా ద్వారా సేకరించి జీహెచ్ఎంసీకి పంపుతుంది. తర్వాత వాటిని కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ పోర్టల్కు వెళు ్ంది. జీహెచ్ఎంసీ ఆయా దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్కి పంపుతుంది. సీఆర్ఎస్ కింద దరఖాస్తులను ప్రాసెస్ చేయడానికి కొంత సమయం పడుతుంది.

ఈ వ్యవస్థ ద్వారా తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చే అవకాశం ఉండదు. ఒకవేళ ఇచ్చినా అధికారులు, వివరాలు ఇచ్చే వైద్యులపై కఠినచర్యలు ఉండనున్నాయి. ఈ లెక్కన ప్రతీ దరఖాస్తును అధికారులు పరిశీలించాలించాలి. కొత్త వ్యవస్థతో తప్పుడు సర్టిఫికెట్లకు చెక్ పడనుంది.

# బూతులు మాట్లాడడం కాదు

● ప్రజల బాధలు చూడండి ● మీకు హెలికాప్టర్లు,మాకు బురద రోడ్లా?
● ఎమ్మెల్యే హరీష్ బాబు సోయి లేదా? అద్దం లాంటి రోడ్లు ఏవి?
● బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడడం మాని, బయటకొచ్చి ప్రజల పరిస్థితులు చూడాలని,వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణాన్ని ఆనుకొని ఉన్న తుంగమడుగు గ్రామానికి ఇప్పటికీ రోడ్డు లేదని, ప్రజలు,మహిళలు,ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు,పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు బాగా లేకపోవడంతో అంబులెన్స్ కూడా రావడం లేదని,గత పాలకులు కొబ్బరి కాయలు కొట్టి,శంకుస్థాపన చేసి ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు.

స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కూడా గెలిచిన తర్వాత అద్దం లాంటి రోడ్లు వేయిస్తానని చెప్పి,అపుడు గ్రామంలో అడుగు కూడా పెట్టడం లేదన్నారు.ఎమ్మెల్యేకు ఎందుకు సోయి లేదని ప్రశ్నించారు. కేవలం హైదరాబాద్ నుండి రామోజీ ఫిల్మ్ సిటీకి 40 కిలోమీటర్ల ప్రయాణానికి హెలికాప్టర్ వాడుతున్న రోడ్ల భవనాల శాఖ మంత్రికి, ప్రజల నివసించే గ్రామాల్లో రోడ్లు వేయించాలని తెలియదా? మీకు హెలికాప్టర్లు పేదలకు బురద రోడ్లా? ఇదేనా మీ ప్రజా పాలన అంటూ ధ్వజమెత్తారు. సాయంత్రం ప్రజలు గ్రామానికి నడిచి వెళ్లే క్రమంలో ఆకతాయిలు రోడ్డు పైనే మద్యం సేవిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని, పోలీసులు పెట్రోలింగ్ ఎందుకు చేయడంలేదని నిలదీశారు. గతంలో గ్రామంలో దొంగతనం కేసులు కూడా నమోదయ్యాయని,అయినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రైం రేటు పెరిగిందని గుర్తు చేశారు. తుంగమడుగు గ్రామంలో కూడా దిశ,సమత వంటి ఘటనలు జరగవని హెూం మంత్రి గ్యారంటీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. పోలీసులు ఆకతాయిలపై చర్యలు తీసుకోవడం లేదు కానీ, రోడ్డు కావాలని ధర్నా చేస్తే 30 యాక్ట్ అమలులో ఉంది,కేసులు పెడతామని ప్రజలను బెదిరించడం దారుణమన్నారు. రోజూ యంగ్ ఇండియా స్కూల్స్ అని చెప్పే రేవంత్ రెడ్డి ఒక్క రోజైనా ఒక్క పాఠశాలనైనా సందర్శించారా అని అడిగారు. తుంగమడుగు గ్రామంలోని ఏకోపాధ్యాయ పాఠశాలను సందర్శించారు. పిల్లలతో మాట్లాడారు. 3వ తరగతి చదివే పిల్లలు ఒకటో తరగతి పుస్తకం కూడా చదవకపోవడంతో ఆశ్చర్యానికి గురయ్యారు.ఇప్పటి వరకు పుస్తకాలు రాలేదని,పాఠశాల ప్రాంగణంలో దుర్గంధం,ఎలాంటి కనీస సౌకర్యాలు లేవన్నారు.ఈ గ్రామంలో అంగన్ వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు.వీధి లైట్లు ఏర్పాటు చేసి,రైతులకు ఉచితంగా మూడు ఫేస్ ల కరెంట్ అందించాలని,గ్రామస్తులకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. 15 రోజుల్లో గ్రామానికి రోడ్డు వేయకపోతే రోడ్డుపైనే వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో పేదల ఇళ్లను పరిశీలించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు రాకపోవడంపై,అసహనం వ్యక్తం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ అంటేనే కమీషన్ల పార్టీ అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తుంగమడుగు గ్రామస్థులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు షాక్..

### బీజేపీ చీఫ్ నోటీసులు..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు షాక్ తగిలింది. రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు షాక్ తగిలింది. రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తామని హెచ్చరించారు. గతంలో కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని బీజేపీ చీఫ్ తరపు న్యాయవాది అటాచ్ చేశారు.నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుపైన సంచలన ఆరోపణలు చేశారు. ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీల స్థితిగతులపై మాట్లాడుతూ.. హెచ్‌సీయూలో విద్యార్థుల మరణాన్ని అణచివేసేందుకు ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణ నూతన అధ్యక్షుడిగా రాంచందర్‌రావును ఎంపిక చేయడాన్ని తప్పుపడుతూ.. రోహిత్ వేముల హత్యకు కారకులైనవారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాంచందర్‌రావు నియామకం ఎంత మాత్రం సమంజసం కాదని కామెంట్ చేశారు. దీనికి కౌంటర్‌గా ఈ రోజు బీజేపీ చీఫ్ లీగల్ నోటీసులు పంపించారు.

# బనకచర్లతో ఫలితం శూన్యం

● బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే వృథాగానే మిగులుతుంది ● మాజీ కేంద్ర ప్రభుత్వ జలశక్తి సలహాదారు శ్రీరామ్ వెదిరె



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే ఫలితం శూన్యంగానే ఉంటుందని మాజీ కేంద్ర ప్రభుత్వ జలశక్తి సలహాదారు శ్రీరామ్ వెదిరె అన్నారు. మంగళవారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో బనకచర్ల ప్రాజెక్టుపై నిర్వహించిన మీట్ ద ప్రెస్ కార్యక్రమానికి హాజరై వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు కప్పెర ప్రసాదరావు అధ్యక్షత వహించారు. అనంతరం బనకచర్ల ప్రాజెక్టుపై ఇతర నీటి వాటాలపై సవివరంగా వివరించారు శ్రీరామ్ వెదిరె. నీటి వాటాలపై అదే విధంగా, దిగువ రాష్ట్రాలకు ఈ సగటు ప్రవాహాలను వినియోగిస్తే, పైవరి రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు ఆపరేషనల్ సమస్యలు తలెత్తి చివరికి భరోసా నీటి వినియోగాన్ని కూడా నిర్ధేశించే స్థితికి దారితీస్తుంది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ అంటే ఏమిటి అనే విషయాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన జి-బి లింక్ ప్రాజెక్ట్ ద్వారా 200 (०100) టీఎంసీ వరద నీటిని వినియోగించాలన్న ఉద్దేశం ఉందన్నారు. గోదావరి బేసిన్ సగం, మన దేశంలో "వరద నీటిని వినియోగించాలన్న భావనకు శాస్త్రీయ ప్రమాణాలు వివరించారు. సిడబ్ల్యుసి ద్వారా వరద నీటి కొలతల కోసం ఎటువంటి విధానాలు లేదా ప్రమాణాలు రూపొందించబడలేదు.జి డబుల్ టి డి కూడా తన అవార్డులో "వరద నీరు" అనే పదాన్ని ఎక్కడా పేర్కొనలేదన్నారు. ఈ ప్రాజెక్ట్ ఊహాత్మకంగా ఉన్న వరద నీటిని ఆధారంగా తీసుకుంటోందన్నారు. సిడబ్ల్యుసి కూడా వరద నీరు ఉందని లేదా అవి సముద్రంలో వృథాగా పోతున్నాయని ఎటువంటి ధృవీకరణ ఇవ్వలేదు. అందువల్ల, గోదావరి బేసిన్లో ఎటువంటి కో-బేసిన్ రాష్ట్రం "ఊహాజనిత వరద నీటిపై" ప్రాజెక్టును రూపొందించలేదు సి డబ్ల్యు సి అంచనా ప్రకారం మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఒడిశా వంటి పైవరి రాష్ట్రాలకు – "అన్ని నీళ్ళు" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి దిగువరి రాష్ట్రాలకు "మిగిలిన నీళ్ళు" అనే విధంగా 75% ప్రమాణంపై ఆధారపడి నీటిని కేటాయించింది.

1138 టీఎంసీ సగటు ప్రవాహాలు అన్ని వేళలా: పైవరి రాష్ట్రాల్లో వినియోగించని భరోసా నీటిని, భరోసా నీటి వినియోగ సమయంలో వచ్చిన వీటిని కలిపి ఉంటాయి.సగటు ప్రవాహాలు అన్ని కో-బేసిన్ రాష్ట్రాలకు చెందినవే- కేవలం తెలంగాణ, ఏపీకి మాత్రమే కాదు:గోదావరి బేసిన్ లో సగటు ప్రవాహాల ఆధారంగా ప్రాజెక్టులను ప్రణాళిక చేయడానికి ఎటువంటి నిబంధనలు లేకపోవడం, అలాగే ఆంధ్రప్రదేశ్‌కు 75% డిపెండబిలిటీ ప్రకారం కేటాయించిన 531.9 టిఎంసి నీరు ఇప్పటికే పూర్తిగా వినియోగం కావడం గమనించాల్సినాన్నారు.

సగటు ప్రవాహాలపై జీబీ లింక్ ప్రాజెక్ట్ వల్ల కలిగే ప్రభావాలు గురించి వివరించారు. సి డబ్ల్యు సి, బోర్డు యొక్కవిషయాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రభుత్వాలు తమ అవసరాల ప్రకారం జలాలు, ప్రాజెక్టులు నిర్మాణం/పునర్నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు.

తాజా నివేదికల ప్రకారం 2010 మరియు సంవత్సరాన్ని, హై ప్రాజెక్టులపై ప్రాధాన్యతను ఉపయోగించిన నీటి మరియు 75% ఆధారంగా, మొత్తం 200 టీఎంసీ ఒకసారి జల అవసరాలను ( ఆధారంగా) సూచించడమైంది. 3" ప్రకారం, బోర్డు ప్రాజెక్టులు (మహానంది, ప్రకాశం, (శ్రీశైలం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) అంచనాలు మరియు పాత నివేదికల ఆధారంగా నివేదికలుగా రూపొందించబడ్డాయి. ఇది కథనంగా పేర్కొనబడింది.

పిఎఫ్ ఆర్ ల లోని అంశం ప్రకారం మొత్తం 266 క్యూసెక్ బ్యారేజ్ నిర్మాణ సూచన ఉంది. ఇది ఆధారంగా రూపొందించబడినదిగా పేర్కొనబడింది. ఇది కొత్తగా ప్రవేశపెట్టిన సూచన (510 క్యూసెక్ ప్రవాహం) నుండి భిన్నంగా ఉంది. దీని పట్ల నీటి మదింపు, లెక్కింపు మరియు అంచనాల ఆధారంగా సమీక్ష అవసరం అనిపించవచ్చునన్నారు. ఐ.ఎఫ్.డబ్ల్యు.జె. ఉపాధ్యక్షులు పెద్దాపూరం దా నరసింహ కార్యదర్శి డాక్టర్ భరత్ కుమార్ శర్మ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసన్న రాష్ట్ర కార్యదర్శి బాపు రావు దశరథ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి, చర్లపల్లి రైల్వే స్టేషన్లను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ



తెలంగాణ బ్యూరో, మేజర్‌న్యూస్: హైదరాబాద్ దక్కన్ (నాంపల్లి), చర్లపల్లి రైల్వే స్టేషన్లను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మంగళవారం సికింద్రాబాద్ డివిజన్‌లోని హైదరాబాద్ దక్కన్ (నాంపల్లి) చర్లపల్లి రైల్వే స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజన్ రైల్వే మేనేజర్ భరత్ కుమార్ జైన్, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు.సంజయ్ కుమార్ శ్రీవాస్తవ హైదరాబాద్ రైల్వే స్టేషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ స్టేషన్‌లో అందుబాటులో ఉన్న ప్రయాణీకుల సౌకర్యాలు, వసతులను సమీక్షించారు. బుకింగ్ కౌంటర్, వెయిటింగ్ రూమ్, స్టేషన్ మాస్టర్ కార్యాలయం, స్టేషన్‌లోని సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని కూడా ఆయన పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా హైదరాబాద్ స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా జనరల్ మేనేజర్ పరిశీలించారు. పునరాభివృద్ధి పనుల పురోగతిపై డివిజనల్ అధికారులు వివరణాత్మక నివేదికను సమర్పించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయడానికి పనులను మరింత వేగవంతం చేయాలని జనరల్ మేనేజర్ అధికారులను ఆదేశించారు. అంతకుముందు, జనరల్ మేనేజర్ చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎగ్జిక్యూటివ్ లాంజ్, వెయిటింగ్ హాల్స్, స్లీపింగ్ పాడ్‌లు, కెఫెటేరియా, టికెట్ బుకింగ్ కౌంటర్లు, లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఈ.వి ఛార్జింగ్ పాయింట్లు మొదలైన ఆధునిక సౌకర్యాలను ఆయన పరిశీలించారు. జనరల్ మేనేజర్ తనిఖీ సమయంలో, బుకింగ్ క్లర్క్, 'సఫాయ్ మిత్ర' సిబ్బందితో కూడా సంభాషించారు. వారి డ్యూటీ వేళలు, పని వాతావరణం, అందుతున్న సౌకర్యాలు గురించి అడిగితెలుసుకున్నారు.

# బీసీలు వాటాదారులు



● రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించాలి ● తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు, ఆర్డినెన్స్ అమలుపై, న్యాయపర మైన అంశాలపై చర్చ ● బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య ,జస్టిస్ ఈశ్వర య్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి రాజ్యాధికారంలో బీసీలు హక్కుదారలే తప్ప బిచ్చగాళ్లు కాదని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మంగళవారం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం %ు% హైకోర్టు మాజీ ఏజీపీ జక్కుల వంశీకృష్ణ అధ్యక్షతన హైదరాబాద్లోని హోటల్ అభినందన గ్రాండ్లో న్యాయ నిపుణులు మరియు బీసీ శ్రేణులు సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య మరియు చూడము మమీద్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించిన నేపథ్యంలో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లో పలు సవరణలు చేసి, ఆర్డినెన్స్ రూపంలో గవర్నర్ ఆమోదం పొందాలని, వెనువెంటనే ఎన్నికల ప్రక్రియను ప్రారంభిం చాలని, రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం –2018లోని సెక్షన్ 285(ఎ)లో పలు సవరణలు చేస్తూ ఫైలును రూపొందించారు. దాన్ని ఏక్షణమైనా గవర్నర్కు పంపే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గవర్నర్ ఆమోదిస్తే వెంటనే ఆర్డినెన్స్ జారీ అవుతుంది. ఆర్డినెన్స్తో పాటు సవ రించిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల్లో రిజ ర్వేషన్లకు సంబంధించి ప్రత్యేక జీవోను విడుదల చేస్తారు. జీవోలో పేర్కొన్న వివరాల ప్రకారం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు చేస్తారు.ఈ నెల 25 లోగా రిజర్వేషన్లు ఖరారు చేసి, సెప్టెంబరు 30 లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఇప్పటికే హైకోర్టు సూచిం చింది. ఈ నేపథ్యంలోనే ఆర్డినెన్స్ వచ్చిన రోజునే జీవోను కూడా విడుదల చేయాలని ఆ వెంటనే ఎన్నికల ప్రకటన కూడా అన్నారు. వీటిని న్యాయస్థానాల ద్వారా అడ్డుకొనే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి వాటిని నివారిం చడానికి సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో కేవియట్ పిటిషన్లు వేయాలని అన్నారు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం యుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీలో చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్సు లో 50% సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాలలో చూస్తే గెలిచే అవకాశం యుంది చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోదాలు లేవు. కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తామని జి.ఓ తీసి ఎన్నికలు న్యాయ సమస్యలను ఎదుర్కొనే విధానాల.

రాజ్యాంగ సమ్మతి కోసం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు 50 శాతం రిజర్వేషన్ పరిమితిని మించకుండా రిజర్వేషన్లను సమతూకం చేయడానికి, ప్రభుత్వం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించాలి. ఉదాహరణకు, మరాఠా రిజర్వేషన్ కేసులో (2021) సుప్రీంకోర్టు, అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే 50 శాతం పరిమితిని మించవచ్చని తీర్పు ఇచ్చింది. బీసీల జనాభా మరియు వెనుకబాటుతనాన్ని రుజువు చేసే ఖచ్చితమైన డేటాను సమర్పించడం ద్వారా ఈ అసాధారణ పరిస్థితిని నిరూపించవచ్చు.

కుల గణన సర్వే యొక్క పారదర్శకత కుల గణన సర్వేడేటా ఖచ్చితత్వాన్ని నిర్ధారించడానికి, ప్రభుత్వం సర్వే ప్రక్రియలో పారదర్శకతను నిర్వహించాలి. స్వతంత్ర సంస్థల ద్వారా డేటా ధ్రువీకరణ మరియు ప్రజలకు సర్వే ఫలితాలను అందుబాటులో ఉంచడం ద్వారా న్యాయస్థాన సవాళ్లను తగ్గించవచ్చు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం పొందేందుకు ప్రయత్నించాలి.

రాష్ట్రం ఇప్పటికే బీసీ డెడికేటెడ్ కమిషన్ను నియమించి, కుల గణన చేపట్టింది. ఇది కేంద్రంతో చర్చలకు బలమైన ఆధారంగా ఉపయోగపడుతుంది.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు నీలం వెంకటేష్ ఆంజి పగిళ్ల సతీష్ అనంతయ్య, జెల్ల,నచెందర్, రాజింక్ , తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల శాఖలో ముగ్గురు అదనపు కమిషనర్లపై బదిలీవేటు

హైదరాబాద్: వాణిజ్య పన్నుల శాఖలో చాలాకాలంగా డివిజన్లు వదిలి వెళ్లని ముగ్గురు అదనపు కమిషనర్లపై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. సికింద్రాబాద్ నుంచి వాసవీ జగన్నాథం, అబిడ్స్ నుంచి లావణ్య, మాదాపూర్ నుంచి గీతకు స్థానభ్రంశం కల్పించింది. వారి స్థానాల్లో ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న జాయింట్ కమిషనర్లకు పోస్టింగ్లు ఇస్తూ వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శి రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కమిషనర్లుగా పదోన్నతులు పొందినా డివిజన్లు వదిలి వెళ్లడానికి ఈ ముగ్గురు ఒప్పుకోవట్లేదని వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో అబిడ్స్ అదనపు కమిషనర్ లావణ్య.. అధికారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదు అందింది. ఈ వ్యవహారంపై మీడియాలో వచ్చిన కథనాలపై ప్రభుత్వం స్పందించింది. మంగళవారం ఉదయం నుంచి లావణ్యపై వచ్చిన ఫిర్యాదులు, ఈటీవీలో వచ్చిన కథనంపై స్పందించిన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ హరిత.. అబిడ్స్ డివిజన్లో చోటు చేసుకున్న వ్యవహారంపై ఆరా తీయాలని అధికారుల్ని ఆదేశించారు.

మరోవైపు వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించారు. దీంతో చాలా కాలంగా ఆయా డివిజన్లలో పాతుకుపోయిన ముగ్గురినీ కమిషనర్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులకు బదిలీ చేశారు.



# మంత్రికి ఆ నియోజకవర్గంలోకి నో ఎంట్రీ..!

## అడుగుపెట్టనివ్వబోమని ఎమ్మెల్యే వర్గం పట్టు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:చెన్నూరు ఎమ్మెల్యే, మంత్రి వివేక్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావుమధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఏ పార్టీలో ఉన్నా ఈ ఇద్దరికి అస్సలే గిట్టదు. పైగా వివేక్ కాంగ్రెస్లో చేరికను కూడా ప్రేమ్సాగ్రావు వ్యతిరేకించారు. ఎన్నికల హడావుడిలో వివేక్ చేరిక..చెన్నూరు నుంచి పోటీ చేసి గెలవడం అంతా జరిగిపోయాయి. అయితే ఎంపీ ఎన్నికల్లో తన కొడుకు వంశీకి పెద్దపల్లి టికెట్ తెచ్చుకున్న వివేక్..ప్రేమ్సాగ్రావుకు ఓ మాట ఇచ్చారట. తన కొడుకు వంశీ గెలుపునకు సహకరిస్తే ప్రేమ్సాగ్రావుకు మంత్రి పదవి విషయంలో అడ్డురానని హామీ ఇచ్చారట. తీరా మొన్నటి విస్తరణలో తనకు రావాల్సిన క్యాబినెట్ బెర్తును వివేక్ ఎత్తుకెళ్లారని మండిపడుతున్నారట ప్రేమ్సాగర్ రావు. ఈ క్రమంలోనే నేపథ్యంలోనే ప్రేమ్సాగర్ రావు, ఆయన అనుచరవర్గం..తమ నియోజకవర్గంలో అడ్డుపెట్టొద్దని ఏకంగా మంత్రి వివేక్కు అల్టిమేటం జారీ చేశారట. తన ఇలాఖకు తానే రాజునని, తానే మంత్రినని ప్రకటించారు. సీఎం మినహా తనకెవరు బాస్లు లేరని బహిరంగంగా ప్రకటించారు ప్రేమ్సాగ్రావు. ఎవరైన తన ఏరియాలో పెత్తనం చలాయించాలని చూస్తే ఊరుకునేది లేదని తేల్చి చెప్పేశారు. ఒకవేళ మంత్రి వివేక్ మంచిర్యాల వస్తే గొడవలు తప్పవని, ఆయనను మంచిర్యాల అడుగుపెట్టనీయమని ప్రతిజ్ఞ చేశారు ప్రేమ్ సాగర్ రావు. వివేక్కు మంత్రి పదవి ఇవ్వడంపై ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా నిలదీశారట ప్రేమ్సాగ్రావు. కష్టపడ్డది తామైతే ఫలితం దక్కింది మరొకరికా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారట. వేరే పదవి ఇస్తామని అధిష్టానం ఆఫర్ చేసిన తిరస్కరించారట. తనకు మంత్రి పదవి తప్ప వేరే ఏం వద్దంటూ అక్కడి నుంచి వచ్చేశారట ప్రేమ్సాగ్రావు. కాంగ్రెస్ తమ నేతకు అన్యాయం చేసిందని ఆగ్రహంతో ఉన్న ప్రేమ్సాగర్ రావు అనుచరులు..తమ నేతకు దక్కాల్సిన మంత్రి పదవిని తన్నుకుపోయిన గడ్డం వివేక్పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారట.దీంతో ఎందుకైనా మంచిదని మంత్రి వివేక్ కూడా ఆ నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. మంచిర్యాలలో అడుగుపెట్టకుండా జాగ్రత్త పడుతున్నారట. మంత్రి పదవి ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కూడా ఇందారం మీదుగా చెన్నూరు నుంచి అటు వైపుగా మందమర్రి వెళ్లిన మంత్రి మంచిర్యాలలో మాత్రం అడుగుపెట్టలేదు. ప్రేమ్సాగర్ రావు, ఆయన అనుచరుల హెచ్చరికలతోనే వివేక్ మంచిర్యాల నియోజకవర్గం రావడం లేదన్న చర్చ జరుగుతుంది.నియోజకవర్గానికి నలుగురు మంత్రులు ఈ మధ్యే మంచిర్యాల నియోజకవర్గానికి నలుగురు మంత్రులు వచ్చారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహులు పలు అభివృద్ధి పనులతో పాటు బహిరంగ సభకు హాజరయ్యారు. అయితే స్థానికంగా ఉమ్మడి జిల్లాలోనే ఉంటున్న మంత్రి వివేక్ వెంటస్వామి మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఆయన ఆదిలాబాద్ జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొన్నారు కానీ..తన సొంత జిల్లాలో ఇంతపెద్ద కార్యక్రమానికి కూడా మంత్రి వివేక్ హాజరుకాలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అయితే వివేక్ను తన ఇలాఖలోకి రానివ్వనని చెప్పిన ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు తన పంతం నెగ్గించుకుంటున్నారు. మంత్రుల ప్రోగ్రామ్స్ జరిగే ప్రాంతం మీదుగా వివేక్ వెంకటస్వామి ఆదిలాబాద్ వెళ్లినప్పటికీ..అక్కడ ఆగే సాహసం కూడా చేయడం లేదంటే ప్రేమ్సాగ్రావు వర్గం ఎంత కోపంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతానికైతే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తన పంథా నెగ్గించుకున్నట్టుగానే భావించవచ్చు.మంచిర్యాల జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉంటే..అందులో ఒకటి వివేక్ నియోజకవర్గం చెన్నూరు. మరొకటి బెల్లంపల్లి. అక్కడి వివేక్ సోదరుడు వినోద్ ఎమ్మెల్యేగా ఉన్నారు. మంత్రి అయినప్పటి నుంచి బెల్లంపల్లికి కూడా వెళ్లలేదు వివేక్. మంచిర్యాలకు ఎలాగూ దూరంగానే ఉంటున్నారు. దీంతో చెన్నూరుకే ఎమ్మెల్యే..తన అసెంబ్లీ నియోజకవర్గానికే మంత్రి అన్నట్లు అయిపోయింది వివేక్ పరిస్థితి. రాబోయే రోజుల్లో అయినా మంత్రిగా వివేక్ మంచిర్యాల నియోజకవర్గంలో అడుగుపెడతారా..? ఏదైనా కార్యక్రమంలో పాల్గొంటారా..? అనేది వేచి చూడాల్సిందే.

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ వారి కార్యాలయం, హుస్నాబాద్, (సిద్ధిపేట్ జిల్లా)
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. E1/212, 213, 198/2025-26, తేది: 15-07-2025
మొత్తం పనుల సంఖ్య: MPLads & జనరల్ ఫండ్స్ పనుల సంఖ్య 3. బిడ్ సమర్పించు తేది మరియు సమయం: 16-07-2025 సా॥ 5.00 గం॥లకు. బిడ్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం: 25-07-2025 సా॥ 5.00 గం॥లకు. బిడ్ తెరచు తేది మరియు సమయం: 25-07-2025 సా॥ 5.30 గం॥లకు. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https:// tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. సెల్: 8008559308, 9505507243, 9505507244. ఇ-మెయిల్: nphusnabad@gmail.com
DIPR.RO.No.5049-DP/CL/Advt/1/2025-26 , Dt: 15-07-2025 సం/- కమీషనర్, హుస్నాబాద్ మునిసిపాలిటీ

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, డివిజన్-14, GHMC, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, హైదరాబాద్
నోటిఫికేషన్
RFQ No. 11/EE/C14/GHMC/2025-26, తేది: 15-07-2025
"GHMC, హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ఫౌంటెన్లు మరియు లైటింగ్‌తో పాటు తూర్పు వైపు ప్రవేశ స్థలం రూపకల్పన మరియు అమలు" పని కోసం కొటేషన్ల కోసం అభ్యర్థన. టెండర్ నోటిఫికేషన్/బిడ్ కాల్ తేదీ స్పెసిఫికేషన్ పొందడం 16.07.2025 మ॥ 03.00 గం॥లకు. బిడ్ సమర్పణ గడువు తేదీ మరియు సమయం/(లేదా) సీల్డ్ కోట్ అందుకోవడం 19.07.2025 మ॥ 03:00 గం॥లకు. ప్రీక్వాలిఫికేషన్ & టెక్నికల్ బిడ్ల ప్రారంభం 19.07.2025 మ 03:30 గం॥లకు. **గమనిక:** 1) ఆఫ్‌లైన్ టెండర్ :- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ 14, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ కార్యాలయం నుండి స్పెసిఫికేషన్ పొందవచ్చు మరియు సీల్డ్ కోట్‌లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ 14, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ కార్యాలయంలో సమర్పించవచ్చు. (లేదా) 2) ఆన్‌లైన్ టెండర్ :- ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ (tender.telangana.gov. in)లో పాల్గొనండి. కాబట్టి అర్హత కలిగిన ఏజెన్సీలు పైన పేర్కొన్న కాలంలో అవసరమైన అన్ని వివరాలతో తమ బిడ్‌ను సమర్పించవచ్చు. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-14, GHMC
DIPR.RO.No.5023-PP/CL/Advt/1/2025-26 , Dt: 15-07-2025

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు నోటీసులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. గురువారం ఉదయం సిట్ కార్యాలయానికి రావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. జులై 17వ తేదీన జూబ్లీహిల్స్లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తుంది.ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు కూడా ప్రభాకర్ను అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వానికి గడువు సైతం విధించింది. అయితే తమ విచారణలో ప్రభాకర్ రావు నోరు విప్పక పోవడంతో.. సుప్రీంకోర్టుకు వెళ్లాలనే భావనలో సిట్ అధికారులు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభాకర్ రావు వద్ద నుంచి మరిన్ని వివరాలు రాబట్టాలనే కోణంలో సిట్ అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు.

# తెలంగాణకు కేంద్రం అన్యాయం చేయదు

### కేంద్ర మంత్రి బండి సంజయ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిరిచ్చేది కేవలం ఐదు శాతమేనని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్రెడ్డి వివరించాలని సూచించారు. ఇవాళ(మంగళవారం) కరీంనగర్లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిరిచ్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు.

బీసీ ఆర్డినెన్సును తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్సును మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## కోర్టులో పార్టిషన్ సూట్ పెండింగ్...అక్రమంగా బోర్ డ్రిల్లింగ్

### తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన బాధితురాలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి:ఆస్తిలో తన కుటుంబ హక్కుగా రావాల్సిన ఆస్తి పంపకాల విషయమై కోర్టులో కేసు నడుస్తూ పెండింగ్లో ఉన్న సమయంలో అక్రమంగా ఎటువంటి అనుమతులు పొందకుండా వేస్తున్న బోర్ డ్రిల్లింగ్ ను తక్షణమే నిలిపి వేయాలని నీలోజు వనజ మంగళవారం బాలానగర్ తహసీల్దార్ శ్రీనివాసులును కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. అనంతరం విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ లోని అంబికా కాలనీలో సర్వే నంబర్ 108 లోని ఇంటి నెంబర్ 6-1-112 ఇల్లు తన మామ అయినటువంటి నీలోజు సత్యనారాయణది అని చెప్పారు. ఆయన ఒక్కగానొక్క కొడుకు నీలోజు వినోద్ కుమార్ తో తనకు పెద్దల కుదిర్చిన సంబంధమని ఘనంగా పెళ్లి జరిగిందని చెప్పారు. పెళ్లి అయిన కొంత కాలం పాటు మంచిగానే సంసారం చేశాడని,శారీరకంగా వేధించసాగాడు అని చెప్పింది. ఒక రోజు బలవంతంగా మెడలు పట్టి ఇంట్లో నుండి గెంతు వేశాడని అన్నారు. బాలానగర్ పోలీసు స్టేషన్ లో వరకట్నం వేధింపుల కేసు కూడా నమోదు అయ్యిందని చెప్పారు. ఇప్పుడు తాజాగా మా ఆస్తిని స్థానికంగా ఉండే ఒక వ్యక్తికి అమ్మడం జరిగిందని చెప్పారు. కోర్టులో ఆస్తుల పంపకం,బాలానగర్ తహసీల్దార్ కార్యాలయం నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా బోర్ వేయడం కోర్టు విరుద్ధమని చెప్పారు. తక్షణమే తహసీల్దార్ శ్రీనివాసులు అక్రమంగా వేస్తున్న బోర్ డ్రిల్లింగ్ ను సీజ్ చేసి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కలిసి కోరినట్లు చెప్పారు.

AU SMALL FINANCE BANK
Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
www.aubank.in
LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS
The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **21 JULY 2025 between 11:00 AM – 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.
E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)
ACHAMPET - 25660000344108 24660002279827 | ARMOOR - 24660002287592 24660002617813 | BANSWADA - 25660000232489 24660002274416 | BHUPALPALLY - 24660002244884 25660000369231 | CHITYALA - 25660000035600 | CHOUTUPPAL - 25660000329877 | GHANPUR - 24660002275244 | HANAMKONDA - WARANGAL - 24660002234623 24660002243685 24660002737036 25660000299922 25660000331923 25660000373603 25660000306611 | HUZURABAD - 24660002480918 25660000326233 24660002235231 25660000245365 25660000276105 24660002291474 | JAGTIAL - 24660001653031 24660002790754 25660000280687 | JANGAON - 24660002408506 24660002678836 | JOGIPET - 24660002273488 24660002260033 | KAMAREDDY - 24660000846045 24660002789927 | KHAMMAM - 25660000321192 | KONDAMALLEPALLI - 24660002248736 | KORUTLA - 24660002272110 24660002385777 24660002225550 | MAHABUBABAD - 25660000310183 25660000379612 24660002296254 24660002797572 25660000272783 24660002741498 25660000267793 25660000365088 24660002498634 24660002258157 | MANTHANI - 25660000379392 24660002286464 24660002287042 24660002735160 25660000380669 | MEHBOOBNAGAR - 24660002311398 | MIRIYALGUDA - 25660000266805 25660000287105 | MOTHKUR - 25660000001575 25660000428961 25660000197084 25660000428451 24660001509644 | NAGARKURNOOL - 25660000367755 25660000376787 | NARAYANAPET - 24660002258127 25660000194769 | NARAYANKHED - 24660002239814 25660000281355 | NARSAMPET - 25660000314895 24660002289058 25660000287955 24660002223924 | PARKAL - 24660002257829 25660000328339 25660000434489 25660000334427 25660000322770 25660000006425 25660000316452 25660000004959 24660002228494 25660000379132 25660000366126 | PEDDAPALLE - 25660000252771 | RAMAYAMPET - 24660002280024 | SATHUPALLI - 24660002279857 25660000345176 | SHADNAGAR - 24660002423257 24660002733674 | SURYAPET - 24660001807383 25660000313817 24660002583784 | VEMULAWADA - 25660000262642 24660002499813 25660000326473 24660002288860 24660002266402 | VIKARABAD - 24660002252888 | WARANGAL - HANAMKONDA - 25660000028204 | YADADRI-BHONGIR - 24660002275024 |
**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.
Sd/-
Manager
AU Small Finance Bank Limited

# సంపాదకీయం

## మానవవనరుల వలస మేలా ?కీడా ?

ప్రపంచ రాజకీయాల్లో మారుతున్న పరిణామాల నేపథ్యంలో ఇప్పుడు మరో ముఖ్య మైన అంశం భారతదేశం ముందుకు వచ్చింది. అదే రష్యాలో నెల కొన్న కార్మికుల కొరత, పరిష్కారంగా భారతదేశం నుండి 10 లక్షల మంది వలస కార్మికులను రష్యా ఆహ్వానించడం. మొదటిది, ఇది ఒక ఆర్థిక అవకా శం గా కనిపించొచ్చు. కానీ దీని వెనుక దాగివున్న ప్రమాదాలు, దేశానికి దీని వల్ల కలిగే నష్టాలు మరియు దీర్ఘకాలిక ప్రభావాలు నిజంగా ఆందోళన కరమైనవి. ఒకవేళ భారతదేశం నుండి లక్షలాది మంది యువకులు, కార్మికు లు, టెక్నీషియన్లు, ఇంజనీర్లు, మరియు ఇతర నైపుణ్యం కలిగిన ఉద్యోగార్థులు రష్యా వలస వెళ్తే, దీని ప్రభావం మన దేశంపై ఎన్నో కోణాల్లో పడుతుంది. ప్రత్యేకించి ప్రస్తుతం మన దేశంలో యువత అభివృద్ధి, స్టార్టప్ సంస్కృతి, స్మార్ట్ ఇండస్ట్రీలు వంటి రంగాల్లోకి అడుగుపెడుతున్న తరుణంలో, వారి వలస వల్ల మనకు ఎదురయ్యే మానవ వనరుల లోపం చాలా ఆందోళన కలిగించే అంశం.

**రష్యాయువత –ఉద్యోగాల పట్ల అనాసక్తత:** ఈ సందర్భంలో ఒక ముఖ్య మైన విషయం ఏమిటంటే, రష్యాలోని తమ స్వదేశ యువత పరిశ్రమల్లో పని చేయడానికి ఆసక్తి చూపడం లేదు. దీనికి ప్రధాన కారణంగా చూస్తే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పరిశ్రమల్లో పనిచేసే వారు ఎప్పుడైనా బలవం తంగా ఆర్మీలోకి తీసుకువెళ్ళే అవకాశం ఉండటం. అక్కడి యువతలో భయం కలిగిస్తుంది. దీంతో పరిశ్రమలు ఖాళీగా ఉన్నాయి. రష్యా ప్రభుత్వం ఈ లోటు ను భారతదేశం వంటి దేశాల నుండి కార్మికులను తెచ్చి తీర్చాలని చూస్తోంది.

**ఒకవైపు బ్రెయిన్ డ్రెయిన్ విపత్తు:** ఇప్పటికే భారతదేశం నుండి అమెరికా, కెనడా, యూరప్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు పెద్ద ఎత్తున విద్యావం తులు, పరిశోధకులు, డాక్టర్లు, ఇంజినీర్లు వలస వెళ్తున్నారు. దీన్ని మనం 'బ్రెయిన్ డ్రెయిన్'గా పిలుస్తూ వస్తున్నాం. ఇపుడు రష్యా కోసం కూడా మన దేశం నుండి తక్కువ విద్యతో కూడిన కార్మికులు, టెక్నీషియన్లు వలస వెళ్తే, అది 'లేబర్ డ్రెయిన్'గా మారే అవకాశం ఉంది. దీని ప్రభా వం భారతీయ పరిశ్రమలు, గ్రామీణ ఉపాధి, ఎం ఎస్ ఎం ఈ రంగాలు, స్టార్టప్ కంపెనీలు, గ్రామీణ నిర్మాణ కార్యకలాపాలపై నేరుగా పడుతుంది.

**నైపుణ్య వలసల్లో అసమతుల్యత:** భారతదేశం నుండి పెద్ద సంఖ్యలో కార్మికు లు, యువత రష్యా వంటి దేశాలకు వలస వెళ్తే, అది కేవలం వ్యక్తి గత కుటుం బాలకు సంబంధించిన వ్యవహారంగామాత్రమే కాకుండా, ఒక జాతీయ అంశం గా పరిగణించాలి.వలస స్థాయిలో దేశానికి నష్టాన్ని కలిగించే అవకాశం ఉంది.

1. **గ్రామీణాభివృద్ధి క్షీణత:** రాష్ట్రాలవారీగా చూసినట్లయితే ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో కార్మికులు బయటకు వెళ్ళే అవకాశం ఉంది. ఇది ఆ రాష్ట్రాల్లో గ్రామీణ నిర్మాణం, వ్యవసాయ ఆధా రిత పరిశ్రమలలో కార్మిక లోటును తలెత్తించనుంది. ఇదే అంశాన్ని జాతీ య స్థాయిలో తీసుకుంటే, ఇది వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం చూపించే అవకాశముంది.

2. **ఎం ఎస్ ఎం ఈ రంగ సంక్షోభం:** భారతదేశంలో లక్షలాది మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజులు నడుస్తున్నాయి. వీటి ఆధారస్తంభాలు కార్మిక శక్తే. వీరే పెద్ద ఎత్తున వలస వెళ్తే, ఎం ఎస్ ఎం ఈ రంగంలో ఉత్పత్తి శక్తి తగ్గిపోతుంది. దీని వల్ల దేశీయ మార్కెట్లు నెమ్మదిస్తాయి. డిమాండ్ తగ్గుతుంది. సరఫరా సంక్షోభం తలెత్తుతుంది.

3. **స్టార్టప్ సంస్కృతి సంక్షోభం:** ప్రస్తుతం భారత్ 'స్టార్టప్ హబ్'గా మారు తోంది. కానీ టెక్నికల్ నైపుణ్యం కలిగిన యువత రష్యా వంటి దేశాలకు పని కోసం వెళ్లిపోతే, దేశంలో కొత్త ఆవిష్కరణలు, ఆరంభ సంస్థల అభి వృద్ధి చెందాలన్న ఆశయానికి కొంతవరకు బ్రేక్ పడే ప్రమాదం ఉంది.

4. **కుటుంబ విచ్ఛిన్నం :** తండ్రులు, భర్తలు, కుమారులు దేశం వదిలి వెళ్లిపోయే సందర్భంలో ,మహిళలు, వృద్ధులు, పిల్లలు వారి అనాధలుగా మారిపోతారు. ఇది దేశీయ కుటుంబ నిర్మాణాలను కూల్చివేయగల సామర్థ్యం కలిగిన సమస్య. దీని ప్రభావం, పిల్లల చదువుపై, మానసిక వికాసంపై, గ్రామీణ జీవన విధానంపై తీవ్రంగా పడుతుంది.

5.**ఆర్థికంగా దేశానికి నష్టమేనా?** చాలామంది వలస కూలీలు పంపే రెమిటెన్స్ ల ద్వారా దేశానికి డాలర్లు వస్తాయి. కానీ ఇది ఒక తాత్కాలిక ఆదాయం మాత్రమే. దీర్ఘకాలంగా చూస్తే మనకు నైపుణ్య వనరుల నష్టం, అభివృద్ధి అవకాశాల మిస్సింగ్, సామాజిక అసమతుల్యతలు, ఉద్యోగ రంగంలో శూన్యత వంటి సమస్యలు ఎక్కువ కావచ్చు.

**భారత కార్మికుల భద్రత:** రష్యా దేశం నుండి వచ్చిన భారీ కార్మిక అవసరాలు ప్రస్తుతం భారత్కు ఒక కీలకమైన పరిణామ దిశగా నడిపిస్తున్నాయి. అయితే అక్కడ పని చేసేందుకు వెళ్లే భారతీయ వలస కార్మికుల భద్రతపై తీవ్రంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధ పరిస్థితుల్లో ఉన్న దేశంగా రష్యా గుర్తింపు పొందుతున్న ఈ సమయంలో, ఆ దేశంలో పనిచేయడం అనేది ఒక సామాన్య ఉపాధి అవకాశంగా కాదు, అది ఒక మానవ హక్కుల సమస్యగా మారే ప్రమాదం ఉంది. ఇటీవల కొన్ని ఆఫ్రికా దేశాల వలస కూలీలను రష్యాలోని ప్రైవేట భద్ర తా సంస్థలు బలవంతంగా సైనిక సేవల్లోకి తీసుకున్నట్లు వచ్చిన వార్తలు మరింత భయం కలిగిస్తున్నాయి. ఇలాంటి ఉదంతాలు చూసిన తరువాత, భారత యువత రష్యాలో శాశ్వత ఉద్యోగ అవకాశాల కోసం వెళ్లడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న తలెత్తుతోంది. రష్యాలో పనిచేసే విదేశీ కార్మికులకు పని ప్రదేశాలలో కనీస భద్రత ఉండకపోవచ్చు. అక్క డి అధికార యంత్రాంగం, శ్రమ చట్టాలు, మానవ హక్కుల పరిరక్షణ వ్యవస్థలు అన్నీ ప్రస్తుతం యుద్ధ ఒత్తిడిలో ఉన్నందున, వలస కార్మికుల హక్కులను కాపాడే స్థితిలో లేవు. వేతనాల ఆలస్యం కావడం, భద్రతా సమస్యలు, పని గంటలు అదుపులో లేకపోవడం, శోషణకు గురవడం వంటి విషయాలు చాలా సాధారణం కావచ్చు. అంతేకాకుండా, రష్యన్ భాష తెలియని వారికి ఉద్యోగ ప్రదేశంలో లేదా ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురయ్యే భాషా అవరోధం వారి సమస్యలను మరింత పెంచే ప్రమాదం ఉంది.ఇది మాత్రమే కాక, భారతీయులు అక్రమ మానవ వాణిజ్యం యొక్క బలులుగా మారే అవకాశాలు కూడా ఉన్నాయి. భద్రత లేని ప్రాంతాల్లో నివసిస్తూ, శ్రమదోపిడీకి గురయ్యే అవకాశం లేకపోలేదు. అలాంటి పరిస్థితుల్లో, ప్రైవేట్ ముఠాలు, అక్రమ సంస్థలు వీరిని తమ వశం చేసుకోవడం కూడా సాధ్యమే. ఈ విషయం మధ్య భారత రాయబార కార్యాలయాలు నుంచి తగినంత సహాయం అందే అవకాశాలు లేవు. చాలాసార్లు వలస కార్మికులు అనేక ప్రయత్నాలు చేసినా వారి ఆర్తనాదాలు, సమస్యలు ప్రభుత్వాల దృష్టికి చేరుకోవడం మరిచిపోతు న్నాయి. ఈ నేపథ్యాన్ని బట్టి చూస్తే, రష్యాలో ఉద్యోగం కోసం వెళ్లే యువత వాస్తవానికి శ్రమించేందుకు కాదు, తమ భవిష్యత్తును జూదంలో పెట్టేందుకు వెళ్తున్నారని చెప్పొచ్చు. యుద్ధం నడుస్తున్న దేశంలో ఉద్యోగం చేయడం అనేది కేవలం ధైర్యం మాత్రమే కాదు, ఒక నిర్లక్ష్య నిర్ణయం కూడా కావొచ్చు. అందుకే భారత ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థలు, మానవ హక్కుల సంఘాలు ఈ పరిణామాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. భారత యువత రష్యా వంటి ప్రమాదకర వాతావరణానికి వెళ్లకుండా, దేశంలోనే భద్రతతో కూడిన ఉపాధి అవకాశాలపై దృష్టిపెట్టేలా మార్గదర్శకం చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఈ అంశం కేవలం విదేశీ ఉద్యోగ అవకాశాల మాటలు కాదు, ఇది మన యువత భద్రత, దేశ భవిష్యత్తు, మానవ విలువలపై ఎదురయ్యే అతి పెద్ద సవాల్. రష్యా వంటి యుద్ధ భయంతో కూడిన దేశంలో భారతీయ యువతను వలస పంపడం ఒక ఆర్థిక అవసరం కంటే ఎక్కువగా, మానవ హక్కుల సమస్యగా మారే అవకాశముంది. దేశంలోనే ఉన్న ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడం, యువతకు అవసరమైన శిక్షణలు అందించడం ద్వారా వలస అవసరాన్ని తగ్గించాలి. ఒకవేళ మనం లక్షలాది మందిని వలసగా పంపిస్తే, అది కేవలం కార్మిక నష్టం మాత్రమే కాదు, సమాజ నిర్మాణానికి గల అంతర్గత బలం కూడా కోల్పోతాం. యువత దేశానికి వెన్నెముక లాంటివారు. వారు దేశం విడిచి వెళ్లిపోతే స్థితి రాకూడదు. అందుకే ఈ అంశాన్ని తాత్కాలిక ఆర్థిక లాభం కోణంలో కాక, దీర్ఘకాలిక జాతీయ భద్రత, సామాజిక నిర్మాణం, ఆర్థిక స్వావలంబన వంటి అంశాల నేపథ్యంలో గమనించాలి. భారత ప్రభుత్వం, పాలకులు, పౌరసమాజం కలిసి ఈ విషయంపై జాగ్రత్తగా పరిశీలించి, యువత దేశంలోనే ఎదిగేలా మార్గదర్శకత ఇవ్వాలి. అప్పుడే మన దేశ భవిష్యత్తు స్థిరంగా, భద్రంగా ఉండగలదు.

# గవర్నర్ల ఎంపిక భేష్!

- మూడు కీలక నియామకాలు చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- పరిపాలనా దృక్కోణంలో అనుభవం ఉన్న నాయకుల ఎంపిక
- విశ్లేషణాత్మకంగా నిర్ణయాలు తీసుకునే నేత అశోక్ గజపతి రాజు
- రాజకీయ వ్యూహా నైపుణ్యుడు ఆశీమ్ కుమార్ ఘోష్
- జమ్మూ కాశ్మీర్ రాజకీయ స్థితిగతులు చక్కదిద్దే ధీశాలి కవిందర్ గుప్తా



తేజస్విని
హైదరాబాద్

భారత రాజ్యాంగ పరిపాలన వ్యవస్థలో రాష్ట్రపతి గవర్నర్ల నియామకానికి ఉన్న హక్కు ద్వారా రాజకీయంగా, పరిపాలనా దృక్కోణంలో అనుభవం ఉన్న నాయకులను రాష్ట్రాలకు ప్రతినిధులుగా నియమించడం అనేది ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు కీలక నియామకాలు చేశారు. ఈ నియామకాలు కేంద్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులనే కాదు, భవిష్యత్తులో ఆయా రాష్ట్రాల్లో పాలనను ప్రభావితం చేసే మార్గాన్ని సూచిస్తున్నాయి. నియమితులైన ముగ్గురు గవర్నర్లు %-%అశోక్ గజపతిరాజు, ఆశీమ్ కుమార్ ఘోష్, కవిందర్ గుప్తా %-% ప్రతి ఒక్కరు భారత రాజకీయ రంగంలో తమదైన స్థానాన్ని సంపాదించుకున్నవారే. వీరిలో అశోక్ గజపతిరాజు అనేవారు అనుభవజ్ఞు డిగా, పరిపాలనలో విజ్ఞానంతో, విశ్లేషణాత్మకంగా నిర్ణయాలు తీసుకునే నేతగా ప్రసిద్ధి.ఆయన రాజశ్రేణికి చెందిన కుటుంబ నేపథ్యం, ఆయన తండ్రి పి.వి.గజపతిరాజు స్వతంత్ర భారత తొలి రైల్వే మంత్రిగా సేవలందించడం వంటి అంశాలు ఆయన జీవితానికి విలక్షణతను అందించాయి. అశోక్ గజపతిరాజు తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నేత. ఆయన విజయనగర ప్రాంతానికి చెందినవారు. పదుల సంఖ్యలో రాజకీయ బాధ్యతలు నిర్వహించిన ఆయన, కేంద్రమంత్రి పదవిలోని అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన 1999 లో తొలిసారిగా కేంద్రంలో రాజ్యమంత్రిగా నియమితులయ్యారు. తదుపరి 2014లో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో పౌర విమానయాన శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మంత్రి పదవిలో ఉన్నప్పుడు విమానయాన రంగానికి సంబంధించి తీసుకున్న కొన్ని సంస్కరణలు దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందాయి. ముఖ్యంగా చిన్న పట్టణాలకు విమాన సౌకర్యాలను కల్పించడం, ఉడాన్ పథకానికి తోడ్పాటు, ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణ ప్రారంభ ప్రక్రియ మొదలైనవి ఆయన మంత్రిత్వకాలంలో చర్చనీయాంశంగా మారాయి. ఆయన వ్యవహారశైలిలో ఓ నిఖార్సైన గౌరవం, మితభాష, మరియు పాలనా స్పష్టత కనిపిస్తుంది. ఏ సమస్యకైనా అంతర్గతంగా అధ్య యనం చేసి, విశ్లేషణ తర్వాతే నిర్ణయం తీసుకునే నాయకునిగా ఆయన్ను రాజకీయ ప్రత్యర్థులు కూడా గౌరవిస్తారు.ఆయన నియామకం పాలన పరంగా రాష్ట్రానికి మంచి మార్గనిర్దేశం చేయగలదన్న నమ్మకాన్ని కలిగిస్తుంది.

విమర్శనాత్మక ఆలోచన, ఆచరణాత్మక దృక్కోణం, శాంతశీల స్వభావం ఆయనకు ప్రత్యేకత. ఆయన నియామకం తెలుగుదేశం పార్టీకి జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు ఇచ్చే అవకాశంగా కూడా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గవర్నర్గా ఆయన్ను నియమించడంలో కేంద్రం రాజకీయంగా కూడా ఓ స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చినట్లు విశ్లేషణ. అదే సమయంలో ఇది తెలుగుదేశం పార్టీతో బంధాన్ని బలోపేతం చేయడంలో భాగంగా కూడా పరిగణించవచ్చు. పైగా, కేంద్రంలో ఉన్న అనుభవాన్ని రాష్ట్రానికి ఉపయోగించే అవకాశం ఆయనకు కలిగింది.

ఆశీమ్ కుమార్ ఘోష్ పేరు పశ్చిమ బెంగాల్ రాజకీయ వర్గాల్లో విశేషమైన ప్రాధాన్యతను కలిగిఉంది. ఆయనను గవర్నర్గా నియమించడంలో ఉన్న రాజ్యాంగ బలం మాత్రమే కాదు, రాజకీయ వ్యూహాల్లో ఆయన నైపుణ్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం చేసిన ముఖ్యమైన నిర్ణయంగా చెప్పవచ్చు. పశ్చిమ బెంగాల్లో సామాజిక విభజనలు, అభివృద్ధిలో అసమానతలు, మరియు మౌలిక సదుపాయాల లోపాలు వంటి అంశాలపై ఆయన ఎన్నో సంవత్సరాలుగా అధ్యయనం చేశారు. ఒక నిపుణుడిగా, ప్రభుత్వాలకు ఆయా రంగాల్లో సలహాలు ఇచ్చే స్థాయికి ఎదిగారు. ఆయనకు ఉన్న ఆర్థిక ప్రణాళికాపై లోతైన అవగాహన, పేదరిక నిర్మూలనపై సాగించిన పరిశోధనలు, మరియు రాష్ట్రపాలనలో అవినీతినిర్మూలన పట్ల ఆయన మక్కువ ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి.

ఆశీమ్ కుమార్ ఘోష్ విద్యా రంగానికి చెందినవారు. ఆయన ఆర్థిక శాస్త్రంలో నిపుణులుగా గణనీయమైన గుర్తింపు పొందారు. సామాజిక ఉద్యమాలపై రచనలు, ప్రభుత్వ విధానాలపై విమర్శాత్మక వ్యాఖ్యానాలు, అభివృద్ధి ప్రణాళికలపై విశ్లేషణాత్మక వ్యాసాలు ప్రచురించడంలో ఆయన దిట్ట. ప్రత్యేకించి, గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత, స్థానిక పరిపాలనా వ్యవస్థలో పారదర్శకతకు సంబంధించిన అంశాల్లో ఆయన ఇచ్చిన సూచనలను పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాయి. ఆయన తలపోసిన అభివృద్ధి నమూనా స్వదేశాభిమానం కలిగి ఉండేలా, స్థానిక వనరుల వినియోగం, ప్రజలకే అధికారం ఇవ్వడం అనే సూత్రాలపై ఆధారపడినది. ఈ కారణంగా ఆయన ప్రజలలో విశ్వసనీయతను సంపా దించారు.1991లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరిన ఆయన, 1999 నుండి 2002 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా సేవలందించారు. ఆయన నాయకత్వంలో, బీజేపీ రాష్ట్రంలో తన సాంఘిక, రాజకీయ స్థితిని బలోపేతం చేసుకుంది. 2003 నుండి 2005 వరకు త్రిపుర రాష్ట్రానికి బీజేపీ పర్యవేక్షకుడిగా కూడా పనిచేశారు .

గవర్నర్ పదవిలోకి ఆయన ప్రవేశించడం దేశ పాలనలో ఒక ప్రయోగాత్మక ఆలోచనను సూచిస్తుంది. సాధారణంగా రాజకీయంగా ప్రభావం కలిగిన నాయకులే గవర్నర్లుగా నియమితులవుతారు. కానీ ఈ సందర్భంలో ఒక అధ్యయనవేత్త, తత్వవేత్త, పాలనా విమర్శకుడిని ఆ స్థాయికి తీసుకురావడం ఓ సరికొత్త మార్గదర్శకంగా భావించవచ్చు. ఈ తరహా నియామకం పాలన కు జ్ఞానానికి విలువ ఇవ్వడం అనే బలమైన సందేశాన్ని కూడా అందిస్తుంది.

కవిందర్ గుప్తా, భారత రాజకీయాల్లో అనుభవంతో కూడిన నేతగా, ప్రధానంగా జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి చెందిన ఒక ప్రసిద్ధ నాయకుడు. ఆయన భారతీయ జనతా పార్టీ తరఫున రాష్ట్రంలోని రాజకీయ, సామాజిక మరియు భద్రతా సమస్యలపై కీలక పాత్ర పోషించి, ప్రాంత అభివృద్ధికి తన కృషి పూర్వకమైన పాత్రను అందించారు.

జమ్మూ కాశ్మీర్ రాజకీయ స్థితిగతులలో ఉన్న సున్నితత్వాన్ని బట్టి, ఆయన రాజకీయ చాతుర్యంతో కూడిన నాయకత్వం అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. సురక్షిత వాతావరణాన్ని కాపాడటం, ప్రజల హక్కులను పరిరక్షించడం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి ముఖ్య బాధ్యతలను ఆయన సమర్థంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన గవర్నర్గా నియామకం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి నిరంతర శాంతి, అభివృద్ధి కోసం మంచి సంకేతంగా అభివర్ణించబడుతుంది.

ఈ ముగ్గురు గవర్నర్ల నియామకాలు దేశ రాజకీయాల్లో ఒక దశాబ్దం కంటే ఎక్కువకాలంగా కొనసాగుతున్న కఠిన పరిస్థితుల్లో, రాష్ట్రాల పరిపాలనకు సమర్థత, అనుభవం మరియు రాజకీయ జాగ్రత్తల సమ్మేళనంతో పాలనను బలోపేతం చేయాలని లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అశోక్ గజపతిరాజు, ఆశీమ్ కుమార్ ఘోష్, కవిందర్ గుప్తా వీరిలో ప్రతీ ఒక్కరూ తమ ప్రత్యేకత, అనుభవం, పరిజ్ఞానం, నిబద్ధతతో తమకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతగా నిర్వర్తించగలగాలని ఆశిస్తూ వారి నియామకాలు దేశ రాజకీయ, సామాజిక వ్యవస్థకు దిక్సూచిలుగా ఉంటారని ఆశించవచ్చు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ఈ నియామకాలు సమకాలీన రాజకీయ, సామాజిక, భద్రతా అవసరాలను బట్టి పౌరుల హితానికి, ప్రజాస్వామ్యానికి, శాంతి స్థిరత్వానికి తోడ్పడేలా ఉంటాయని తెలుస్తోంది. వీరి నాయకత్వంలో రాష్ట్రాల పరిపాలన మరింత సమర్థవంతంగా, జవాబుదారీతనంతో సాగిపోవడం వల్ల ప్రజలకు అందే సేవలు మెరుగుపడతాయని, భారత రాజ్యాంగం బలపడతుందని నమ్మకం వ్యక్తం చేయవచ్చు.మొత్తం మీద ఈ ముగ్గురు గవర్నర్ల నియామకాలు రాష్ట్రాల పాలనకు కొత్త బలాన్ని కలిగించి, భారత రాజ్యాంగ పరిపాలనా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తాయని చెప్పవచ్చు.

# బీసీలకు 42% వాగ్దానం ఎండమావేనా

మన్నారం నాగరాజు
95508 44433

- బీసీలకు నేటికీ లభించని రాజ్యాంగ హక్కులు
- రాష్ట్రం ఏర్పడినా ఆగని రాజకీయం మోసం
- ప్రతి ఎన్నిక లో బీసీల ను మభ్యపెట్టే హామీలిస్తున్న పార్టీలు
- కంటి తుడుపు చర్యగా గా కామారెడ్డి లో కాంగ్రెస్ డెకరేషన్
- తమ నేత రాహుల్గాంధీని సంతృప్తి పరిచేలా తూతూ మంత్ర చర్యలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినటికి బీసీలపై జరుగుతున్న రాజకీయం మోసం ఆగలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి ప్రారంభమైన అన్యాయం కొత్త రాష్ట్రంలోనూ కొనసాగుతూనే ఉంది. ప్రతి ఎన్నిక సమయంలో పార్టీలు బీసీల ను మభ్యపెట్టి హామీల వెల్లువ జల్లిన, అధికారంలోకి వచ్చాక వాళ్ళ ఆకాంక్షను మర్చిపోతున్న తీరు మారడం లేదు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్ అంశం చట్టబద్ధంగా పరిష్కరించా లంటే, ఆ విషయాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాల్సిందే, అని రాజకీయ నాయకులకు తెలవదా,,! అప్పుడే కోట్లు జోక్యం లేకుండా బీసీలకు గ్యారెంటీగా న్యాయం జరుగుతుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దిశగా ఒక్క అడుగు కూడా వెయ్యలేదు, అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి కేంద్రానికి పంపాల్సింది పోయి తాత్కాలిక ఆర్డినెన్తోమాయ చేస్తుంది,. ఇది కాంగ్రెస్ పార్టీ నిస్సహా య త ను కాదు తాము చేయదలచు కోకపోవడాన్నిసూచిస్తుంది. ఏదో కంటి చూపుగా కామారెడ్డి లో డెకరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ వాగ్దానాన్ని చేసినట్టు చేసి బిసి ప్రజలను మభ్యపెట్టడానికి చూస్తున్నట్టు కనిపిస్తుంది. ఒకవైపు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోవైపు అమలులో శూన్యంగా బీసీల పట్ల ఉన్నట్లుగా అనిపిస్తుంది. గత అసెంబ్లీ లో మాట్లాడుతూ మేము ఢిల్లీకి వెళ్లి కేంద్రంపై ఒత్తిడి చేస్తామంటూ చెప్పారు. అక్కడ ఒక బీసీ సంఘం ధర్మాన్ని పూనుకుంటే ఆ ధర్నాల్లో అన్న మాటల్లో ఇప్పటివరకు ఒక్క కేంద్ర మంత్రి అయిన కలిసారా..

**కేంద్రంలో బీజేపీపై ఎటువంటి ఒత్తిడి అయినా తెచ్చారా?** రాష్ట్రంలో బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపుతున్న వైఖరి మరి ఆందోళనకరంగా ఉంది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రాధాన్యతలు రాహుల్ గాంధీని మెప్పించడానికి కట్టుబడి ఉన్నట్టు కనిపిస్తున్నారు.. రాష్ట్ర బీసీ ప్రజలు ఆకాంక్షలను విస్మరించి ద్రోహి ఆ మారిన రేవంత్ రెడ్డి పాలను బీసీ ఆశలు నెరవేయడం సాధ్యం కాదు. కేవలం రాజ్యాంగం లోని15(4),(5)16 (4)(5) ప్రకారం బీసీ కులాలకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్ పెట్టాలనే స్పష్టంగా ఉంది. అలాగే జనాభా లెక్కలు లేకుండా రిజర్వేషన్ ఏ ప్రాతిపదికన పెడతారు? ఇక కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో జనాభా లెక్కలు చేసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి(6) ఆర్టికల్ 243. టి(6) ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ పెట్టాలని ఉంది ఇక రాజ్యాంగంలోని 339 ప్రకారం జాతీయ బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు. బిసి విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ అభివృద్ధి కోసం చేయాలన్న జనాభా లెక్కలు కావాల్సిందే. రాజ్యాంగంలోని బీసీ కులాలకు రక్షణ అభివృద్ధి సంబంధించిన అనేక నిబంధనలు ఆర్టికల్స్లో ఉన్నాయి.

బీసీలను మభ్యపెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్పేరిట డ్రామాలు ఆడుతుంది. ఇది చరిత్రాత్మక నిర్ణయం కాదు, చారిత్రక తప్పిదమే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను తప్పుదోవపట్టించేందుకే నాడు కాంగ్రెస్ పార్టీ సోషల్ జస్టిస్ నుతెరపైకి తెచ్చింది. ఇకఅంశంపై రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులకు అవగా హనే లేదు. డు. డు. బసవన్నల్లాగా ఉన్నారు. అందుకే కులగణన, బీసీరిజర్వేషన్లకు చట్టబద్ధత అంటూ రోజుకో విధానం,పూటకో పద్ధతిని, వాళ్ల చరిత్రలో కొంతమంది రాసిన విధానాన్ని చూస్తే చాయ్ కప్పులో టీ తాగినట్లుగా ఎప్పటికప్పుడుగా విధానాలు మారుస్తూనే ఉంటారు. ఈపరిస్థితుల్లోస్థానిక సంస్థలఎన్నికలు నిర్వహిస్తే దెబ్బతింటామనే భయానికితోడు బీసీ సంఘాల నాయకుల ఒత్తిడితోనే ఇప్పుడుజీవోను తెరపైకి తెచ్చి తెలివిగా తప్పించుకోవాలని చూస్తున్నారు, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వే షన్ల వర్తింపు, ప్రభుత్వంఅనుసరిస్తున్న విధానాలు, చేస్తున్న తప్పిదాలు,

కేంద్రంలోని బీజేపీ ఎత్తుగడలు ఎత్తు గోడలను గమనించి బీసీ రిజర్వేషన్ పట్ల పోరాటం చేయాల్సింది పోయి, కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చేం దుకు బీసీలకు 42 శాతం కోటాను తెరపైకి తెచ్చింది. ఢిల్లీలోని ఆ పార్టీ నాయకత్వం కొంత కాలంగా సోషల్ జస్టిస్ నినాదాన్ని వినిపిస్తున్నది. కానీ రాష్ట్రంలోని ఆ పార్టీ నాయకులకు సామాజిక న్యాయంపై అవగాహ నలేదు. అందుకే బీసీలకు 42 శాతం కోటాపై చిత్తశుద్ధి చూపడం లేదు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఆరా ట పడు తున్నారు. కులగణన నిర్వహణలోనూ పూర్తిగా సఫలీకృతం కాలేకపోయారు. ఒక తప్పును కప్పిపు చ్చుకొనే క్రమంలో అనేక చారిత్రక తప్పులు చేస్తు న్నారు. నిజంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలను కుంటే కేంద్రంలోని బీజేపీని ఒప్పించి, ఒత్తిడి పెంచి చట్టబద్ధత చేయాలి. కానీ అసెంబ్లీలో బిల్లులు పెట్టి చేతులు దులుపు కొన్నారు తప్పితే ఆ దిశగా పెద్దగా చేసిందేమీలేదు.ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేష న్లపై పూటకో మాట చెప్తున్నది. బీసీ బిల్లులు ఆమోదానికి చేపట్టాల్సిన న్యాయపరమైన ప్రక్రి యను చేపట్టలేదు. కానీ వెంటనే ఆ బిల్లులను కేంద్రం ఆమోదించి 9వ షెడ్యూల్డ్ చేర్చాలని డిమాండ్ ఎత్తుకుంది. అనుకూల బీసీ సంఘాలను వెంటపెట్టుకుని పోయి ఢిల్లీలో ధర్నా నిర్వ హించింది. బిల్లులు చేశాం.. బాధ్యత తీరింది.. కేంద్రం ఆమోదిస్తే అమలు చేస్తాం.. అన్న రీతిలోనే వ్యవహ రించింది. ఆ తరువాత రాజ్యాం గబద్ధంగా కాకపోతే పార్టీ పరంగానైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని ప్రభుత్వం చెప్పుకొచ్చింది. కానీ ఇప్పటివరకు బిలుల ఆమోదానికి ఎలాంటి చర్య చేపట్టలేదు. తాజాగా ఆర్డినెన్స్ ద్వారా బిల్లులను అమ లు చేయాలని, బీసీలకు రిజర్వేషన్లకు కల్పించాలని రాష్ట్ర క్యాబినెట్లో నిర్ణయించారు. వాస్తవంగా రాష్ట్రపతి, గవర్నర్ వద్ద పెండింగ్లో ఉన్న బిల్లు లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకూ డదు. తీసుకున్నా అవి చెల్లబోవని న్యాయనిపు ణులు చెప్తున్నారు. కానీ ప్రభుత్వం పూటకో మాట చెప్తూ రిజర్వేషన్ల ప్రక్రియ మొత్తాన్ని పీట ముడిగా మార్చింది. గందరగోళ పరిస్థితి సృష్టిం చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డదిడ్డంగా అను సరించిన విధానాలు, జారీచేసిన మార్గదర్శకాలు, ఉత్తర్వులతో బీసీ రిజర్వేషన్ల చట్టాలకు న్యాయచిక్కులు తప్పవని బీసీ మేధావి వర్గాలు, న్యాయకోవిదులు హెచ్చరిస్తున్నారు. బీహార్ తోపాటు, మహారాష్ట్ర ఉదంతాలను ఉద హరిస్తున్నారు. సుప్రీంకోర్టు గతంలో విధించిన 50శాతం కోటా పరిమితి ని సంగతేమో కానీ సర్వే గణాంకాలే ప్రామాణికత లేకుండా పోయాయని వివరిస్తున్నారు. ఇకతమిళనాడులో మాత్రమే 50 శాతంమించి రిజర్వేషన్లు అమల వుతున్నాయి.1990లో ఆర్డినెన్స్ తీసుకొచ్చి చట్టం చేసినప్పుడు



హైకోర్టుకొట్టివేసింది. మూడుసార్లు ఆర్డినెన్స్ తీసుకొచ్చి, జీవోలు ఇచ్చినప్రతిసారి ఆ రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది.1994లో జయలలిత ఢిల్లీకి వెళ్లి అప్పటి ప్రధాని పీవీ పై ఒత్తిడి తేవటంతో బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపిన తర్వాతే 9వ షెడ్యూల్ లో చేర్చారు.

**బీసీ రిజర్వేషన్ల కోటాకు బీజేపీ సహకరిస్తుందా?**

ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించదు. ఎందుకంటే మన రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలో లేదు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయానికి మద్దతు తెలిపితే ఆ పార్టీ కూడా కాంగ్రెస్ ట్రాప్లో పడిందని ప్రజలు భావించవచ్చు. అలాగే ఆ పార్టీపై దేశవ్యాప్తంగా ఒత్తిడి పెరుగుతుంది. అనేక రాష్ట్రాల నుంచి ఇలాంటి డిమాండ్లు వచ్చే అవకాశమున్న నేపథ్యంలోబీసీ బిల్లుపై వెనకడుగు వేయవచ్చు, ఒక పక్కన వచ్చే సంవత్సరం జనగణలో కులగనలు అంటూ బిజెపి ప్రభుత్వం కాలయాపన ఉంది. రాష్ట్రంలో ఉన్న ఎనిమిది మంది ఎంపీలు అలాగే అసెంబ్లీలో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు నోరు మెదపకపోవడం దేనికి నిదర్శనం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఒక పక్కన కాంగ్రెస్ బిజెపి బీసీలను మభ్యపెడుతలేవా..! 75 సంవత్సరాల స్వాతంత్ర పోరాటంలో బీసీలకు న్యాయం చేయడానికి ఎందుకింత తస్కారం. రాజకీయంగా ఎదుగుదల ఎదుగుతారని అగ్రవర్ణాలైనా పార్టీలు మళ్లీ తమ అధికారంలోకి రాముని అనుకుంటున్నారా? లేక బీసీలు అంటే బిచ్చగాళ్ళ, అతి తక్కువ జనాభా గల కులాలు చట్టసభల్లో పోవడం ఇష్టం లేదా ఇంత ఘోరమా..! ఒక పక్కన బీసీ ప్రధాని అంటూ సబ్కా సాత్ సబ్కా వికాస్ అంటే ఇదేనా..? కేంద్రంలో కాంగ్రెస్ పాలన సుమారు 60 సంవత్సరాలుగా బీసీల పట్ల మోసం చేస్తూ వచ్చారు ఒక పక్కన తన తాత నెహ్రూ. ఇందిరా గాంధీ. రాజీవ్ గాంధీ ఇలా బీసీల పట్ల చిత్తశుద్ధి లేకుండా విస్మరించారు. ఇక బిజెపి ప్రభుత్వం 2010లో కులాల వారు లెక్కలు తీయడానికి గత కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించింది. అయితే అప్పటి జనాభా లెక్కలు ప్రక్రియ ప్రారంభమైంది. దీనితో ప్రత్యేకంగా బీసీ జనాభా లెక్కలు తీయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక వేల కోట్ల రూపాయలు కేటాయించి తీశారు. బీసీ కులగనున్న పేరిట సాగిన ఈ లెక్కల సేకరణ బాధ్యతను బిజెపి కేంద్ర ప్రభుత్వం మొక్కుబడిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పింది. దీంతో ఆ రాష్ట్రాల ఈ లెక్కలను నిబంధనలకు విరుద్ధంగా కొందరు ఉపాధి హామీ పథకం కూలీల ద్వారా. మరికొందరు అంగన్వాడి టీచర్ ద్వారా, మరికొందరు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల ద్వారా జవాబు దారి లేని వ్యక్తుల ద్వారా ఈ సమాచారం జరిపారు. మొక్కుబడిగా సేకరించిన కులగణలో వేల తప్పులు దొర్రాయి. ఈ లెక్కలతో సమగ్ర పట్టిక తయారు చేయడానికి మాజీ ప్లానింగ్ కమిషనర్ వైస్ చైర్మన్ తో ఒక కమిటీ వేశారు. కానీ ఆ తర్వాత వాటి వివరాలు జనాభా సంఖ్య ఇంతవరకు ప్రకటించలేదు. ఇది శాశ్వతంగా లేదు కోర్టులో నిలబడదు. అమల్లో ఉపయోగపడదు. గతంలో 2010లో అప్పుడు కేంద్ర ప్రభుత్వం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా కులాల వారి బీసీ జాబితా జనాభా లెక్కలు చేయాలని పార్లమెంట్లో బిజెపి డిమాండ్ చేసింది. బిజెపి కోరినందుకే అప్పటికే ప్రభుత్వం ప్రత్యేక కులాల వారి లెక్కలు తీయాలని నిర్ణయించుకుంది. కానీ ఇప్పుడు బీజేపీ మూడోసారి అధికారులు ఉంది కావున కులాల వారి లెక్కలు తీయాల్సిన బాధ్యత అత్యవసరం. ఆవశ్యకత ఉంది.01/08/2018 నాడు అప్పటి హోమ్ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ జరిపిన ఉన్నత స్థాయి సమావేశంలో జనాభా గణన బీసీ కులాల వారు లెక్కలు చేయాలని నిర్ణయం కూడా తీసుకున్నారు. రెండోసారి అధికారం రాగానే ఎందుకు మార్పు వచ్చింది. జనాభా లెక్కలు తీస్తే అణిచివేతకు గురైన కులాలు వారు అధిక సంఖ్యలో ఉన్నారని తెలిస్తే వారు తిరగబడి అన్ని రంగాల్లో ముఖ్యంగా బడ్జెట్లో అధికారంలో తమ వాటా తమకు ఇవ్వాలని అడుగుతారేమో అని పాలక వర్గాలు భయపడుతున్నట్టు కనిపిస్తుంది. అంతేకాదు వేల సంవత్సరాల తమ అగ్రకులాల సేవలు చేస్తున్న చేసే పని. ఊడ్చే పని .వంట చేసే పని బట్టలు ఉతికే పని. నెత్తి గొరిగే పని. ఇంట్లో పని మనుషులు చేసే పని. పొలాల్లో పని చేసే పని వాళ్లు. టాయిలెట్ శుభ్రం చేసే పని వాళ్లు. గోడలకు సున్నాలు వేసే పని వాళ్లు. చెప్పు. మోరీలు తీసే పనివాళ్ళు. బుట్టలల్లే పనివాళ్ళు. దొరకరు అని భయపడి జనాభా లెక్కలు తీయడం లేదా...! అలాగే రోజుల తరబడి తమ కాళ్ళపై కష్టపడుతున్న ఈ కులాల వారి అధికారంలో వాటా ఇస్తే వీరు కలెక్టర్లు ఆఫీసర్లు ఎమ్మెల్యేలు మంత్రులు సర్పంచులు వార్డ్ మెంబర్లు ఎంపీటీసీలు జడ్పీటీసీలు తమ పక్కన కూర్చుంటారని భయమా! అలాగే జనాభా లెక్కలు తేలితే విద్యా ఉద్యోగం రిజర్వేషన్ పెంచాలని అలాగే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెట్టాలని డిమాండ్ బలంగా ముందుకు వస్తుందని భయమా..! కులపరమైన సమాచారాన్ని సేకరించినట్లు అయితే ఈ దేశంలో కులాల మధ్య ఘర్షణ జరిగే ప్రమాదం ఉందని చెబుతూ ఇన్నేళ్లు కులగన చేయలేదా.? మతపరమైన వివరాలు భాషాపరమైన వివరాలు ఈ గణాంకల్లో సేకరించడం నచ్చడం లేదా! ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం కులాగణాంకాలము చేసి బీసీల యొక్క అస్తిత్వాన్ని నిలబడాల్సిన అవసరం ఉంది.ఇకతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచీ బీసీలు రాజకీయంగా ప్రాధాన్యంగా ఉన్నా, వారికిచ్చే హక్కులు మాత్రం ఎప్పటికీ మాటలకే పరిమితమయ్యాయి. ప్రతి ఎన్నికలకూ బీసీల ఓటును ఆకర్షించేందుకు ప్రధాన పార్టీలన్నీ హామీల వర్షం కురిపించాయి. వాటిలో ముఖ్యమైనది %-% స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్.

ఈ హామీ ఒక ఎండమావి మాత్రమేనని ఇటీవల జరిగిన పరిణామాలు స్పష్టంగా చూపించాయి. బీసీలకు హక్కులు కల్పించాలంటే రాజ్యాంగబద్ధంగా చట్టాలు రూపొందించాలి. వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి, తద్వారా కోర్టులు వాటిని నిలిపివేయలేని స్థితి కలుగుతుంది. కానీ గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం %-% ఇరువురూ ఈ దిశగా ఒక్క అడుగూ వేయలేదు.ఇంకా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టకుండా, తాత్కాలిక ఆర్డినెన్సులతో బీసీలను మభ్యపెడుతున్నారు. ఇది చట్టబద్ధత కాదనీ, ఇది బీసీలను మోసం చేయడమేనని సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో స్పష్టం చేసింది.ప్రతి ఎన్నికల ముందు 'బీసీలకు 42 శాతం రిజర్వేషన్' అంటూ ప్రచారం చేస్తూ, తరువాత మౌనంగా ఉండే రాజకీయ నాయకులు బీసీల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారు. అసలైన న్యాయం జరిగాలంటే– బీసీలు మేల్కొని ఓటుతో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది.లేని పక్షంలో 42 శాతం హామీ ఒకఎండమావిగా మారి పోతుంది. ఇకతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 తరువాత ఎంతో ఆశాభావంతో బీసీ సామాజిక వర్గం ఎదురుచూసింది. "వల్లెత ముద్ద" అన్నట్టు, కొత్తగా ఏర్పడిన రాష్ట్రం ఇప్పుడు తమ హక్కులు, ప్రాతినిధ్యం, అభివృద్ధికి గౌరవం కలిగిస్తుందని భావించారు. కానీ అనుకున్నది ఒకటైతే, జరిగినది ఇంకొకటి. ముఖ్యంగా స్థానిక సంస్థలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల విషయమై జరుగుతున్న మోసపు రాజకీయాలు చూసినప్పుడు, నిజంగానే ప్రజాస్వామ్యం కూడా ఒక్కొక్కసారి 'బొమ్మలాట'గా కనిపిస్తుంది.బీసీలతో జరిగిన రాజకీయ మోసం తెలంగాణా రాష్ట్రం లో ప్రారంభమైనది కాదు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచే కొనసాగుతోంది. అప్పటి నుండి పంచాయతీ, మున్సిపాలిటీ, జడ్పీ, ఎంపీటీసీ లాంటి స్థానిక సంస్థలలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగింది. రాజకీయ పార్టీలు బీసీ ఓటును కౌగిలించుకున్నా, అధికారం చేతిలోకి వచ్చిన వెంటనే మరిచిపోయినవి.తెలంగాణ ఏర్పడిన తరువాత నూతన రాజకీయం అవశ్యమని, సామాజిక న్యాయం సూత్రంగా పనిచేస్తుందని నమ్మిన బీసీలకు నిరాశ తప్ప లేదు. 2018లో పంచాయతీరాజ్ చట్టంలో సెక్షన్ 285 అనే విభాగం లేకుండా, తాత్కాలిక ఆర్డినెన్స్ ద్వారా ప్రయోగం చేయడం, తర్వాత 2019లో ఆ సెక్షన్ను చట్టంగా మలచడం %-% ఇవన్నీ బీసీల రాజకీయ హక్కులకంటే బలహీనమైన రాజకీయ లబ్ధికే సూచనలు.కొద్దిరోజుల కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించామని పలు రాజకీయ పార్టీలు ప్రచారం చేశాయి. కొన్ని మీడియా ఛానళ్లు, కొందరు బీసీ నాయకులూ బహుళంగా ఈ ప్రకటనలను స్వాగతిస్తూ 'పాలాభిషేకాలు', 'సన్మానాలు' చేస్తూ ప్రజల్లో తప్పుడు భ్రమలు కలిగిస్తున్నారు. కానీ నిజంగా ఇది చట్టబద్ధ స్థిరత్వం పొందిన నిర్ణయం కాదు.ఈ రిజర్వేషన్లు ఇంకా ఆర్డినెన్స్ స్థాయిలో ఉన్నాయే తప్ప రాజ్యాంగబద్ధం కాలేదు. ఇవి రాజ్యాంగ 9వ షెడ్యూల్ లో చేర్చాలి. అది జరిగితేనే కోర్టు జోక్యం లేకుండా రిజర్వేషన్లను అమలు చేయవచ్చు. కానీ ఇప్పటి వరకూ ఏ పార్టీ ం ముఖ్యంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ం ఈ దిశగా నిశ్చయంగా అడుగు వేయలేదు.బీసీ హక్కుల విషయంలో పలు పార్టీల తీరు చూస్తే, ఇవన్నీ ఒకే తీరులో ఉంటున్నాయని అనిపిస్తుంది. పార్టీ పేర్లు వేరైనా, బీసీలను మోసం చేయడంలో మాత్రం గంతెడు దూకుడుతో వ్యవహరిస్తున్నాయి. గడచిన 10–15 ఏళ్లలో బీసీలకు సంబంధించి స్పష్టమైన కులగణన, సాంఘిక–ఆర్థిక అధ్యయనం, వాస్తవిక సమాచారం అనే అంశాల్లో ఏ ఒక్క ప్రభుత్వమైనా చిత్తశుద్ధితో పనిచేసిందా? సమాధానం 'కాదు'.సుప్రీంకోర్టు స్పష్టంగా వెల్లడించింది – సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలంటే గణాంకాలు, ఆధారాలు, డేటా అవసరం. అవి లేకుండా కేవలం ఓటు బ్యాంకుల కోసం చేసే రిజర్వేషన్ ప్రయోగాలు న్యాయస్థానాల్లో నిలబడవు. అయినా ప్రభుత్వాలు మళ్లీ మళ్లీ కోర్టుల చెమటలు తుడుచుకుంటూనే తాత్కాలిక నిబంధనలతో బీసీలను మభ్యపెడుతున్నాయి.ఇటీవలి కాలంలో కొన్ని బీసీ సంఘాల నేతలు అధికార పార్టీలు ఇచ్చే వాగ్దానాలపై మక్కువ చూపి, మదంపు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కానీ అసలు బీసీల సమస్య ఏమిటో, ఎవరు వాస్తవానికి న్యాయం చేస్తున్నారో ప్రజలకు చెప్పాలి. బీసీ ఓటు విలువను గుర్తించాల్సిన సమయం ఇది. ఎవరైనా బీసీలతో మోసం చేస్తే – ఎన్నికలలో ముక్తకంఠంతో ప్రశ్నించాలి.ఇప్పటి వరకు అనేక పార్టీలను నమ్మిన బీసీ వర్గం చివరికి ఎప్పుడూ మోసపోతూనే వచ్చింది. ఇప్పటికైనా మారాలని అనుకుంటే, బీసీలు ఓటు శక్తిని, రాజకీయ సమీకరణాలను అర్థం చేసుకోవాలి. తమ హక్కులను సాధించాలంటే, ఓటును ఆయుధంగా మార్చాలి. సామూహికంగా ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్ కోసం పోరాటం చేయాలి.వాళ్లు మాటలతో మాయచేస్తారు –

మనం కార్యాచరణతో సమాధానం చెప్పాలి. బీసీలు ఒక రాజకీయ ఒత్తిడి గుంపుగా తయారవ్వాలి. వారు రిజర్వేషన్ ఇవ్వకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓడించాలి. ఒక్కో మండలంలో, ఒక్కో మున్సిపాలిటీలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని డిమాండ్ చేయాలి.ఇప్పటి వరకు బీసీలు నడిచే రాజకీయ రైలు కోసం ఎదురు చూసారు. కానీ ఇప్పుడు తామే రైలు నడిపించే స్థాయికి రావాలి. ప్రతి ఒక్క బీసీ యువత, మహిళ, పెద్ద వారు తమ ప్రాధాన్యతను గ్రహించి ఉద్యమంలో పాలుపంచుకోవాలి. అప్పుడే 42 శాతం కాదు, బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం సాధ్యం అవుతుంది. లేనిపక్షంలో – ఎండ మావు ల వెంబడి పరుగులు పెడుతూ మరో దశాబ్దాన్ని కోల్పోతాం.

# బిజినెస్

## బెంగళూరులో టాటా ఎలక్ట్రిక్ బస్సుల డెలివరీ ప్రారంభం



టాటా మోటార్స్ బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బీఎంటీసీ)కి 148 అధునాతన స్టార్‌బస్ ఎలక్ట్రిక్ బస్సుల డెలివరీలను ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న 921 ఎలక్ట్రిక్ బస్సుల సేవలపై ఆధారపడిన ఈ విస్తరణ, నగరంలో ఈ-మొబిలిటీని మరింత బలోపేతం చేస్తుంది. ఈ ఫ్లీట్‌ను టాటా మోటార్స్ అనుబంధ సంస్థ అయిన టిఎంఎల్ స్మార్ట్ సిటీ మొబిలిటీ సొల్యూషన్స్ లిమిటెడ్ 12 సంవత్సరాల ఒప్పందం కింద నిర్వహించనుంది.కర్ణాటక రవాణా మంత్రి రామలింగారెడ్డి మరియు బీఎంటీసీ ఎండీ ఆర్. రామచంద్రన్ జెండా ఊపి కొత్త బస్సులను ప్రారంభించారు. బీఎంటీసీ ఇప్పటికే ఉపయోగిస్తున్న టాటా ఎలక్ట్రిక్ బస్సులు ప్రజలలో విశ్వాసాన్ని కలిగించాయి. సౌకర్యం, సమర్థవంతత, మరియు అధిక అప్‌టైమ్‌కి గుర్తింపు పొందిన వీటి విజయాన్ని కొనసాగిస్తూ, మరో 148 బస్సులను చేర్చుకోవడం సంతోషకరమని బీఎంటీసీ తెలిపింది.

టాటా మోటార్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్. ఆనంద్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం అధునాతన ఈవీ బస్సులను బీఎంటీసీకి అందించడంలో గర్వంగా ఉందని తెలిపారు. సాంకేతికత, సేవల పరంగా వినూత్నతను ఉపయోగించి, ప్రజా రవాణాలో సుస్థిరతకు తోడ్పడడమే తమ లక్ష్యమన్నారు. బీఎంటీసీ నమ్మకాన్ని చూరగొన్న టాటా, గ్రీన్ ఫ్లీట్ విస్తరణకు ప్రధాన భాగస్వామిగా కొనసాగుతోంది.స్టార్‌బస్ ఈవీ లో-ఫ్లోర్ డిజైన్, 35 మంది ప్రయాణీకులకు సౌకర్యవంతమైన సీట్లు, శక్తివంతమైన ఎలక్ట్రిక్ పవర్‌ట్రెయిన్, సురక్షితత కోసం అధునాతన ఫీచర్లతో రూపొందించబడింది. ఇలాంటి సున్నా ఉద్గారాల వాహనాల ద్వారా నగర గాలి నాణ్యత మెరుగవుతుంది. బెంగళూరు గ్రీన్ ఫ్లీట్ విస్తరణ దిశగా వేగంగా పయనిస్తూ, దేశానికి గ్రీన్ ట్రాన్సిట్ మోడల్‌ను సూచిస్తోంది.

## కియా తొలి ఇండియన్ ఈవీ కరెన్స్ క్లావిస్ ఇవి



కియా ఇండియా తన తొలి దేశీయంగా తయారైన ఎలక్ట్రిక్ వాహనం కారెన్స్ క్లావిస్ ఇవి ను రూ. 17.99 లక్షల ప్రారంభ ధరకు విడుదల చేసింది. 42కిలోవాట్(404కి.మీ) మరియు 51.4కిలోవాట్ (490కి.మీ) బ్యాటరీ వేరియంట్లతో లభ్యమయ్యే ఈ 7 సీటర్ ఎలక్ట్రిక్ ఎంపివి,, 100కిలోవాట్ డిసి ఫాస్ట్ ఛార్జర్‌తో కేవలం 39 నిమిషాల్లో 10% నుంచి 80% వరకు చార్జ్ అవుతుంది. ఇందులో నాలుగు స్థాయుల్లో రీజెనరేటివ్ బ్రేకింగ్, ఐ-పెడల్ మోడ్, వి2ఎల్ (వాహనం నుండి లోడ్‌కు విద్యుత్ మద్దతు),ఐపీ67 సర్టిఫైడ్ బ్యాటరీ, లిక్విడ్ కూల్డ్ థర్మల్ మేనేజ్‌మెంట్ వంటి అనేక ఫీచర్లు ఉన్నాయి.

భద్రతలోను ముందంజలో ఉండే ఈ వాహనం అదాస్ లెవల్ 2 సహా 20 ఆటోనమస్ ఫీచర్లు, 6 ఎయిర్‌బ్యాగ్స్, ఇ ఎస్ సి, హెచ్ఎసి, డిబిసి, రియర్ పార్కింగ్ సెన్సార్లు, ఐసోఫిక్స్, రియర్ ఆక్యుపెంట్ అలర్ట్ లాంటి 18 హై-స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్లను కలిగి ఉంది. 64 కలర్ అంబియంట్ లైటింగ్, 8 స్పీకర్ బోస్ సిస్టమ్, డ్యూయల్ ప్యానోరమిక్ సన్‌రూఫ్, ఎలక్ట్రిక్ టంబుల్ సీట్లు, కియా మై-కాన్వినియన్స్ ఈ-ప్లస్ ప్రోగ్రాం ద్వారా మెయింటెనెన్స్ %ఔ% వారంటీ సేవలు కార్ల యజమానులకు సులభతరం చేస్తాయి. 90 కార్ ఫీచర్లు, 11,000ం ఇవి చార్జింగ్ స్టేషన్లకు యాక్సెస్, మరియు డిజిటల్ ఓనర్ మాన్యువల్ వంటి సేవలు దీనికి అదనపు ఆకర్షణలు.

### హైదరాబాద్ కేంద్రంగా విస్తరిస్తున్న అంతర్జాతీయ ఫిన్‌టెక్ సంస్థ వైజ్



హైదరాబాద్‌లో ఫుల్‌స్టాక్ కార్యాలయాన్ని ప్రారంభించిన అంతర్జాతీయ డబ్బు లావాదేవీల టెక్నాలజీ సంస్థ వైజ్ , ఇప్పటికే ఇంజినీరింగ్, ఆపరేషన్ల విభాగాల్లో 70 మంది ఉద్యోగులను నియమించి, భారత్‌లో తమ కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తోంది. ఏపీఏసీ ఇంజినీరింగ్ విభాగ అధిపతిగా స్మృతి రవి హైదరాబాద్‌కు వచ్చి, సంస్థ లక్ష్యాలపై దృష్టి సారించారు. రాబోయే కాలంలో ఈ కేంద్రం ద్వారా కంపెనీ ప్రొడక్ట్, టెక్నాలజీ విభాగాల్లో వందలాది మంది నిపుణులను చేర్చాలని యోచిస్తోంది. 2013లో భారత్‌లో తొలిసారిగా ఎన్నారైలకు సేవలందించిన వైజ్, ప్రస్తుతం ఫ్రీలాన్సర్లు, వ్యాపారవేత్తల కోసం అంతర్జాతీయ ఖాతా ఫీచర్‌ను ప్రవేశపెట్టి, ఎనిమిది దేశాల కరెన్సీల్లో అదనపు ఖర్చుల్లేకుండా చెల్లింపులను అందుకునే అవకాశాన్ని కల్పించింది. "కస్టమర్ల అవసరాలకే మా ప్రాధాన్యత. వారి సమస్యలకు సమాధానంగా వినూత్న ఉత్పత్తులు అందిస్తాం" అని స్మృతి రవి అన్నారు. టాలెంట్ హెడ్ రిచా దిరానీ మాట్లాడుతూ "హైదరాబాద్ టెక్ టాలెంట్ అద్భుతంగా ఉంది. అందుకే ఈ నగరాన్ని కేంద్రంగా ఎంపిక చేసుకున్నాం" అని వివరించారు.

### పాఠశాల వయస్సులో డిపిడి-పోలియో బూస్టర్ కీలకం



**పీడియాట్రిషియన్ల హెచ్చరిక**

హైదరాబాద్‌కు చెందిన కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ కర్రా రమేష్ రెడ్డి మాట్లాడుతూ, 4-6 సంవత్సరాల వయస్సులో పిల్లలు బహిరంగ వేదికలు, స్కూల్ కాంపౌండ్లు వంటి ప్రదేశాల్లో ఎక్కువగా కలవడంతో, వారి రోగనిరోధకత పునరుద్ధరించాల్సిన అవసరం ఏర్పడుతోందని స్పష్టంచేశారు. చిన్ననాటి టీకాల ప్రభావం ఆ వయస్సు నాటికి తగ్గిపోతుందని అధ్యయనాల ద్వారా తెలుస్తోంది. అందువల్ల, డిఫ్తీరియా, ధనుర్వాతం, పెర్టుస్సిస్, పోలియో వంటి వ్యాధులపై రక్షణను బలోపేతం చేయాలంటే బూస్టర్ తప్పనిసరి.

ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సిఫార్సు చేస్తున్న ఆధునిక కాంబినేషన్ టీకాలు, ఒక్క మోతాదుతో నాలుగు వ్యాధులనుండి రక్షణ కల్పిస్తూ, స్కూల్ వయస్సులో సమర్థవంతంగా పని చేస్తాయి. "ఇది ఐచ్ఛికం కాదు %-% ఇది శాస్త్రీయంగా షెడ్యూల్ చేయబడిన చర్య" అని డాక్టర్ రెడ్డి స్పష్టంచేశారు. తల్లిదండ్రులు టీకా రికార్డులను అప్డేట్ చేయడం, పాఠశాల ప్రారంభానికి ముందు వైద్యులను సంప్రదించి బూస్టర్ పూర్తిచేయడం ద్వారా పిల్లలను గుణంగా రక్షించవచ్చు.

### భారత యువ రచయితలకు జీ రైటర్స్ రూమ్ వేదిక




జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, దేశవ్యాప్తంగా ప్రతిభావంతమైన యువ రచయితలను గుర్తించి, వారిని టీవీ, డిజిటల్, సినిమా రంగాల్లోకి తీసుకురావడానికి 'జీ రైటర్స్ రూమ్' అనే సృజనాత్మక ఉద్యమాన్ని ప్రారంభించింది. హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, మరాఠీ, బెంగాలీ భాషల్లో స్క్రీన్ రైటింగ్‌కు ఆసక్తి ఉన్న వారికి ఇది ఓ వృత్తిపరమైన అవకాశ వేదిక. ఇది కేవలం ఒక పోటీ కాదు %-% భవిష్యత్తు కథకుల శక్తిని వెలికితీసే బాధ్యతగా జీ దీనిని నిర్వచించింది.

80 నగరాల్లో, 32 ఈవెంట్ సెంటర్ల ద్వారా, ఆన్-ఎయిర్, డిజిటల్, ఆన్-గ్రౌండ్ ప్రచారాలతో ఈ కార్యక్రమం విస్తరించనుంది. ఇప్పటికే కథలు చెప్పే పట్ల మక్కువతో ఉన్నవారికి ఇది స్క్రీన్‌పై ప్రతిభ చూపించేందుకు, పరిశ్రమలో ప్రవేశించేందుకు మద్దతు ఇస్తుంది. ఈ కార్యక్రమం కథ రాసే నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా, భారతీయ కథనాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నానికి బలం చేకూర్చనుంది.

### కర్ణాటక ప్రభుత్వం నుండి వరల్డ్ స్కిల్స్ విజేతలకు గౌరవం



బెంగళూరు, జులై 15, 2025: వరల్డ్ స్కిల్స్ 2024 పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన టయోటా కిర్లోస్కర్ మోటార్ (%ఖవీ%) ఉద్యోగులను కర్ణాటక ప్రభుత్వం సత్కరించింది. లియాన్ (ఫ్రాన్స్) లో జరిగిన ప్రపంచ పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబర్చిన 10 మంది యువతకు సీఎం సిద్ధరామయ్య, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి డా. శరణప్రకాశ్ పాటిల్ నగదు బహుమతులతో ఘనంగా గౌరవించారు.

ఈ విజేతలు టయోటా టెక్నికల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (%ఋ×%) లో శిక్షణ పొందినవారు. వారిలో ప్రేం వసంత్ కుమార్, భానుప్రసాద్ ఎస్ఎం, దర్శన్ గౌడ వంటి వారు వేర్వేరు విభాగాల్లో మెడలియన్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలియన్ విజేతలకు రూ. 5 లక్షలు, నేషనల్ గోల్డ్ మెడలిస్టులకు రూ. 3 లక్షలు, సిల్వర్ మెడలిస్టులకు రూ. 75,000 నగదు బహుమతులను ప్రకటించింది. దేశవ్యాప్తంగా నైపుణ్య అభివృద్ధి కోసం టయోటా 'స్కిల్ ఇండియా' లక్ష్యాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దుతోంది.

## లాభాల్లో ముగిసిన సూచీలు 4 రోజుల వరుస నష్టాలకు బ్రేక్..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో పాటు దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం ఆరేళ్ల కనిష్ఠానికి చేరడం వంటి కారణాలు పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. దీంతో నాలుగు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఆటో ఇండెక్స్ ఒకటిన్నర శాతం మేర లాభపడగా.. ఫార్మా, హెల్త్ కేర్ సూచీలు ఒక శాతం మేర పెరిగాయి.

సెన్సెక్స్ ఉదయం 82,233.16 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,253.46) స్వల్ప నష్టాల్లో ప్రారంభమయ్యాయి. కాసేపటి తర్వాత మళ్లీ లాభాల బాట పట్టిన సూచీ.. ఇంట్రాడేలో 82,743.62 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 317.45 పాయింట్ల లాభంతో 82,570.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 113.50 పాయింట్ల లాభంతో 25,195.80 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు రాణించాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.99 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,374 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## భారత యువత కోసం ఫెడెక్స్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలు

FedEx

ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఫెడెక్స్ ఎక్స్‌ప్రెస్ భారతదేశంలో నిర్మాణాత్మక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను వేగంగా అభివృద్ధి చేస్తోంది. "ఎఐ మరియు డిజిటల్ నైపుణ్యాల ద్వారా యువత సాధికారత" అనే ప్రపంచ థీమ్‌కు అనుగుణంగా, ఫెడెక్స్ లాభాపేక్షలేని సంస్థలతో కలిసి 1,500 మందికి పైగా యువతకు క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, సరఫరా గొలుసు నిర్వహణ, గిడ్డంగి కార్యకలాపాలపై శిక్షణను అందించింది. ఈ శిక్షణ పాఠ్యాంశాల్లో సాంకేతిక నైపుణ్యాలతో పాటు ఉద్యోగ సంసిద్ధత, కమ్యూనికేషన్, కార్యాలయ నైపుణ్యాలు కూడా ఉంటాయి.

ఫెడెక్స్ వైస్ ప్రెసిడెంట్ నితిన్ నవనీత్ తటివాలా మాట్లాడుతూ, యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించడం ద్వారా భారతదేశ ఆర్థిక వృద్ధికి తోడ్పడతామని తెలిపారు. ఇప్పటి వరకు ఈ శిక్షణ ద్వారా దాదాపు 930 మంది యువత ఉద్యోగాలు పొందగా, టెక్నాలజీ, హెల్త్‌కేర్, లాజిస్టిక్స్, రిటైల్, ఇ-కామర్స్ రంగాల్లో ఉద్యోగాలు లభించాయి. నెల జీతాలు ₹13,000 నుంచి ₹30,000 వరకు ఉంటున్నాయి. 60% పైగా మహిళలు ఈ శిక్షణల్లో పాల్గొంటుండగా, చాలామంది తొలిసారి అధికారిక శ్రామిక రంగంలోకి అడుగుపెడుతున్నారు.

ఈ శిక్షణకు సంబంధించిన యువత అభిప్రాయాలూ ఎంతో ప్రేరణాత్మకంగా ఉన్నాయి. "నాకు డిగ్రీ ఉన్నా పరిశ్రమ అనుభవం లేదు, ఈ కోర్సు నాకు స్పష్టత ఇచ్చింది," అన్నారు హర్షిత శెట్టి. ఢిల్లీకి చెందిన అఫ్సానా "ఈ ఉద్యోగం నాకు గౌరవాన్ని ఇచ్చింది" అంటున్నారు. శిక్షణ తర్వాత ఉద్యోగంలో చేరిన అల్లుట్ల కీర్తన మాట్లాడుతూ, "నాకు ఇది తిరిగి జీవితంలో రీ-ఎంట్రీలా అయింది," అన్నారు. ఫెడెక్స్ లక్ష్యం %-% నైపుణ్యం ఉన్న యువతతో దేశ అభివృద్ధిలో భాగస్వామ్యమవడం.

## పాఠశాల వయస్సులో బూస్టర్ టీకాలు అవసరం



భారతదేశం టీకా-నివారించగల వ్యాధులపై పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలంటే, 4%-%6 సంవత్సరాల వయస్సులో ఇచ్చే బూస్టర్ టీకాలు అత్యంత కీలకమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు, పోలియో లాంటి వ్యాధులపై చిన్ననాటి టీకాల వల్ల ఏర్పడే రోగనిరోధకత కాలక్రమేణా తగ్గుతుంది. పిల్లలు పాఠశాలలలో మిగతా పిల్లలతో కలిసిపోతున్న దశలో ఈ రక్షణ మరింత అవసరమవుతుంది. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ప్రకారం మొదటి సంవత్సరంలో మూడు మోతాదులు, రెండవ సంవత్సరంలో బూస్టర్ డోస్ ఇవ్వాల్సి ఉంటుంది. అయితే నాలుగో సంవత్సరానికి వచ్చేసరికి యాంటీబాడీ స్థాయిలు తగ్గిపోతున్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

డాక్టర్ కె శేషగిరి వెల్లడించినట్లుగా, ఈ వయస్సులో బూస్టర్ డోస్ ఇవ్వడం ద్వారా, వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు జాతీయ స్థాయిలో సాధించిన పోలియో-రహిత గుర్తింపును నిలుపుకోవడం సాధ్యమవుతుంది. పొరుగు దేశాలలో పోలియో వ్యాప్తి ఇంకా ఉండటంతో, మళ్లీ వ్యాధులు పునరాగమనం చెందే ప్రమాదాన్ని తగ్గించాలంటే జనాభా మొత్తంలో రోగనిరోధకతను మెరుగుపరచడం అత్యవసరం. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ కూడా బహుళ వ్యాధులపై ఒకే మోతాదుతో రక్షణ కలిగించే కాంబినేషన్ వ్యాక్సిన్లను సిఫార్సు చేస్తోంది.

ఈ బూస్టర్ డోస్ పాఠశాల ప్రారంభానికి ముందు ఇవ్వటం వల్ల, మునుపటి మిస్ అయిన టీకాలను కవర్ చేసే అవకాశం కూడా లభిస్తుంది. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్య పత్రాలను నవీకరించుకోవాలి, పాఠశాలలు కూడా టీకా రికార్డులు పరిశీలించడం ద్వారా అవగాహన పెంచుతున్నాయి. టీకాలు మన ఆరోగ్య ప్రయాణంలో ఒక పునరావృత చర్యగా భావించాలి. ప్రతి తల్లి తండ్రి, పాఠశాల వయస్సులో బూస్టర్ టీకాలు ఇవ్వడంలో ముందడుగు వేయాలి, తద్వారా పిల్లల భద్రతను, దేశ ఆరోగ్య భవిష్యత్తును కలసి కాపాడవచ్చు.

## హైదరాబాద్ నుంచి టాటా ఆర్బిట్రేజ్ ఫండ్‌కు రూ.310 కోట్లు



హైదరాబాద్, జూలై 15: ఇటీవలి మార్కెట్ అస్థిరతల మధ్య తక్కువ రిస్కుతో కూడిన పెట్టుబడి అవకాశాల కోసం వెతుకుతున్న వారికి ఆర్బిట్రేజ్ ఫండ్లు ఆదరణ కలిగి వస్తున్నాయి. క్యాష్ మరియు ఫ్యూచర్స్ మార్కెట్ల మధ్య ధరల వ్యత్యాసాలను లాభంగా మలచుకునే విధానాన్ని అవలంబించే ఈ ఫండ్లు, ముఖ్యంగా నెలవారీ వోలటిలిటీ పెరిగినపుడు మరింత ప్రభావవంతంగా పనిచేస్తున్నాయి.

ఏప్రిల్-జూన్ 2025 మధ్యకాలంలో టాటా ఆర్బిట్రేజ్ ఫండ్‌కు రూ. 5,217 కోట్ల ఇన్‌ఫ్లో లభించగా, అందులో హైదరాబాద్ నుండి మాత్రమే రూ. 310 కోట్లు వచ్చాయి. జూన్ 30 నాటికి ఈ ఫండ్ నిర్వహిస్తున్న మొత్తమైన ఆస్తులు రూ. 14,274 కోట్లుగా నమోదయ్యాయి. ఇండియా మ్యూచువల్ ఫండ్ల సంఘం విడుదల చేసిన సమాచారం ప్రకారం, ఇదే కాలంలో మొత్తం రూ. 43,077 కోట్ల ఆర్బిట్రేజ్ ఫండ్లలోకి వచ్చాయి.

ఈ ట్రెండ్‌ను గురించి టాటా అసెట్ మేనేజ్‌మెంట్ ఫండ్ మేనేజర్ శైలేష్ జైన్ మాట్లాడుతూ, "ఇప్పుడు ఆర్బిట్రేజ్ ఫండ్లు మిత రిస్కుతో స్థిరమైన రాబడులు అందించే సామర్థ్యం కలిగి ఉన్నాయి. రోల్ స్ప్రెడ్‌లు పెరగడం, వాలటిలిటీ అధికంగా ఉండటం ఇవన్నీ ఈ ఫండ్లకు అనుకూలంగా ఉన్నాయి. ఇది ట్రెడిషనల్ డెట్ ఇన్‌స్ట్రుమెంట్లతో పోలిస్తే మంచి ప్రత్యామ్నాయాన్ని ఇస్తుంది, ముఖ్యంగా పన్ను ప్రయోజనాల పరంగా కూడా," అన్నారు.

రిజర్వ్ బ్యాంక్ ఇటీవల తీసుకున్న రేటు తగ్గింపు చర్యలు (రిపో రేటును 50 బేసిస్ పాయింట్లు, క్యాష్ రిజర్వ్ రేషియోను 100 బేసిస్ పాయింట్లు తగ్గించడం) ఈ ఫండ్ల ఆకర్షణను మరింత పెంచాయి. అలాగే, పాజిటివ్ మాన్సూన్ ప్రొజెక్షన్, కార్పొరేట్ ఫలితాలు, ఇండో-అమెరికా వాణిజ్య ఒప్పందం నిరీక్షణ వంటి అంశాలు మార్కెట్ వాతావరణాన్ని మారుస్తున్నాయి.

ఆర్బిట్రేజ్ ఫండ్లు ఈ స్థితిలో స్థిరమైన, పన్ను ప్రయోజనాలతో కూడిన, తక్కువ రిస్కుతో కూడిన పెట్టుబడిగా నిలుస్తున్నాయి.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్: 7.2 లక్షల యువతకు శిక్షణ



ముంబయి, 14 జులై 2025: ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తమ సిఎస్ఆర్ కార్యక్రమం 'పరివర్తన్' ద్వారా ఇప్పటివరకు 7.2 లక్షల మందికి పైగా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడాన్ని గర్వంగా ప్రకటించింది. బ్యాంక్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 70కు పైగా నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేస్తోంది. ఇందులో ఐటీ/ఐటీఈఎస్, ఆరోగ్యం, వ్యవసాయం, రిటైల్, తయారీ వంటి రంగాలలో ఉపాధి కోసం శిక్షణ ఇవ్వబడుతుంది. ఎన్.ఎస్.క్యూ.ఎఫ్. ఆధారిత కోర్సులు, సర్టిఫికేషన్, 60%-%70 శాతం ప్లేస్‌మెంట్‌తో ఈ కార్యక్రమాలు యువత భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయి.

పరివర్తన్ దృష్టి రెండు ప్రధాన లక్ష్యాలపై ఉంది: ఉపాధి కల్పన కోసం నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ ప్రాంతాలలో వ్యవస్థాపకత ఆధారంగా జీవనోపాధి పెంపు. బ్యాంక్ జైపూర్‌లో స్కిల్స్ అకాడమీని ప్రారంభించి, రాబోయే ఏడాదిలో 2 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. వ్యవసాయానికి సంబంధించిన మేకల పెంపకం, తేనెటీగల పెంపకం, వర్మీ కంపోస్టింగ్ వంటి నైపుణ్యాలు కూడా ఇందులో భాగంగా ఉన్నాయి. 18 రాష్ట్రాల పట్టణ, గ్రామీణ ప్రాంతాల యువతతో పాటు, 4,300 మందికి పైగా దివ్యాంగులకూ శిక్షణ ఇవ్వడం ద్వారా బ్యాంక్ సమ్మిళిత అభివృద్ధికి కృషి చేస్తోంది. యువత ఆవిష్కరణలకు ప్రోత్సాహంగా పిచ్ ఈవెంట్‌లు కూడా నిర్వహిస్తోంది.

## ఇండిగో-కోటక్ క్రెడిట్ కార్డ్స్ తిరిగి లాంచ్



కోటక్ మహీంద్రా బ్యాంక్ మరియు ఇండిగో కలిసి తమ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను ఇండిగో బ్లూచిప్ లాయల్టీ ప్రోగ్రామ్తో మళ్లీ ప్రవేశపెట్టాయి. రెండు వేరువేరు కార్డులుఇండిగో కోటక్ క్రెడిట్ కార్డ్ మరియు ఇండిగో కోటక్ ప్రీమియం క్రెడిట్ కార్డ్ప్రయాణాన్ని ప్రోత్సహించే విధంగా రూపొందించబడ్డాయి. ఇవి రోజువారీ ఖర్చులపై బ్లూచిప్‌లు రూపంలో ప్రయోజనాలను అందిస్తాయి, వీటిని విమాన టిక్కెట్లు వంటి ప్రయాణ బహుమతులుగా మార్చుకోవచ్చు.

ప్రముఖ ప్రయోజనాలలో 6ఇ ఛానెల్‌లపై ₹100 ఖర్చుకు గరిష్ఠంగా 21 బ్లూచిప్‌లు, భోజనం మరియు వినోదంపై అదనపు రివార్డులు, వార్షిక బోనస్ బ్లూచిప్‌లు ఉన్నాయి. కోటక్ మరియు ఇండిగో నేతలు ఈ భాగస్వామ్యం ద్వారా కస్టమర్లకు అధిక ప్రయోజనాలను అందించాలనే ఉద్దేశంతో ఈ క్రెడిట్ కార్డులను తిరిగి ప్రవేశపెట్టామని చెప్పారు.ఇండిగో కోటక్ క్రెడిట్ కార్డ్ మధ్య తరగతి వినియోగదారుల కోసం సరళమైన ప్రయాణ ప్రయోజనాలతో రూపొందించబడింది. ఈ కార్డ్ ద్వారా వినియోగదారులు సంవత్సరానికి ₹6 లక్షల ఖర్చుతో 30,000 బ్లూచిప్‌లు సంపాదించవచ్చు. భోజనం, వినోదంపై అదనంగా బ్లూచిప్‌లు లభించడంతో పాటు, వార్షికోత్సవ బోనస్‌లు మరియు మైలురాళ్ల బోనస్‌లు కూడా అందించబడతాయి.

దీన్ని వినియోగదారులు కోటక్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా సులభంగా యాక్టివేట్ చేసుకోవచ్చు.

## వోక్స్‌వ్యాగన్ మాన్సూన్ క్యాంప్ ప్రారంభం



వోక్స్‌వ్యాగన్ ఇండియా మళ్లీ తన భద్రత-ప్రథమ దృక్పథాన్ని సుస్థిరం చేస్తూ 2025 మాన్సూన్ సర్వీస్ క్యాంప్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా వర్షాకాలంలో కస్టమర్లు ఆత్మవిశ్వాసంతో ప్రయాణించేందుకు ప్రత్యేక సేవలు, డిస్కౌంట్లు అందిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అధికారిక సర్వీస్ కేంద్రాల్లో ఈ క్యాంప్ అందుబాటులో ఉంటుంది.

ఈ క్యాంప్‌లో భాగంగా, కస్టమర్లకు బ్రేకులు, టైర్లు, వైపర్లు, లైటింగ్ వంటి కీలక భాగాలపై 40-పాయింట్ల ఉచిత వాహన తనిఖీ, అలాగే సర్వీస్ వ్యాల్యూ ప్యాకేజులపై ప్రత్యేక డిస్కౌంట్లు లభిస్తాయి. వాస్తవమైన విడి భాగాలు, నిపుణులైన సాంకేతిక నిపుణుల సేవలతో వినియోగదారులకు సురక్షితమైన మరియు విశ్వసనీయమైన అనుభవం అందించాలన్నదే వోక్స్‌వ్యాగన్ లక్ష్యం.

### ఇండియన్ రేసింగ్ లీగ్ 2025 చారిత్రాత్మక డ్రాఫ్ట్‌తో ప్రారంభమైంది




ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ 2025 ముంబైలో సంచలనాత్మక డ్రైవర్ డ్రాఫ్ట్‌తో సజీవంగా ప్రారంభమైందిభారతీయ మోటార్‌స్పోర్ట్ చరిత్రలో ఇది మొదటిది. తాజ్ ల్యాండ్స్ ఎండ్‌లో జరిగిన ఈ ఈవెంట్, అంతర్జాతీయ ఛాంపియన్‌లు, దేశీయ ప్రతిభ మరియు మహిళా రేసర్‌లను కలిపి ఆరు ఫ్రాంచైజీలలో 24 మంది డ్రైవర్లను ఆవిష్కరించింది. డ్రాఫ్ట్ నిర్మాణాత్మకమైన, సమగ్రమైన జట్టు-నిర్మాణ నమూనాను పరిచయం చేసింది, ఇది భారతదేశంలో రేసింగ్ కోసం కొత్త శకాన్ని సూచిస్తుంది.

ప్రతి జట్టు వైవిధ్యం మరియు పోటీ సమతుల్యతను నిర్ధారిస్తూ నలుగురు డ్రైవర్లను ఎంపిక చేసింది. ప్రముఖ ఎంపికలలో మాజీ %ఖీ%1 టెస్ట్ డ్రైవర్ నీల్ జాని (బెంగళూరు), రెండుసార్లు ఐఆర్ఎల్ ఛాంపియన్ రౌల్ హైమాన్ (గోవా), మరియు రుహాన్ అల్వా మరియు సాయి సంజయ్ వంటి వాగ్దాన భారతీయులు ఉన్నారు. అర్జున్ కపూర్, నాగ చైతన్య మరియు సౌరవ్ గంగూలీ వంటి ప్రముఖ యజమానులు ఫ్రాంచైజీలకు మద్దతు ఇస్తున్నందున, ఐఆర్ఎల్ 2025 సీజన్ ఆగస్టులో భారతీయ నగరాలు మరియు సర్క్యూట్‌లలో ప్రారంభమైనప్పుడు అధిక-ఆక్టేన్ రేసింగ్‌కు హామీ ఇస్తుంది.

### యమహా ఎఫ్ జెడ్-ఎక్స్ హైబ్రిడ్ బైక్ కొత్తగా విడుదల



చెన్నై, జూలై 2025: యమహా మోటార్ ఇండియా 2025 కొత్త ఎఫ్ జెడ్-ఎక్స్ మోడల్‌ను హైబ్రిడ్ ఇంజిన్ టెక్నాలజీతో, కలర్ మీటర్ మరియు గూగుల్ మ్యాప్స్ ఆధారిత టర్న్-బై-టర్న్ నావిగేషన్‌తో ఆవిష్కరించింది. మెట్టే టైటాన్ రంగులో అందుబాటులో ఉన్న ఈ హైబ్రిడ్ బైక్ ధర రూ. 1,49,990 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ). 2025 ఎఫ్జెడ్-ఎక్స్‌కి సమాధానంగా విడుదల చేసిన ఈ హైబ్రిడ్ వెర్షన్ ఇప్పుడు నూతన ఆవిష్కరణలతో ఆకట్టుకుంటోంది.

ఈ బైక్‌లోని హైబ్రిడ్ ఇంజిన్‌లో స్మార్ట్ మోటార్ జనరేటర్ , స్టాప్ అండ్ స్టార్ట్ సిస్టమ్ ఉన్నాయి. ఇవి మైలేజ్ మెరుగుపరచడంతో పాటు, ట్రాఫిక్‌లో నిశ్శబ్దంగా స్టార్ట్ మరియు క్లచ్‌తో వెంటనే రీస్టార్ట్ అయ్యే విధంగా పనిచేస్తాయి. 4.2 అంగుళాల కలర్ మీటర్ ద్వారా వై-కనెక్ట్ యాప్ ద్వారా స్మార్ట్‌ఫోన్‌కు కనెక్ట్ అవుతుంది. ఇందులో టర్న్-బై-టర్న్ నావిగేషన్ ద్వారా నిజ సమయంలో మార్గదర్శనం, రోడ్డు పేర్లు, గమ్యస్థాన సూచనలు లభిస్తాయి.

ఫీచర్లలో భాగంగా ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్ , సింగిల్ ఛానెల్ , టెలిస్కోపిక్ ఫ్రంట్ సస్పెన్షన్, 7-స్టెప్ అడ్జస్టబుల్ రియర్ మోనోక్రాస్ సస్పెన్షన్, పట్టు కలిగిన టక్-అండ్-రోల్ సీటింగ్ ఉన్నాయి. 149సీసీ ఎయిర్-కూల్డ్ ఇంజిన్ 12.4 పవర్, 13.3 టార్క్‌ను ఇస్తుంది. యమహా తన వినియోగదారులకు ప్రీమియం, స్మార్ట్, మరియు ఫ్యూచరిస్టిక్ రైడింగ్ అనుభవం అందించేందుకు ఈ కొత్త మోడల్ ద్వారా మరో అడుగు వేసింది.

### సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్




పర్యావరణహిత స్పెషాలిటీ పేపర్ల తయారీ, మార్కెటింగ్ కార్యకలాపాలు నిర్వహించే సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. దీని ప్రకారం రూ. 300 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, సెల్లింగ్ షేర్‌హోల్డర్లు 3,22,00,000 వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనున్నారు. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 5గా ఉంటుంది.

ఐపీవో ద్వారా సమీకరించిన నిధుల్లో రూ. 177.507 కోట్లను 14 మెగావాట్ల వేస్ట్-టు-ఎనర్జీ క్యాప్టివ్ పవర్ ప్లాంట్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంటు ఏర్పాటుకు, రూ. 34.639 కోట్ల మొత్తాన్ని ప్రస్తుత తయారీ ప్లాంటులో రీవైండర్, షీటర్ సామర్థ్యాలను మెరుగుపర్చుకునేందుకు, ఇన్-హౌస్ వేర్‌హౌసులను నిర్మించేందుకు, రూ. 72 కోట్లను నిర్దిష్ట రుణాలను తీర్చివేసేందుకు, మిగతా మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది.

రిటైల్, కార్పొరేట్, విద్య, ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమయ్యే రైటింగ్, ప్రింటింగ్ పేపర్, క్రాఫ్ట్ పేపర్, కప్‌స్టాక్ పేపర్ మొదలైన ఉత్పత్తులను సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ సంస్థ అందిస్తోంది.

పాంటోమత్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజరుగా వ్యవహరిస్తోంది.

### హిందూస్తాన్ కోకా-కోలా బెవరేజెస్‌కు కొత్త సీఈఓ



Coca-Cola Hindustan Coca-Cola Beverages

బెంగళూరు, జూలై 15, 2025 %-% హిందూస్తాన్ కోకా-కోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్‌సిసిబి) కు కొత్త సీఈఓగా హేమంత్ రూపాణిని నియమించనున్నట్లు కోకా-కోలా కంపెనీ ప్రకటించింది. సెప్టెంబర్ 8 నుంచి ఆయన ఈ పదవిలో బాధ్యతలు స్వీకరించనున్నారు. మల్టినేషనల్ కంపెనీలలో విస్తృత అనుభవం కలిగిన హేమంత్ ప్రస్తుతం మాండలీజ్ ఇంటర్నేషనల్ దక్షిణాసియా యూనిట్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు.

ఇందోనేసియా, ఫిలిప్పీన్స్, మలేసియా, వియత్నాం, థాయిలాండ్ దేశాలలో ఆయన వ్యాపార విస్తరణకు కీలకంగా వ్యవహరించారు. భారతీయుడైన హేమంత్ 2016లో మాండలీజ్‌కు చేరకముందు పెప్సీకో, ఇన్ఫోసిస్, బ్రిటానియా, వొడాఫోన్ తదితర సంస్థలలో కీలక పదవుల్లో పనిచేశారు. డిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ చేసిన ఆయన, దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో గణనీయమైన విజయాలను సాధించారు. హెచ్‌సిసిబి తల్లిసంస్థ హిందూస్తాన్ కోకా-కోలా హోల్డింగ్స్‌లో 40% వాటా ఇటీవల జూబిలెంట్ భార్తియా గ్రూప్ తీసుకున్న నేపథ్యంలో ఈ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. హేమంత్ రూపాణి స్థానంలో ప్రస్తుత సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగెస్ కోకా-కోలా వ్యవస్థలో కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు. హెచ్‌సీసీబీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లకు హేమంత్ నేరుగా నివేదిస్తారు.




## చివరి క్షణంలో నిమిష ప్రియ ఉరిశిక్ష వాయిదా! -

**ఫలిస్తున్న విదేశాంగ శాఖ యత్నాలు**

న్యూఢిల్లీ : మరికొన్ని గంటల్లో ఉరికంబం ఎక్కాల్సిన కేరళ నర్స్ నిమిష ప్రియకు ఊరట లభించింది. బుధవారం(జులై 16) అమలు కావాల్సిన ఆమె ఉరిశిక్షను యెమెన్ ప్రభుత్వం వాయిదా వేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ఓ ప్రకటన చేసింది. యెమెన్ జైలు అధికారులతోపాటు ప్రాసిక్యూషన్ కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.
'ఈ కేసులో బాధితురాలికి సాయం చేసేందుకు భారత్ ప్రభుత్వం మొదటి నుంచి తనవంతు ప్రయత్నాలు చేస్తోంది. నిమిష, బాధిత కుటుంబాల మధ్య పరస్పర అంగీకరానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా మరింత సమయం ఇవ్వాలని కోరాం. ఈ విషయంలో స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం జరిపిన సంప్రదింపులు ఫలించాయి. మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారు' అని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి.
ఇక ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరుపుతున్నారు. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6కోట్ల) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధంగా ఉంది. ఇందుకు వారు అంగీకరిస్తే నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది.

అసలేమిటీ కేసు

కేరళ పాలక్కాడ్ జిల్లాకు చెందిన నిమిష నర్సు కోర్సు పూర్తి చేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. 2011లో థామస్ను వివాహం చేసుకున్న ఆమె అక్కడే ఓ క్లినిక్ తెరవాలనుకొన్నారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక తలాల్ అదిబ్ మెహది అనే వ్యక్తిని నిమిష, థామస్ జంట తమ వ్యాపార భాగస్వామిగా చేసుకొన్నారు. వారు అల్అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్ను ప్రారంభించారు.

# రష్యా ఇంధనం కొంటే 500శాతం టారిఫ్

**● భారత్, చైనాకు అమెరికా స్ట్రాంగ్ వార్నింగ్**

వాషింగ్టన్ : రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ సహా ఇతరదేశాలకు షాక్ ఇచ్చేందుకు అగ్రరాజ్యం అమెరికా సిద్ధమవుతోంది. రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారత్ సహా ఇతర దేశాలపై 500 శాతం టారిఫ్లు విధిస్తామని హెచ్చరించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ 50 రోజుల్లో ఉక్రెయిన్తో యుద్ధాన్ని ముగించడంలో విఫలమైతే మాస్కోపై 100 శాతం సెకండరీ టారిఫ్లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తర్వాత యూఎస్ సెనేటర్లు లిండ్సే గ్రాహం, రిటర్డ్ బ్లూమెంటర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

**'ఆ దేశాలపై భారీ ఆంక్షలు తప్పవు'** : రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారత్ సహా ఇతర దేశాలపై కూడా భారీ ఆర్థిక ఆంక్షలు విధిస్తామని లిండ్సే గ్రాహం, రిటర్డ్ బ్లూమెంటర్ హెచ్చరించారు. అలాగే రష్యాపై 100 శాతం సెకండరీ టారిఫ్లు విధిస్తామన్న ట్రంప్ నిర్ణయాన్ని స్వాగతించారు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ, దీన్ని కీలకమైన ముందడుగుగా అభివర్ణించారు. ఈ క్రమంలో యూఎస్ సెనేటర్లు లిండ్సే గ్రాహం, రిటర్డ్ బ్లూమెంటర్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

**మా లక్ష్యం అదే : యూఎస్ సెనేటర్లు** : "చైనా, భారత్, బ్రెజిల్, ఇతర దేశాలు రష్యా నుంచి చౌకగా చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్నాయి. ఈ దేశాలు రష్యా యుద్ధ పరిస్థితులను ఆసరాగా చేసుకుంటున్నాయి. రష్యాకు సహాయం చేసే దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించాలి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి అంతిమ అవకాశం చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలపై సుంకాలు విధించడమే. రాబోయే 50 రోజుల్లో శాంతి ఒప్పందం కుదరకపోతే రష్యన్ చమురు, గ్యాస్ను కొనుగోలు చేసే దేశాలపై 100 శాతం ద్వితీయ సుంకాలను అమలు చేయాలనే అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాన్ని గౌరవిస్తున్నాం. వీటి లక్ష్యం పుతిన్ శాంతి ఒప్పందానికి వచ్చేలా చేయడమే. రష్యా నుంచి చమురు, గ్యాస్ ను కొనుగోలు చేసి ఉక్రెయిన్కు సహాయం చేయని దేశాలపై 500 శాతం వరకు సుంకాలను అమలు చేసే మా ద్వైపాక్షిక రష్యా ఆంక్షల చట్టంపై వైట్హౌస్తో కలిసి పనిచేస్తాం" అని గ్రాహం, బ్లూమెంటల్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

**రష్యాపై ఆంక్షలకు బిల్లు** : దక్షిణ కరోలినా రిపబ్లికన్ సెనేటర్ గ్రాహం, డెమోక్రటిక్ సెనేటర్ బ్లూమెంటల్ ఈ ఏడాది ప్రారంభంలో కాంగ్రెస్లో ప్రవేశపెట్టిన ద్వైపాక్షిక బిల్లుపై 85 సహ స్పాన్సర్లకు నాయకత్వం వహించారు. ఈ బిల్లును మాస్కోపై ఆంక్షలను అమలు చేసేందుకు రూపొందించారు. "భారత్, చైనా, బ్రెజిల్, ఇతర దేశాలను పుతిన్ యుద్ధతంత్రానికి ఆజ్యం పోయకుండా నిరోధించడానికి సెనేటర్ గ్రాహం, నేను రష్యా ఆంక్షల బిల్లు కోసం ఒత్తిడి చేస్తూనే ఉంటాం" అని రిచర్డ్ బ్లూమెంటల్ తన సోషల్ మీడియా హ్యాండిల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

**రష్యాపై చాలా అసంతృప్తిగా ఉన్నా : డొనాల్డ్ ట్రంప్**

నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుత్తెతో సమావేశం అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రష్యా వైఖరి పట్ల చాలా అసంతృప్తిగా ఉన్నానన్నారు. 50 రోజుల్లో శాంతి ఒప్పందం కుదరకపోతే రష్యాపై 100 శాతం సెకండరీ టారిఫ్లను విధిస్తామని హెచ్చరించారు. రష్యా వైఖరి పట్ల తాము చాలా అసంతృప్తిగా ఉన్నామని తెలియజేయడానికే నాటో చీఫ్తో భేటీ అయ్యానని తెలిపారు.



**సుంకాలపై జైశంకర్ ఏమన్నారంటే?** : రష్యాపై ఆంక్షలు విధించే అమెరికా బిల్లు గురించి ఇటీవలే భారత విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందించారు. రష్యాపై బిల్లుకు సంబంధించి భారత రాయబార కార్యాలయం సెనేటర్ గ్రాహంతో సంప్రదింపులు జరిపిందన్నారు. ఇంధనం, భద్రతపై భారత్ తమ ఆందోళనలు, ఆసక్తులను గ్రాహంకు వివరించిందని పేర్కొన్నారు. "సెనేటర్ లిండ్సే గ్రాహం రూపొందించిన బిల్లు భారత ప్రయోజనాలను ఏమైనా ప్రభావితం చేస్తుందా? అని తెలుసుకుంటున్నాం. అందుకే మేము సెనేటర్ లిండ్సే గ్రాహంతో సంప్రదింపులు జరుపుతున్నాం. అమెరికాలోని భారత రాయబారి ఆయనతో చర్చలు జరిపారు. ఇంధనం, భద్రతపై భారత్ ఆందోళనలు, ఆసక్తులను ఆయనకు తెలియజేశాం" అని జైశంకర్ తెలిపారు.

## ఆధార్ డియాక్టివ్ పై .. యూఐడీఏఐ కీలక సూచన




న్యూఢిల్లీ : భారతీయులకు యూఐడీఏఐ కీలక సూచన చేసింది. పిల్లలకు ఏడేళ్ల వయసొచ్చినా ఆధార్ బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయని తల్లిదండ్రులు వీలైనంత త్వరగా ఈ అప్డేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేసింది ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తాజా ప్రకటన ప్రకారం, తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లల బయోమెట్రిక్ వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలి. పిల్లల తాజా ఫొటోతో పాటు పేరు, వయసు, పుట్టిన తేదీ, అడ్రస్ వివరాలను తగిన ధ్రువీకరణ పత్రాలతో సమర్పించాలి. అయితే, ఐదు ఏళ్ల లోపు వయసున్న పిల్లల చేతి వేలి ముద్రలు, ఐరిస్ వివరాలను యూఐడీఏఐ సేకరించదు. చిన్నారుల్లో ఇవి పూర్తి స్థాయిలో రూపుదిద్దుకోకపోవడమే ఇందుకు కారణం. కేవలం పేరు, పుట్టిన తేదీ, అడ్రస్ తదితరాలతోనే ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డు జారీ చేస్తారు. ఇక ఐదేళ్ల దాటిన తరువాత తొలిసారిగా పిల్లల ఫింగర్ ప్రింట్స్, ఐరిస్ వివరాలను తీసుకుంటారు. దీన్ని ఫస్ట్ మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ (ఎమ్బీయూ) అని అంటారు. ఇక ఐదు నుంచి ఏడేళ్ల లోపు ఉన్న చిన్నారుల ఎమ్బీయూ పూర్తిగా ఉచితం. ఏడేళ్లు దాటితే మాత్రం బయోమెట్రిక్ అప్డేషన్ కోసం రూ.100 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఆధార్ నిబంధనల ప్రకారం, పిల్లలకు ఏడేళ్ల వయసొచ్చినా ఎమ్బీయూ పూర్తికాకపోతే వారి కార్డు డీయాక్టివేట్ అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ఎమ్బీయూ పూర్తికానీ పిల్లల తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తూ యూఐడీఏఐ మెసేజీలు పంపించడం కూడా ప్రారంభించింది. స్కూల్ అడ్మిషన్లు మొదలు ఎంట్రన్స్ పరీక్షల రిజిస్ట్రేషన్ వరకూ పిల్లలు ఎన్నో సేవలు పొందేందుకు ప్రస్తుతం ఆధార్ అవసరం. ఈ ప్రక్రియల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు ఆధార్ వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తోంది.



# భూమిపై దిగిన భారతీయ వ్యోమగామి

**● 20 రోజుల అంతరిక్ష యాత్రను విజయవంతం ● శుభాంశు శుక్లా రాకకు 22 గంటల సమయం**
**● ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు ● శుభాన్షు శుక్లా కుటుంబం సంబరాలు**

న్యూఢిల్లీః భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా ఆగస్టు 17న భారత్ కు తిరిగి రానున్నారు. శుభాన్షు శుక్లా తన ఇతర సహచరులతో కలిసి జూలై 15 మంగళవారం అమెరికాలోని కాలిఫోర్నియాలోని శాన్ డియాగో తీరంలోని పసిఫిక్ మహాసముద్రంలో భూమిపై దిగారు. స్పేస్ఎక్స్ కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో భారత్ కు చెందిన శుభాంశు శుక్లా అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలాండ్ కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నివ్స్కీ, హంగేరీకి చెందిన టిబోర్ కాపులతో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో ఆక్సియోమ్ మిషన్ 4ను విజయవంతంగా పూర్తి చేసి భూమికి తిరిగి వచ్చారు. 20 రోజుల అంతరిక్ష యాత్ర అనంతరం నలుగురు వ్యోమగాములు భూవాతావరణంలోకి ప్రవేశించి జూలై 15న పసిఫిక్ మహాసముద్రంలో దిగారు.
డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ లోని శుభాంశు శుక్లా, అతని తోటి సిబ్బంది అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భూమికి తిరిగి రావడానికి 22 గంటలకు పైగా సమయం పట్టింది. శుభాంశు శుక్లా, ఇతరులు స్పేస్ ఎక్స్ క్యాప్సూల్ భూమి వైపు దిగడానికి ముందు దాని డీ-ఆర్బిట్ బర్న్ ను నిర్వహించారు. వారి స్ప్లాష్ డౌన్ కు ముందు డ్రోగ్, ప్రధాన పారాచూట్ లను మోహరించారు. డ్రాగన్ వ్యోమనౌక నెమ్మదిగా పారాచూట్ ద్వారా పసిఫిక్ మహాసముద్రంలో దిగింది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:02 గంటలకు క్యాప్సూల్ కింద పడింది. 'గొప్ప రైడ్ చేసినందుకు ధన్యవాదాలు. ... తిరిగి రావడం సంతోషంగా ఉంది' అని ఆక్సియోమ్ ఉద్యోగి, నాసా మాజీ వ్యోమగామి కమాండర్ పెగ్గీ విట్సన్ అన్నారు.
జూన్ 25న కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి వారు అంతరిక్షంలోకి వెళ్లారు. అక్కడ 20 రోజుల పాటు 60 శాస్త్రీయ ప్రయోగాలు చేశారు. శుభాన్షు శుక్లా భూమిపై దిగిన తరువాత ప్రధాని నరేంద్ర మోదీ "భారత వ్యోమగామి తన అంకితభావం, ధైర్యం మరియు మార్గదర్శక స్ఫూర్తితో బిలియన్ కలలకు స్ఫూర్తినిచ్చారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల బస తర్వాత వ్యోమగామి భూమికి తిరిగి వచ్చారు" అని ఎక్స్ లో పోస్ట్ చేశారు. "అంతరిక్షం నుంచి తన చారిత్రాత్మక మిషన్ ముగించి భూమికి తిరిగి వస్తున్న గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాకు స్వాగతం పలకడంలో నేను దేశప్రజలతో చేరుతున్నాను" అని ప్రధాని మోదీ అన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన తొలి భారతీయుడు శుభాన్షు శుక్లా అని కొనియాడారు.
భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతర్జాతీయ అంతరిక్షం నుంచి ఇతర సహచరులతో కలిసి భూమికి తిరిగి వచ్చినందుకు ఆయన కుటుంబం సంబరాలు చేసుకుంది. శుభాంశు తిరిగి రావడం ఆయన కుటుంబ సభ్యులకు భావోద్వేగభరితమైన క్షణం, వారు కేక్ కట్ చేసి ఈ సందర్భాన్ని జరుపుకున్నారు. వ్యోమగామి శుభాన్షు శుక్లా తదితరులు ఉన్న స్పేస్ ఎక్స్ డ్రాగన్ వ్యోమనౌక 2025 జూలై 15 మంగళవారం భూమికి తిరిగి వచ్చింది. ఇది 39 సంవత్సరాల భారత వైమానిక దళ అధికారి మరియు టెస్ట్ పైలట్ శుభాన్షు శుక్లా మొదటి అంతరిక్ష యాత్ర. దీనిని ఇస్రో, నాసా సహకారంతో ఆక్సియోమ్ -4 మిషన్ ద్వారా పూర్తి చేశారు.

# రష్యాపై దాడులు పెంచండి

**సేనలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిలుపు**



వాషింగ్టన్ : రష్యాపై మరింత లోతుగా దాడి చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ ప్రెసిడెంట్ జెలెన్ స్కీ ని కోరినట్టు తెలుస్తోంది. అమెరికా దీర్ఘశ్రేణి ఆయుధాలను అందిస్తే రష్యా రాజధాని మాస్కో, సెయింట్ పీటర్స్బర్గ్పై ఉక్రెయిన్ దాడి చేయగలదా అని అడిగినట్టు సమాచారం. జూలై 4న ఇద్దరు నాయకుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణ సందర్భంగా ట్రంప్ ఈ వాదన చేసినట్టు ఫైనాన్షియల్ టైమ్స్ తెలిపింది. ట్రంప్ ప్రశ్నకు జెలెన్ స్కీ స్పందిస్తూ మీరు ఆయుధాలు అందిస్తే తప్పకుండా దాడి చేయగలమని చెప్పినట్టు పేర్కొంది. పుతిన్తో ట్రంప్ మాట్లాడిన మరుసటి రోజే ఇద్దరి నాయకుల మధ్య రెచ్చగొట్టు సంభాషణ జరిగినట్టు వెల్లడించింది. అయితే మాస్కోపై దాడి చేయడానికి ఉపయోగించే దీర్ఘ-శ్రేణి ఆయుధాలను అమెరికా ఉక్రెయిన్కు ఇస్తుందా లేదా అనేది ప్రస్తుతానికి స్పష్టంగా తెలియరాలేదు. పుతిన్ తీరుపై ఇటీవల ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా నివేదిక సంచలనంగా మారింది. కాగా, ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపుతానని తెలిపారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్కు సైనిక సహాయాన్ని తగ్గించాడు. పుతిన్ తోనూ దౌత్య ప్రయత్నాలు చేశారు. కానీ అవి ఫలించలేదు. దీంతో ట్రంప్ నిరాశలో ఉన్నాడని ఈ నేపథ్యంలోనే దాడులను ప్రోత్సహిస్తున్నారని పలువురు భావిస్తున్నారు.

# ఇష్టానుసారం పోస్టులు పెడతారా?

**● వీటి కట్టడికి ఏదో ఒకటి చేయాల్సిందే.. ● సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులపై సుప్రీం**
**● తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న ధర్మాసనం**



న్యూఢిల్లీ : సోషల్ మీడియాలో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని మండిపడింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కార్టూనిస్టు హేమంత్ మాలవీయ వేసిన పిటిషన్పై విచారణ సమయంలో సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దని హెచ్చరిస్తూ.. కార్టూనిస్టు హేమంత్ మాలవీయకు అరెస్టు నుంచి సుప్రీం కోర్టు రక్షణ కల్పించింది. అయితే ఇదే విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులను షేర్ చేస్తే.. చట్టంప్రకారం అతడిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉందని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది.
ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై న్యాయవాది, ఆర్ఎస్ఎస్ కార్యకర్త వినయ్ జోషి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. మాలవీయ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విషయాలను అప్లోడ్ చేయడం ద్వారా హిందువుల మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ.. హేమంత్ మాలవీయ మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానం దానిని తోసిపుచ్చడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు.

## ప్రణాళిక ప్రకారమే పహల్గామ్ దాడి

**చైనా టూర్ లో జైశంకర్ ప్రస్తావన**




బీజింగ్ః భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ చైనాలో పర్యటిస్తున్నారు. షాంఘై సహకార సంస్థ సమావేశంలో పాల్గొనడానికి రెండు రోజుల పర్యటన నిమిత్తం జైశంకర్ సోమవారం చైనాకు వెళ్లారు. జూన్ 2020లో గల్వాన్ లోయ ఘర్షణల తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్నాయి. మళ్లీ ఇన్నాళ్లకు సర్దుకున్నాయి. ఇక పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు జీ జిన్పింగ్తో ఎస్ జైశంకర్ సమావేశం అయ్యారు. ఇక చైనాతో ఘర్షణ తర్వాత జైశంకర్ చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఇదిలా ఉంటే షాంఘై సహకార సంస్థ సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడి అంశాన్ని లేవనెత్తారు. ఈ సందర్భంగా మూడు చెడు ఉద్దేశాలను గుర్తుచేశారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదం ఈ మూడు తరుచుగా కలిసి జరుగుతాయన్నారు. ఏప్రిల్ 22న భారత్లో పహల్గామ్ ఉగ్ర దాడిని ప్రపంచమంతా చూసిందని గుర్తుచేశారు. జమ్మూకాశ్మీర్లో పర్యాటక రంగాన్ని, ఆర్థిక వ్యవస్థను దెబ్బకొట్టాలని, మత విభజన కోసం ఉద్దేశపూర్వకంగా ఈ దాడి జరిగిందని పేర్కొన్నారు. యూఎన్ భద్రతా మండలి ఈ దాడిని తీవ్రంగా ఖండించిందని పేర్కొన్నారు. ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టినట్లు తెలిపారు. పహల్గామ్ ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారని.. దీనికి ప్రతీకారంగా లష్కరే తోయిబా , జైషే మొహమ్మద్ , హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఇతర ఉగ్రవాద సంస్థలను నాశనం చేయడానికి భారతదేశం ఆపరేషన్ సిందూర్ చేపట్టాల్సి వచ్చిందని వెల్లడించారు.
ఈ సందర్భంగా ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. రెండు దేశాల మధ్య ఇటీవల జరిగిన పరిణామాలపై జిన్ పింగ్కు వివరించారు. 'నేను బీజింగ్లో షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్సీవో) విదేశాంగ మంత్రులతో పాటు అధ్యక్షుడు జిన్పింగ్ను కలిశాను. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ తరపున ఆయనకు నా శుభాకాంక్షలు తెలియజేశా. భారత్, చైనాల మధ్య సంబంధాలలో సాధించిన పురోగతి గురించి ఆయనకు తెలియజేశాను' అని జైశంకర్ ఎక్స్లో పోస్ట్ చేశారు.
కాగా, ఎస్సీవో విదేశాంగమంత్రుల సదస్సులో పాల్గొనేందుకు జైశంకర్ చైనా వెళ్లిన విషయం తెలిసిందే. అంతకుముందు ఆయన చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్, విదేశాంగ మంత్రి వాంగ్ యీలతోనూ సమావేశమయ్యారు. ఇరు దేశాల సంబంధాలపై సమీక్షించారు. సరిహద్దు సమస్యలపై శ్రద్ధ వహించాలని, ప్రజల మధ్య సంబంధాలను సాధారణీకరించాలని, వాణిజ్యంలో అడ్డంకులను తొలగించడానికి కృషి చేయాలని జైశంకర్ ఈ సందర్భంగా సూచించారు.
ఈ సమావేశంలో ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి, రష్యన్ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్లను కూడా ఉన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరం సింగపూర్



సింగపూర్ : విలాసానికి అవధులుండవు. కానీ, దానిని అనుభవించాలంటే కచ్చితంగా డబ్బు కావాల్సిందే. మీరు ఖర్చుకు వెనకాడని వ్యక్తి అయితే.. ప్రపంచంలో బోలెడు ఖరీదైన నగరాలున్నాయి. సకల సౌకర్యాలను అనుభవించడంతోపాటు.. ఎంచక్కా మీకు కావాల్సిన ఖరీదైన వస్తువులను కూడా కొనుక్కోవచ్చు. జూలియస్ బేర్ వార్షిక నివేదిక ప్రకారం.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరంగా సింగపూర్ నిలిచింది.వరుసగా మూడో ఏడాది ఈ ఘనతను సింగపూర్ దక్కించుకోవడం విశేషం. మరోవైపు రెండో స్థానంలో ఉన్న హాంగ్కాంగ్ను పక్కకు నెట్టి ఆ స్థానాన్ని లండన్ కైవసం చేసుకుంది. హాంగ్కాంగ్ మూడో స్థానానికి పరిమితమైంది. కనీసం 1 మిలియన్ డాలర్ల బ్యాంక్ బ్యాలెన్స్ కలిగిన వ్యక్తులు కొనుగోలు చేస్తున్న వివిధ రకాల ఉత్పత్తులు, వారు అనుభవిస్తున్న విలాసాల ఆధారంగా.. వారి జీవన వ్యయాన్ని జూలియస్ బేర్ లైఫ్స్టైల్ ఇండెక్స్ విశ్లేషించి.. ఈ నివేదికను తయారు చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి- మార్చి మధ్య డేటాను పరిగణనలోకి తీసుకున్నట్లు జూలియస్ బేర్ వెల్లడించింది.

**ఖరీదైన నగరంగా సింగపూర్ ఎందుకు?**

సింగపూర్ ఆర్థిక, రాజకీయ పరిస్థితులు అందరికీ అనుకూలంగా ఉన్నాయి. దీంతో పలువురు అంతర్జాతీయ వ్యాపారులు సింగపూర్ కేంద్రంగానే తమ బిజినెస్ను నిర్వహించేందుకు మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా గతంలో వెళ్లిపోయిన వ్యాపారులను కూడా తిరిగి రప్పించేందుకు సింగపూర్ కొన్ని సంస్కరణలు చేపట్టింది. దీంతో అక్కడి జీవన వ్యయం అమాంతం పెరిగిపోయింది. ఇక్కడి ప్రజలు ఎక్కువగా బంగారం కొనుగోలు చేసేందుకు ఇష్టపడతారు. ఇదే సింగపూర్ను అత్యంత ఖరీదైన నగంలో నిలిచేలా చేసిందని రిపోర్టు పేర్కొంది. అంతేకాకుండా స్థానికులు ఎక్కువగా ఆహారం, బూట్లు, హెల్త్కేర్ ప్రొడక్ట్స్, విద్యపై ఎక్కువగా ఖర్చు చేస్తున్నట్లు జూలియస్ బేర్ నివేదిక పేర్కొంది. తాజా ఫలితాల ప్రకారం.. కరోనా మహమ్మారి తీవ్రత సాధారణ స్థితికి వచ్చినప్పటికీ.. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయాలు, భౌగోళిక రాజకీయ పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా ధరలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయని నివేదిక పేర్కొంది.

**హాంగ్కాంగ్ను వెనక్కి నెట్టి..**

గతేడాది ఫలితాలతో పోల్చుకుంటే లండన్ మహానగరం ఓ మెట్టు ఎక్కింది. రెండో స్థానంలో ఉన్న హాంగ్కాంగ్ను వెనక్కి నెట్టి ఆ స్థానాన్ని కైవసం చేసుకుంది. జ్యూరిచ్ సహా ఇతర ఐరోపా నగరాలు కూడా ర్యాంకింగ్స్లో మెరుగుపడ్డాయి.

**టాప్ 10 ఖరీదైన నగరాలు ఇవే**

1. సింగపూర్ 2. లండన్ 3. హాంగ్కాంగ్ 4. షాంఘై 5. మొనాకో 6. జ్యూరిచ్ 7. న్యూయార్క్ 8. పారిస్ 9. సావో పౌలో 10. మిలాన్.

# చైనాతో సరిహద్దు సమస్యలపై పార్లమెంట్లో డిబేట్ పెట్టాల్సిందే కాంగ్రెస్



న్యూఢిల్లీ : 1962 చైనా దురాక్రమణ గురించి పార్లమెంట్లో చర్చించినప్పుడు, ప్రస్తుతం ఇరుదేశాల మధ్య ఉన్న సరిహద్దు సమస్యలపై కూడా ఎందుకు చర్చించకూడదని కాంగ్రెస్ పార్టీ మోదీ సర్కార్ను సూటిగా ప్రశ్నించింది. ప్రధాని నరేంద్ర మోదీ రానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో చైనా సరిహద్దు వివాదాలపై చర్చకు అంగీకరిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొంది
'ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, ప్రముఖ ఉత్పాదక శక్తిగా చైనా ఎదుగింది. ఇలాంటి తరుణంలో చైనా నుంచి ఎదురయ్యే క్లిష్టమైన ఆర్థిక, భద్రతాపరమైన సవాళ్లపై జాతీయ ఏకాభిప్రాయాన్ని సాధించడం అత్యవసరమని' కాంగ్రెస్ పేర్కొంది.

**పాక్కు మద్దతుగా నిలిచిన చైనా** మోదీ సర్కార్ చెప్పినట్లు ప్రస్తుతం భారత్-చైనా సంబంధాలు బాగుంటే, మరి ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్కు చైనా ఎందుకు సాయం చేసిందని కాంగ్రెస్ సూటిగా ప్రశ్నించింది.
"జులై 14న చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్తో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సమావేశం అయ్యారు. ఆ సందర్భంగా జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. "గత అక్టోబర్లో కజాన్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్పింగ్ మధ్య సమావేశం జరిగిన తరువాత ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు క్రమంగా మెరుగుపడుతున్నాయి. ఇది ఇరుదేశాలకు పరస్పర ప్రయోజనకర ఫలితాలను అందిస్తుంది" అని ఆయన చెప్పారు.
అయితే మోదీ, జిన్పింగ్ భేటీ తరువాత జరిగిన ఇటీవలి పరిణామాలు గురించి జైశంకర్కు గుర్తు చేయాలి. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్కు చైనా తన సంపూర్ణ మద్దతు ఇచ్చింది. పాక్కు జే-10సీ ఫైటర్, పీఎల్-15ఈ ఎయిర్-టు-ఎయిర్ క్షిపణులు, వివిధ రకాల డ్రోన్లను ఇచ్చింది. అంతేకాదు రియల్ టైమ్ వార్ అప్డేట్స్ కూడా పాకిస్థాన్కు అందించింది. కచ్చితంగా చెప్పాలంటే, చైనా తన ఆయుధ వ్యవస్థల పరీక్షించుకునే క్షేత్రంగా పాక్ను వాడుకుంది." అని
- కాంగ్రెస్ కమ్యునికేషన్స్ జనరల్ సెక్రటరీ ఇన్ఛార్జ్ జైరాం రమేశ్ అన్నారు.

**పాక్కు చైనా లైవ్ ఇన్పుట్స్** "ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా, పాకిస్థాన్కు భారత సైనిక కార్యకలాపాలపై లైవ్ ఇన్పుట్స్ ఇచ్చిందని మన డిప్యూటీ చీఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ చెప్పారు" మరి దీని గురించి ఏమంటారు అని జైరాం రమేశ్ ప్రశ్నించారు.

**త్వరలో పాకిస్థాన్కు చైనా యుద్ధ విమానాలు** త్వరలో పాకిస్థాన్ చైనా నుంచి జే-35 స్టెల్త్ విమానాలు కొనుగోలు చేసే అవకాశం ఉందని జైరాం రమేశ్ అన్నారు. అదే సమయంలో చైనా అరుదైన ఎర్త్ మేగ్నెట్స్, స్పెషల్ ఫెర్టిలైజర్స్, టన్నెల్-బోరింగ్ యంత్రాలను భారత్కు ఎగుమతి చేయకుండా పరిమితులు విధించిందని ఆయన గుర్తు చేశారు.
టెలికాం, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ మొదలైన కీలక రంగాలు చైనా దిగుమతులపై ఆధారపడి ఉన్నాయని, అలాగే చైనాతో భారత వాణిజ్య లోటు మునుపెన్నడూ లేనంతగా రికార్డ్ స్థాయిలో 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుందని ఆయన అన్నారు.'భారత్లోని ఫాక్స్కాన్ ఫెసిలిటీ నుంచి వందలాది మంది చైనా కార్మికులు వైదొలిగారు. అందువల్ల చైనాకు పోటీగా యాపిల్ స్మార్ట్ఫోన్ సరఫరదారుగా మారడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు పెద్ద అడ్డంగి ఏర్పడింది' అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.'ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైరాం రమేశ్ భారత ప్రజలను విశ్వాసంలోకి తీసుకుని పార్లమెంట్లో చైనా గురించి వివరణాత్మక చర్చకు అంగీకరిస్తారని మేము ఆశిస్తున్నాము' అని జైరాం రమేశ్ అన్నారు."1962 నవంబర్ నెలలో భారత్పై చైనా దండయాత్ర గురించి పార్లమెంట్లో చర్చిద్దామని మోదీ సర్కార్ అంటోంది. అలాగే ఇప్పుడు ఇరుదేశాలు ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం అవుతున్నాయని చెబుతోంది. కానీ వాస్తవానికి తూర్పు లద్ధాఖ్లో వాస్తవ నియంత్రణ రేఖపై మే 2020 స్థితిని ఇంకా పునరుద్ధరించలేదు. అందువల్ల ఈ విషయం గురించి ఇప్పుడు పార్లమెంట్లో ఎందుకు చర్చించకూడదు" అని జైరాం రమేశ్ అన్నారు.



# కంటోన్మెంట్ ప్రాంతానికి మహర్దశ

## ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కంటోన్మెంట్ బోర్డు సమావేశానికి హాజరయ్యారు అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాజీవ్ రహదారి, నాగపూర్ హైవే ఫ్లైఓవర్ కింద పోయిన భూములకు రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేసిందన్నారు. హుస్సేన్ సాగర్ పక్కన ఉండటం వలన కంటోన్మెంట్లో వర్షం వస్తే ఇళ్లల్లో పది అడుగులు నీరు చేరుతుంది, 303 కోట్లతో కంటోన్మెంట్లో ఎక్కడ నీరు నిలవకుండా సివరేజ్, నాలాలతో బయటికి పంపించే విధంగా ఈ డబ్బులు ఖర్చు పెడుతున్నాం అని తెలిపారు. సీతారామపురం ఏరియాలో అనేక కాలనీలు ఉన్నాయి. ఎప్పుడు వరదలు వచ్చినా మొట్టమొదట ముంపుకు గురయ్యే ప్రాంతం. దానికి కూడా శాశ్వత పరిష్కారం చేయబోతున్నట్లు తెలిపారు. మురికి నీళ్లతో దుర్గంధపు వాసనతో రామన్నకుంట ఉంది.

దాన్ని వాకింగ్ ట్రాక్ తో పచ్చని చెట్లతో ప్రజలు సెదదీరే విధంగా దాన్ని తీర్చిదిద్దబోతున్నాం అని స్పష్టం చేశారు.

గవర్నమెంట్ దగ్గర కొనుక్కున్న ప్లాట్ లను ఇబ్బంది పెట్టొద్దని వాళ్లకు పర్మిషన్లు ఇవ్వాలని డెసిషన్ తీసుకోవడం జరిగింది. కంటోన్మెంట్ పార్కులు, ఓపెన్ జిమ్ములు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో మంచి ప్రణాళికతో సుందరమైన కంటోన్మెంట్ గా తయారు చేయబోతున్నట్లు తెలిపారు.



# ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు పెన్షన్స్ పెంచాల్సిందే....

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 15 ):కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులకు,వికలాంగులకు ,వితంతువులకు పెంచన్స్ పెంచాల్సిందే అని పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్నారు.వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వికారాబాద్ పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్లో, వృద్ధులు వితంతువులు,వికలాంగులు మరియు ఒంటరి మహిళల సభలో, వికలాంగుల పెన్షన్ రూ. 6000 కు మరియు వృద్ధులు వితంతువుల పెన్షన్ రూ.4000 లకు పెంచాలని కండరాల బలహీనత తో బాధపడుతున్న వారికి రూ.పదిహేను వేలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ నగరంలో జరగబోయే మహాధర్నను విజయవంతం చేసుకోవడంలో భాగంగా మంగళవారం స్థానిక వికారాబాద్ పట్టణంలో సన్నాక సదస్సు కు హాజరై మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకంటే ముందు వికలాంగుల పెన్షన్ను 6000 పెంచుతామని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికుల పెన్షన్ 2000 నుండి 4000 పెంచుతామని అదేవిధంగా కండరాలతో బాధపడుతున్న వారికి పదిహేను వేల పెన్షన్ ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 20 నెలలు గడిచిన బడ్జెట్ లేదని, నిధులు లేవని, సాకులు చెబుతూ తప్పించుకుంటుందని అన్నారు. ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎవరికి అవసరం లేని అందాల పోటీ నిర్వహించడానికి నిధులు ఉంటాయి!, వగైరా కార్యక్రమాలకు నిధులు ఉంటాయి కానీ... చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా మూడు నాలుగు సంవత్సరాల నుండి భర్తలు చనిపోయిన వితంతువులకు వృద్ధులకు కొత్త పెన్షన్ ఇవ్వకుండా ఇంకను దాటవేస్తుందన్నారు. దాదాపుగా వారికి ఇవ్వాల్సిన రూ.20వేల కోట్ల విలువ చేసే పెన్షన్లను ఇవ్వకుండా తప్పించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న సందర్భంగా ఎం ఆర్ పీఎస్ కచ్చితంగా వారందరినీ కూడగట్టుకొని ఆగస్టు 13న లక్షలాది మందితో మహా ధర్నా ప్రదర్శనను నిర్వహించి ప్రభుత్వ మెడలు వంచి అర్హులందరికీ పెన్షన్ సాధించి పెడతామని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తెలియజేయడం జరిగింది.

గతంలో బియ్యం పథకం కోసం నాలుగు కిలోల నుండి ప్రతి మనిషికి ఆరు కిలోలు వచ్చే విధంగా ఉద్యమించిన ఘనత ఎమ్మార్పీఎస్ ది అదే విధంగా గతంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల పెన్షన్స్ ఉద్యమించి పెంచినవే అని గుర్తు చేస్తూ కచ్చితంగా చేయూత పెన్షన్ల పెంపుదల కొత్త పెన్షన్లు మూడు సంవత్సరాలు నుంచి పెండింగ్ ఉన్న వాటిని సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ, జిల్లా ఇన్చార్జి ప్రశాంత్ మాదిగ, వి ఎచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు శ్యాంప్రసాద్, చేయూత పెన్షన్ల జిల్లా కమిటీ అధ్యక్షురాలు మంజుల,మహిళా నాయకురాలు పద్మమ్మ పుష్ప, సునీత, ఎం ఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, ఎం ఆర్ పీఎస్ ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు..

## గవర్నర్ వద్దకు ఆర్డినెన్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు.పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

# మహిళల భద్రతపై పోలీసుల కట్టుదిట్టు చర్యలు





తెలంగాణ బ్యూరో ప్రతినిధి:హైదరాబాద్ నగరంలో బోనాల పండుగ సందర్భంగా సంబరాలు మిన్ను చీల్చాయి. అయితే ఈ ఉత్సవాల్లో కొంతమంది యువకులు అసభ్యంగా ప్రవర్తించి శాంతిని భంగపరిచే విధంగా వ్యవహరించడంతో పోలీసులు కఠినంగా స్పందించారు. బోనాల సందర్భంగా మహిళల భద్రతకు గట్టి ఏర్పాట్లు చేసిన పోలీసులు ముఖ్యంగా షీ టీమ్స్ కీలకంగా వ్యవహరించాయి. వివిధ ప్రాంతాల్లో డ్రోన్లు, సివిల్ డ్రస్లో పోలీసులు, సీసీ కెమెరాల ఆధారంగా నిరంతర నిఘా పెట్టారు. బోనాల సందర్భంగా మహిళలపై అసభ్య వ్యాఖ్యలు, చెడు చూపులు, అసౌకర్యకరంగా వ్యవహరించిన 478 మంది ఆకతాయిలపై కేసులు నమోదు చేశారు. వీరిలో కొంతమంది యువకులు మద్యం సేవించి అసభ్య ప్రవర్తనలో పాల్గొన్నారు. ఇటువంటి ప్రవర్తనకు పాల్పడిన 288 మందిని పోలీస్ కౌన్సెలింగ్కు తీసుకెళ్లారు. తల్లిదండ్రుల సమక్షంలో వారిని చైతన్యపరిచి, మరోసారి ఇలాంటిదే చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వదిలారు.

సాక్ష్యాధారాల ఆధారంగా ఐదుగురిపై జరిమానాలు, ఒకరికి న్యాయస్థానం జైలుశిక్ష విధించింది. ఇలా శిక్షలు విధించటం ద్వారా ఇతరులకు హెచ్చరికగా మారాలని పోలీసులు పేర్కొన్నారు. సిటీ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బోనాల పండుగ గుర్తించబడింది. ఎవరైనా తప్పులు చేస్తే వారి ప్రవర్తనకు తగిన కఠినప్రత్యేక బృందాలు చురుగ్గా పని చేస్తున్నాయి. హైదరాబాద్లో బోనాల పండుగ సందర్భంగా ఆకతాయిల వేధింపులు పోలీసులకు సవాలుగా మారాయి.

# ధూం ధాం గా ఇందిరా మహిళా శక్తి సంబురాలు

● రూ. 20.56 కోట్ల వడ్డీ లేని రుణాల చె క్కు అందచేత ● ఇందిరా మహిళా శక్తిని చాటే విధంగా దేవతా వేషధారణ లో మహిళలు● ఆడబిడ్డల ఆనంద మే తెలంగాణ సౌభాగ్యం ● దేశాని కి స్ఫూర్తిగా ఇందిరా మహిళా శక్తి విజయాలు స్పష్టం చేసిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆడబిడ్డల ఆనందమే తెలంగాణ సౌభాగ్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో తెలంగాణ మహిళలు గణనీయమైన విజయాలను సాధిస్తు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. కామారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కార్ లతో కలసి పాల్గొన్నారు. వేల సంఖ్యలో మహిళలు మంత్రి సీతక్కకు జనహారతి పట్టారు. ఇందిరా మహిళా శక్తిని చాటే విధంగా దేవతా వేషధారణలో మహిళలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చే బూని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జిల్లా మహిళా సమాఖ్యకు రూ.20.56 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...మహిళా స్వయం సహాయక బృందాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కామారెడ్డి కలెక్టరేట్లో మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ద్వారా ప్రతి నెల రూ. లక్ష ఆదాయాన్ని మహిళా సంఘాలు పొందుతూ ఇందిరా మహిళా శక్తి విజయానికి చక్కటి ఉదహారణగా నిలుస్తున్నారని తెలిపారు.

మహిళల అభివృద్ధితోనే సమాజం అభివృద్ధి సాధిస్తుందన్న డా. బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని తమ ప్రభుత్వం ఆచరిస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు. ప్రభుత్వ చేయుతతో మహిళా సంఘాలు ఎన్నో వ్యాపారాల్లో రాణిస్తూ కోటీశ్వరులుగా ఎదుగుతూ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్నారని అభినందించారు. ఒకప్పుడు మహిళలకు బ్యాంకులు వేయి రూపాయలు అప్పు ఇవ్వాలంటేనే బయపడే పరిస్థితి ఉండేదని..కాని ఇప్పుడు అవే బ్యాంకుల ద్వారా ఏడాదికి కనీసం రూ.25 వేల కోట్లకు తగ్గకుండా రుణాలు సమకూర్చుతున్నామని వెల్లడించారు.

మహిళ సంఘాలకు వడ్డీల భారం లేకుండా ప్రభుత్వమే వడ్డీలు చెల్లిస్తుందని చెప్పారు. స్థానిక వనరులు, అవసరాల ప్రాతిపదికన మహిళా సంఘాలు వ్యాపారాలు స్థాపించాలని పిలుపునిచ్చారు.

త్వరలో కామారెడ్డిలో పసుపు ఆదారిత పరిశ్రమను మహిళా సంఘాల చే నెలకొల్పుతామన్నారు. స్వయం ఉపాధి నుంచి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళా సంఘాలు ఎదిగామని మంత్రి సీతక్క కితాబిచ్చారు.

మహిళా సంఘాలు ఆర్టీసి అద్దె బస్సులు, ఐకేపీ కొనుగోలు కేంద్రాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తమ వంతు బాధ్యతగా పేదలకు లోన్లను ఇస్తున్నాయని వెల్లడించారు. మహిళా సంఘాలంటే కేవలం వ్యాపారాల నిర్వహణ ఒక్కటే కాదని, మహిళా సంఘాల ద్వారా ఆడబిడ్డలకు సామాజిక భద్రత లభిస్తుందన్నారు. మహిళలు స్వతంత్రంగా ఎదగాలి..కోటీశ్వరులుగా నిలవాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్ కర్నూల్ జిల్లా

నెం.G2/863/2025 తేది.01-07-2025
Gazette No.98/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూ సేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6
ప్రాథమిక ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలములోని మహదేవునిపేట్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ.1.31 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా మార్కండేయ లిఫ్ట్ కెనాల్ యొక్క (Sub Minor-5R) నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 1.31 గు॥ భూమి మార్కండేయ లిఫ్ట్ కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరంచుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూములు వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: మహదేవునిపేట్ మండలం: బిజినపల్లి జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర సం ఖ్య | సర్వే నెం. ఎ స్.డి. నెం. | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుం.లు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 16 | పట్టా | మెట్ట | 0.05 | ఎద్దుల ప్రభాకర్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి (0.05)<br>ఎద్దుల నారాయణమ్మ భర్త ప్రతాప్ రెడ్డి<br>ఎద్దుల జస్వంత్ రెడ్డి తండ్రి అనంతరెడ్డి<br>ఎద్దుల మాదవ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి<br>ఎద్దుల జ్యోతి భర్త యాదవ్ రెడ్డి<br>ఎద్దుల సుజీన్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి<br>ఎద్దుల అనంతరెడ్డి తండ్రి దామోదర్ రెడ్డి | 17 | 13 | రోడ్డు | 15 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 13 | పట్టా | మెట్ట | 0.12 | మ్యాకల శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకట్రెడ్డి (0.05)<br>మ్యకల లక్ష్మారెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి (0.04)<br>జోపతి రెడ్డి (0.03)<br>మ్యకల మనోహర్ రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి<br>మ్యకల సంజీవరెడ్డి తండ్రి వెంకట్రెడ్డి<br>ఎద్దుల మంజుల భర్త విష్ణువర్ధన్ రెడ్డి<br>మేకల భవదీప్ తండ్రి రామ్ రెడ్డి<br>యం రెవంత్‌రెడ్డి తండ్రి జగపతి రెడ్డి | 16 | 12 | రోడ్డు | 14 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 27 | పట్టా | మెట్ట | 0.19 | పర్వతాలు (0.05)<br>ధమయ్య (0.05)<br>జోపతిరెడ్డి 0.03)<br>భీమయ్య (0.06)<br>ఎద్దుల స్వప్న భర్త శ్రీనివాస్ రెడ్డి<br>ఎద్దుల మాదవరెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి<br>ఎద్దుల ప్రభాకర్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి<br>ఎద్దుల జ్యోతి భర్త యాదవ రెడ్డి<br>ఎద్దుల సుజీన్‌రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి<br>ఎద్దుల సుధాకర్ రెడ్డి తండ్రి దామోదర్ రెడ్డి | 26 | 28 | 32 | 13 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 32 | పట్టా | మెట్ట | 0.14 | పర్వతాలు (0.04)<br>కృష్ణయ్య (0.05)<br>భీమయ్య (0.05)<br>ఎ చంద్రశేఖర్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి<br>ఎద్దుల గోవర్ధన్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి<br>ఎద్దుల ప్రభాకర్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి<br>ఎద్దుల మాదవరెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి<br>ఎద్దుల జ్యోతి భర్త యాదవ్ రెడ్డి<br>ఎద్దుల సుజీవన్‌రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి | 24 | 31 | 33 | 27 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 33 | పట్టా | మెట్ట | 0.14 | కృష్ణయ్య (0.04)<br>ఎద్దుల మాదవ రెడ్డి తండ్రి శ్యాంసుందర్ రెడ్డి<br>ఎద్దుల రాంగోపాల్ రెడ్డి తండ్రి శ్యాసుందర్ రెడ్డి<br>ఎద్దుల దామోదర్ రెడ్డి తండ్రి శ్యాంసుందర్ రెడ్డి<br>ఎద్దుల మాదవ రెడ్డి తండ్రి శ్యాంసుందర్ రెడ్డి<br>ఎద్దుల లక్ష్మి భర్త విష్ణువర్ధన్ రెడ్డి<br>ఎద్దుల సుదాకర్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>ఎద్దుల జితేందర్ రెడ్డి తండ్రి సుదాకర్ రెడ్డి<br>ఎద్దుల అనీల్ కుమార్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి<br>గడ్డం చంద్రకళ భర్త అశోక్ | 24 | 34 | 36 | 31 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 36 | పట్టా | మెట్ట | 0.07 | రోడ్డు (0.01)<br>ఎద్దుల విజయ చిత్ర భర్త వెంకటారాయణ రెడ్డి<br>ఎద్దుల గోపాల్ రెడ్డి తండ్రి బక్కారెడ్డి<br>ఏడుదొడ్ల సునిత భర్త కరుణాకర్ రెడ్డి<br>ఎద్దుల తీర్పతి రెడ్డి తండ్రి గోపాల్రెడ్డి | 24 | 37 | విబి | 33 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | 1.31 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియ తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములోగా ప్రత్యేక ఉప కలెక్టరు యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, గారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము- III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహర భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/ ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే) యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు
సం/ అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూలు
సం/ జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూలు

DIPR.Ro.No.375/LA-PP/ADVT/PUB/2025-26


# తీన్మార్ మల్లన్న వర్సెస్ కవిత

## పై మాధవీలత హాట్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న వర్సెస్ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్పై బీజేపీ నాయకురాలు మాధవీలత కీలక కామెంట్స్ చేశారు. ఇవాళ 10టీవీ ప్రత్యేక ఇంటర్వ్యూలో మాధవీలత మాట్లాడారు.వాళ్ల దగ్గర ఉన్నంత టైం పాస్ పనులు చేసే టైం నా దగ్గర లేదు.. ఓపెన్ గా చెబుతున్నాను. నాకు తీన్మార్ మల్లన్న అర్థం కాలేదు. నాకు ఆ కవిత అర్థం కాలేదు. ఎందుకంటే ఒక పదవి, ఒక పవర్ చేతిలోకి వచ్చినప్పుడు అసలు ఇన్ని కుంభకోణాలలో ఇరుక్కోవడం ఏంటి? ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చింది అనుకోవాలి.. సేవ చేయాలి. అప్పట్లో ట్యాంక్ బండ్ మీద కేసీఆర్ ఉస్మానియా యూనివర్సిటీ పిల్లలను రెచ్చగొట్టి ట్యాంక్ బండు మీద విగ్రహాలను సైతం విరగగొట్టించారు. అది పబ్లిక్ ప్రాపర్టీ.. మీరు ముందు పెట్టింది ఎవరిని? అమాయక స్టూడెంట్స్ ని. అలాంటి ఫ్యామిలీ నుంచి ఆ మహాతల్లి కవిత వచ్చారు.. ఇప్పుడు ఇష్యూ ఎత్తుతున్నది ఎవరు? కవిత తరపు వాళ్లేగా? అలాగే, తీన్మార్ మల్లన్న కూడా రాజకీయాలని వాడుకుంటున్నాడు. కవిత వాళ్ల నాన్న, వాళ్ల అన్న, అందరూ రాజకీయ నాయకులే. ఇద్దరూ దొందు దొందే. దాని మధ్యలో పడడం అంత మూర?త్వం ఇంకోటి ఉండదు. అటువంటి పాలిటిక్స్ నాకు రావు. ఆ పాలిటిక్స్ నేను చేయలేను. నేను కనుక కవిత ప్లేస్ లో ఉండి అట్లా ఒక పొలిటికల్ పార్టీ ఇంటి పిల్లని అయి ఉండి.. నాకు అలా పవర్ ఉండి ఉంటే ఎంతో ప్రజాసేవ చేయగలిగి ఉండేదాన్ని. నేను ఏమీ లేకుండానే రోజు పొద్దున్న లేచి తపన పడుతూ ఉంటాను ప్రజాసేవ చేయడానికి. కాబట్టి వీళ్లు ఎవరో, వీళ్ల మనస్తత్వాలు ఏమిటో, వీళ్లు ఎందుకు ఎందుకు ఇలా ప్రజలను దోచుకుంటారో.. కేవలం రాజకీయంగా డబ్బులు దోచుకోవడం కోసం ఇలా ఎందుకు ప్రవర్తిస్తారో ఏమో.. వారి వ్యక్తిత్వం కూడా నాకు అర్థం కాదు" అని అన్నారు. తెలంగాణలో బీసీల రిజర్వేషన్ ఇష్యూ అనేది పెద్ద హాట్ టాపిక్ అయిపోయింది. బీసీల రిజర్వేషన్లకి బీజేపీ వ్యతిరేకమా అంటూ కాంగ్రెస్ చేస్తున్న కామెంట్లపై మాధవీలత స్పందించారు. కాంగ్రెస్ వాళ్లు ప్రతిసారి తిమ్మిని బెమ్మిని, బెమ్మిని తిమ్మిని చేసి మాట్లాడతారు. ఎందుకంటే వాళ్లకి బేసిక్ గా సబ్జెక్ట్ కంటెంట్ లేదు. 2024 ఎలక్షన్స్ సమయంలో వాళ్లు ఏం చేశారు? మార్ఫింగ్ చేసి అమిత్ షా మీద ట్రోల్ చేశారు. మనకి ఆల్రెడీ ఒక బీసీ రిజర్వేషన్ ఉంది. చదువు రాని బీద వాళ్లకి ఓ విషయం తెలియదు. కాంగ్రెస్ ఉద్దేశము ఏంటంటే ఎగ్జిస్టింగ్ బీసీలకు న్యాయం చేయడం కాదు.. వీళ్ల దగ్గర నుంచి లాగేసుకొని ముందు ముస్లింలల్లో ఆ ఎంఐఎం పార్టీని హ్యాపీ చేయడానికి, తద్వారా వాళ్లతో కూటమితో ఇంకా ముందుకు వెళ్లడానికి వీళ్లు ముస్లింల బీసీల రిజర్వేషన్ ని కోరుతున్నారు. ఇది ఈసారి జరగనివ్వం.. బీసీల పట్ల అన్యాయం జరగకూడదంటే.. అసలు ఆ బీసీలకు ఇస్తున్నామంటున్న ప్రయోజనాలు వారికి అందుతున్నాయా? బీసీ ఉద్యోగాలు ఇస్తున్నారా? లేదా?

రిజర్వేషన్లకు గవర్నర్ ఆమోద ముద్ర వేస్తే దాన్ని బీజేపీ క్వశ్చన్ చేస్తుందా? కోర్టుకి వెళ్తుందా? అన్న ప్రశ్నకు మాధవీలత స్పందిస్తూ.. "దీనికి నా కన్నా బాగా సమాధానం చెప్పే వ్యక్తి డాక్టర్ లక్ష్మణ్. ఎందుకంటే ఆయన ఆల్ ఇండియా ఓబీసీ సెల్ అధ్యక్షుడు కాబట్టి" అని అన్నారు.

# జాతీయ పెన్షన్ విధానం ప్రవేశ పెట్టాలి

● సీనియర్ జర్నలిస్టుల ఫోరం డిమాండ్ ● ఫోరం ఢిల్లీ యూనిట్ ఏర్పాటు




న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: దేశవ్యాప్తంగా రిటైర్డ్ అయిన సీనియర్ జర్నలిస్టుల కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ పెన్షన్ విధానం ప్రవేశ పెట్టాలని సీనియర్ జర్నలిస్టుల ఫోరం(ఎస్ జేఎఫ్) సమావేశం డిమాండ్ చేసింది. మంగళవారం ఢిల్లీలోని కేరళ భవన్ లో జరిగిన సీనియర్ జర్నలిస్టుల సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు. ది హిందూ,ది ట్రిబ్యూన్ పత్రికల్లో సీనియర్ జర్నలిస్టా పనిచేసిన సందీప్ దీక్షిత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫోరం సభ్యులు పులిపలుపుల ఆనందం (హైదరాబాద్), బెనుధర్ పాండా (ఒడిశా), పరమానంద్ పాండే, గోపాల్ మిశ్రా, ఆర్. ప్రసన్నన్, ఎన్ అశోకన్, జోసెఫ్ మామియెక్కల్, పి ఎం నారాయణన్, రిమా శర్మ, ఎం కె అజిత్కుమార్ తదితరులు ప్రసంగించారు. జాతీయ పెన్షన్ విధానంపై ఆగస్టు 20,21 తేదీలలో కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో జాతీయ సదస్సు జరుగుతుందని తెలిపారు. ఫోరం ప్రధాన కార్యదర్శి కేపీ విజయకుమార్ స్వాగతం పలికారు. ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు వల్లాల జగన్, దక్షిణాది రాష్ట్రాల జర్నలిస్టు సంఘం సభ్యులు బండి విజయకుమార్, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యుడు మహ్మద్ రఫీ, ఫోరం జాతీయ సమన్వయకర్త ఎన్ పి.చెక్కుట్టి, సీనియర్ జర్నలిస్టు జార్జ్ కల్లివాయలిల్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ.సే)
యూనిట్-1, నాగర్‌కర్నూల్ జిల్లా
ఫారం-VII
(Declaration) రూఢీ ప్రకటన

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

Gaz. No.102/2025
సంఖ్య: G2/311/2025 తేది: 01.07.2025

నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలములోని యాదిరెడ్డిపల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.5.01 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-28 (MJR-1/MIR-6) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 5.01 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-28 (MJR-1/MIR-6) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : యాదిరెడ్డిపల్లి మండలం : తాడూర్ జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము/ ఎ. గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 119 | లావుణి పట్టా | మెట్ట | 0.15 | పాలాది మోహనయ్య తండ్రి అప్పయ్య (0.1[illegible]<br>మ్యాకల లక్ష్మయ్య తండ్రి పెంటయ్య<br>బాల్‌రాం తండ్రి బుచ్చన్న<br>కొమ్ము స్వరూప భర్త రాంచంద్రయ్య<br>మ్యాకల నాగమ్మ భర్త రత్నయ్య<br>అలివేల భర్త వెంకటయ్య<br>జాజాల నర్సింహ్మా తండ్రి బుచ్చన్న<br>యండి పాతిమాబేగం భర్త హుస్సేన్<br>పటపర్ల జగన్ తండ్రి నర్సింహ్మా గౌడ్<br>భాషమోని పాపయ్య తండ్రి మల్లయ్య<br>భాషమోని వెంకటయ్య తండ్రి రాములు<br>కొమ్ము ఎర్ర మాషన్న తండ్రి మల్లయ్య<br>మ్యాకల హన్మయ్య తండ్రి చంద్రయ్య | 151 | 118 | 113 | 1<br>155 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 152 | పట్టా | మెట్ట | 0.36 | తలకొండపల్లి గోవిందు తండ్రి ముత్తయ్య (0.36)<br>పాలాది బాలమణేమ్మ భర్త కృష్ణయ్య<br>పాలాది మోహనయ్య తండ్రి అప్పయ్య<br>కోలన్ మోహన్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి<br>గంజి వెంకటేష్ తండ్రి శంకరయ్య<br>పాలాది కృష్ణయ్య తండ్రి అప్పయ్య | VB<br>152 | 119 | 151 | 153 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 153 | పట్టా | మెట్ట | 0.33 | పాలాది మోహనయ్య తండ్రి అప్పయ్య (0.33) | 156 | 119 | 152 | 154 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 154 | పట్టా | మెట్ట | 0.05 | పాలాది మోహనయ్య తండ్రి అప్పయ్య (0.05) | 156 | 119 | 153 | 155 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 155 | పట్టా | మెట్ట | 1.14 | రెజ్వేనాబేగం భర్త ఖాజమైనుద్దీన్ (0.23)<br>ఉరడి సత్య తండ్రి ఆంజనేయులు (0.15)<br>యండి అజీజ్ తండ్రి గూడుపాడు (0.16)<br>యండి బేగం భర్త షబ్బీర్<br>యండి హలీమాబేగం భర్త నజీర్<br>యండి బాలేషరీఫ్ తండ్రి అజీజ్ | 156 | 1 | 119<br>154 | 158 | లేవు | లేవు | పైప్ లైన్ | 3 |
| 6 | 158 | పట్టా | మెట్ట | 1.18 | గన్నోజు శివుడు తండ్రి విష్ణుమూర్తి<br>గన్నోజు శ్రీలత భర్త శివుడు (0.22)<br>గన్నోజు మదు తండ్రి విష్ణుమూర్తి<br>యండి జరీనా బేగం భర్త సలీంపాష (0.09)<br>యండి ఖాజా తండ్రి బాషమియా (0.25)<br>రోడ్డు (0.02)<br>జాంగీర్ పాష తండ్రి భాషమియా<br>రహిమున్నీసాబేగం తండ్రి యండి ఖాజా | 157<br>159 | VB | 155 | 161<br>162 | లేవు | లేవు | పైప్ లైన్ | 3 |
| | | | మొత్తం | 5.01 | | | | | | | | | |

భూసేకరణ, చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టరు నాగర్‌కర్నూల్

DIPR.Ro.No.378/LA-PP/ADVT/PUB/2025-26

# అశోక్ కీర్తి కిరీటంలో మరో మణి మకుటం





## గవర్నర్ గిరి అందుకున్న విజయనగర గజపతి

## 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానానికి అందిన బహుమతి

**నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యంగా, క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తోన్న పూసపాటి అశోక్ గజపతి రాజు కీర్తి కిరీటంలో గోవా గవర్నర్ గిరి మరో మణి మకుటంగా భాసిల్లుతోందనేది నిర్వివాదాంశం.. రాష్ట్ర తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక వ్యక్తిగా, విజయనగరం జిల్లా టీడీపీకి పెద్ద దిక్కుగా ఉన్న అశోక్ గజపతి రాజు ప్రత్యక్ష రాజకీయాలకు విరామం ఇచ్చినప్పటికీ, పార్టీకి తన సేవలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అశోక్ గజపతిరాజును గవర్నర్ పదవికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిఫార్సు చేయడం, ప్రధాని మోదీ అందుకు సానుకూలంగా స్పందించడం జరిగింది. . 2024 తర్వాత వయోభారం, అనారోగ్యం, ఇతరత్రా సమస్యల నేపథ్యంలో ప్రత్యక్ష రాజకీయాలకు విరామం ఇచ్చారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యులు గా ఉన్నారాయన. అశోక్ గజపతి రాజు సీనియారిటీ, సిన్సియారిటీకి తగిన గుర్తింపు, గౌరవం దక్కినట్టు పార్టీ వర్గాలు, జిల్లా ప్రజలు వేనోళ్ళ కొనియాడుతున్నారు. అశోక్ గజపతి గురించి మరిన్ని వివరాలలోకి వెళితే...**

**(టి.వి.ఆర్. మూర్తి, 9441567516)**

విజయనగరం పూసపాటి సంస్థానాధీశులు సిసోడియా రాజపుత్ర వంశానికి చెందినవారు. వీరి కుటుంబ మూలాలు కళింగ ప్రాంతమైన ఒడిశా, ఉత్తర కోస్తాలో ఉన్నాయి. కేరళ నుండి బెంగాల్ వరకు విస్తరించి ఉన్న మద్రాసు ప్రెసిడెన్సి విజయనగరం సంస్థానంలో ఉండేది. నేటి తమిళనాడులోని కొంత భాగం, ఏపీలో కొంతభాగం, ఒరిస్సాలో ఎక్కువ భాగం ఈ ప్రెసిడెన్సిలో ఉండేవి.సూర్యవంశానికి చెందిన ఉదయపూర్ మహారాణా కుటుంబానికి చెందినది. ఈ సంస్థానానికి 1945లో డాక్టర్ పివిజి రాజు పట్టాభిషిక్తుల య్యారు. ఆయన తండ్రి పూసపాటి విజయరామ గజపతిరాజు కూడా విజయ నగరం రాజాసాహెబ్. విజయరామ గజపతి పార్లమెంట్ సభ్యులుగా పని చేసిన చరిత్ర ఉంది. ఈ కుటుంబం అనేక దాతృత్వ కార్యక్రమాలు చేపట్టింది. మాన్సాస్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

### విద్యాభ్యాసం

1951 జూన్ 26న జన్మించిన 75 సంవత్సరాల అశోక్ గజపతిరాజు, గ్వాలియర్లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో విద్యాభ్యాసం చేశారు. విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే ఆయన పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశ నుంచే ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలోనూ ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు

### రాజకీయ వారసత్వం

ఇప్పటివరకు ఏడు పర్యాయాలు ఎమ్మెల్యే గాను, ఒకసారి ఎంపీ గాను విజయం సాధించారు. 1978లో విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనతాపార్టీ తరపున తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన అశోక్ గజపతి .. ఆ తరువాత రాజకీయాల్లో వెనుదిరిగి చూడలేదు. 1982లో ఎన్టీఆర్ పిలుపుమేరకు తెలుగుదేశంలో చేరిన అశోక్ గజపతి రాజు 1983, 85, 89, 94, 99 ఎన్నికల్లో వం-సగా ఐదు పర్యాయాలు విజయనగరం నుంచే ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎన్టీఆర్, చంద్రబాబు క్యాబి నెట్లలో పలు శాఖలకు మంత్రిగా సేవలందించారు. ఎన్టీఆర్ కేబినెట్లో ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగా సేవలందించారు. చంద్రబాబు హయాంలో ఆర్థిక, శాసనసభ వ్యవహారాల మంత్రిగా, రెవెన్యూ శాఖ మంత్రిగా పని చేశారు. 2004లో అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తొలిసారిగా ఓటమి చెందారు. 2009లో మళ్లీ విజయం సాధించి తన సత్తా చాటారు.

> “అవకాశాల కోసం నేనెప్పుడూ పరిగెత్తలేదు. అవకాశాలు వచ్చిప్పుడు బాధ్యతగా స్వీకరించా. గవర్నర్గా తన పేరును ముఖ్యమంత్రి చంద్రబాబు సిఫార్సు చేయడం ఆనందంగా ఉంది. ఈ నియామకంతో తెలుగువారి గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత నాపై ఉంది. ఓటమితో నిరుత్సాహ పడనక్కర్లేదని దాని నుంచి పాఠాలు నేర్చుకుని మరింత ఉన్నతంగా ముందుకు వెళ్లొచ్చు”.



### కేంద్ర మంత్రిగా సేవలు :

2014లో టీడీపీ అధిష్ఠానం సూచన మేరకు అశోక్ గజపతిరాజు విజయనగరం పార్లమెంట్ స్థానానికి పోటీ చేసి 1,06,991 ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. నరేంద్ర మోదీ కేబినెట్లో కేంద్ర మంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 2018 వరకు పౌరవిమాన యాన శాఖ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు

### రాజకీయ వారసత్వం

సిసలైన ప్రజానేతగా అశోక్ గజపతిరాజు గుర్తింపు తెచ్చుకున్నారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం ఆయన సొంతం. సింహాచలం ఆలయ అను వం శిక ధర్మకర్తగా ఆయన కొనసాగుతున్నారు. అశోక్ గజపతిరాజు సతీమణి సునీలా గజపతిరాజు, కుమార్తె లు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు. 2019లో అశోక్ తరపున రాజకీయ అరంగేట్రం చేసి తొలి ప్రయత్నంలో ఓటమి చెందిన ఆయన కుమార్తె అదితి గజపతిరాజు, గతేడాది సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించారు. తండ్రికి తగ్గ రాజకీయ వారసురాలిగా ముందుకు సాగుతున్నారు.

### సిన్సియారిటీకి తగిన గుర్తింపు, గౌరవం

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత రాజ్భవన్లో అడుగుపెడుతున్న రెండవ గవర్నర్ అశోక్ గజపతి కావడం మరో విశేషం. తెలుగుదేశం పార్టీలో నెంబర్-2గా చెలామణి అయిన అశోక్ గజపతిరాజు ముఖ్యమంత్రి చంద్ర బాబు కు అత్యంత సన్నిహితులు. క్రమశిక్షణ కోసం ప్రాణం పెట్టే ఆయనను గవర్నర్ పదవి ఏరికోరి వరించిందనే చెప్పాలి. విజయనగరం జిల్లా రాజకీయ చరిత్రలో ఇంతవరకు ముఖ్యమంత్రులు, రాష్ట్రపతులు చేసిన వారు ఉన్నారు గవర్నర్గా వెళుతున్నది మాత్రం అశోక్ గజపతిరాజే కావడం గమనార్హం.

భారత మాజీ రాష్ట్రపతి వి.వి. గిరి ఇక్కడి నుండే పోటీ చేసారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ఇక్కడే రాజకీయం చేసారు. బొబ్బిలి సంస్థానానికి చెందిన రాజా శ్వేతచలపతి రామకృష్ణ రంగారాపు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసారు. ఆ తరువాత విజయనగరం జిల్లాకు అంతటి కీలక పదవి దక్కడం ఇదే తొలిసారి. క్రియాశీలక రాజకీయాల నుండి తప్పుకున్న అశోక్ గజపతిరాజు ప్రస్తుతం మాన్సాస్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. భారత రాజకీయాలకు సుపరిచితమైన అశోక్ గజపతి రాజు గవర్నర్ పదవికి మరింత వన్నె చేకూర్చనున్నారని చెప్పడం అతిశయోక్తి కాదు.. ఆల్ ది బెస్ట్ అశోక్ గజపతి జీ ..

### అశోక్ గజపతిరాజు గురించి సమాచారం

- గజపతుల రాజ కుటుంబం నుంచి 11వ సంరక్షకుడు
- తొలిసారి 1978లో జనతా పార్టీ తరఫున విజయనగరంలో గెలుపు
- 2004 మినహా 1983-2009 ఎన్నికల్లో టీడీపీ నుంచి వరుస విజయాలు
- ఏడుసార్లు ఎమ్మెల్యేగా విజయం
- 2014లో విజయనగరం ఎంపీగా విజయం
- మోదీ కేబినెట్లో విమానయానశాఖ మంత్రి
- ఏపీకి ప్రత్యేక హెూదా కోరుతూ, 2018లో కేంద్ర పదవికి రాజీనామా
- ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్లలో 25ఏళ్ల పాటు మంత్రి
- తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు
- మహారాజా అలక్ నారాయణ విద్యాసంస్థల నిర్వహణ
- మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్గా బాధ్యతలు
- గతంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు











### ఉన్నత వ్యక్తిత్వం



మరోవైపు పైరవీలనే పదం అశోక్ గజపతిరాజు డిక్షనరీలో కనిపించదు. తప్పు చేసిన వారు తనవారైనా సమర్థించే ప్రసక్తే లేదు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురైనా ఆయన బాణీ మార్చుకునే అవకాశమే ఉండదు. ఆయనకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. అశోక్ గజపతిరాజుకి తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయాన్నే తన కారును తానే తుడుచుకుంటారు. చెట్లకు నీళ్లు పోయడం దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు అశోక్ గజపతిరాజు ఆమడ దూరంలో ఉంటారు. పొగడ్తలను అస్సలు సహించరు. కష్టపడని వారిని చూస్తే క్లాసు తీసుకుంటారు. ప్రస్తుత రాజకీయ నేతలు పొరపాటు నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఆయన విమర్శించే తీరు శాస్త్రీయంగా ఉంటుంది. తనపై వచ్చే విమర్శలను కూడా ఆయన హుందాగా స్వీకరించి సరిదిద్దుకోవడం అశోక్ గజపతిరాజు ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం.

# డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టిక టాప్‌లో ఆస్ట్రేలియా..



లార్డ్స్ టెస్టులో భారత్‌పై ఇంగ్లండ్ సంచలన విజయం, జమైకాలో జరిగిన మూడో టెస్టులో వెస్టిండీస్‌ను ఆస్ట్రేలియా చిత్తు చేయడంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 పాయింట్ల పట్టికలో 24 గంటల వ్యవధిలో రెండు టెస్టు మ్యాచ్‌లు క్రికెట్ అభిమానులను అలరించాయి. లార్డ్స్ వేదికగా ఉత్కంఠభరితంగా సాగిన మూడో టెస్టులో భారత్‌పై 22 పరుగుల తేడాతో ఇంగ్లండ్ విజయం సాధించగా.. జమైకాలో జరిగిన మూడో టెస్టులో వెస్టిండీస్‌ను 176 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు చేసింది. 204 పరుగుల లక్ష్య ఛేధనలో ఆసీస్ బౌలర్ల ధాటికి విండీస్ కేవలం 29 పరుగులకే కుప్పకూలింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో రెండో అత్యల్ప స్కోర్ చేసిన జట్టుగా విండీస్ రికార్డులకెక్కింది. మరోవైపు భారత్ మాత్రం ఆఖరి వరకు పోరాడి ఓటమి పాలైంది. ఈ రెండు ఫలితాలతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 పాయింట్ల పట్టికలో మార్పులు చోటు చేసుకున్నాయి.టాప్‌లో ఆసీస్ ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ ఆస్ట్రేలియా విజయం సాధించింది. దీంతో ఆస్ట్రేలియా 100 విజయ శాతం, 36 పాయింట్లతో డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. అదేవిధంగా లార్డ్స్ టెస్టులో ఓటమి భారత జట్టుపై గట్టిప్రభావాన్ని చూపింది.

ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో టీమిండియా(33.33 విజయ శాతం) నాలుగో స్థానానికి పడిపోయింది. అయితే ఈ టెస్టుకు ముందు 50 శాతంతో నాలుగో స్దానంలో ఉన్న ఇంగ్లండ్.. ఇప్పుడు 66.67 విజయశాతంతో భారత్‌ను వెనక్కి నెట్టిరెండో స్ధానానికి దూసుకెళ్లింది.శ్రీలంకతో సమానంగా విజయం శాతం ఉన్నప్పటికి పాయింట్ల పరంగా ఇంగ్లండ్ ముందుంజలో ఉండడంతో రెండో స్థానానికి చేరుకుంది. మూడో స్థానంలో శ్రీలంక కొనసాగుతోంది. ప్రస్తుతం ఇంగ్లండ్ ఖాతాలో 24 పాయింట్లు ఉండగా.. శ్రీలంక వద్ద 16 పాయింట్లు ఉన్నాయి.

# నాలుగో టెస్టులో ఇంగ్లాండ్ జట్టులోకి లియామ్ డాసన్

ఇంటర్నెట్ డెస్క్: ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్, భారత్ మధ్య జులై 23 నుంచి మాంచెస్టర్‌లో నాలుగో మ్యాచ్ ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్ కోసం ఇంగ్లాండ్ జట్టును ప్రకటించింది. చేతి వేలి గాయం కారణంగా సిరీస్‌లో మిగిలిన రెండు టెస్టులకు దూరమైన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో ఎడమ చేతివాటం స్పిన్నర్ లియామ్ డాసన్ ను జట్టులోకి తీసుకుంది. అదే విధంగా సామ్ కుక్, జేమీ ఓవర్టన్ తిరిగి కౌంటీ క్రికెట్‌లో ఆడేందుకు జట్టు నుంచి రిలీజ్ చేసింది.2017లో చివరి టెస్టు ఆడిన లియామ్ డాసన్.. ప్రస్తుతం జరుగుతున్న కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో హాంప్‌షైర్ తరఫున అదరగొడుతున్నాడు. ఈ క్రమంలో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించి ఎనిమిదేళ్ల తర్వాత టెస్టు జట్టులోకి పునరాగమనం చేశాడు. ఇప్పటివరకు మూడే టెస్టులు ఆడిన 35 ఏళ్ల డాసన్ పేరుకు స్పిన్నరే అయినా బ్యాటింగ్‌లోనూ ప్రభావం చూపగలడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 212 మ్యాచ్‌లు ఆడి 10,731 పరుగులు చేశాడు. ఇందులో 18 సెంచరీలు, 56 అర్ధ సెంచరీలున్నాయి. నాలుగో టెస్టులో డాసన్ తుది జట్టులో ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి.లార్డ్స్ టెస్టులో మూడో రోజు ఆట సందర్భంగా జడేజా ఆడిన షాట్‌ను అందుకునే క్రమంలో బషీర్ ఎడమ చేతి వేలికి గాయమైంది. లార్డ్స్ టెస్టులో మూడో రోజు ఆట సందర్భంగా జడేజా ఆడిన షాట్‌ను అందుకునే క్రమంలో బషీర్ ఎడమ చేతి వేలికి గాయమైంది. అనంతరం బషీర్ మైదానాన్ని వీడాడు. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన బషీర్ 9 బంతుల్లో రెండు పరుగులు చేశాడు. ఇక, భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదో రోజు ఆట మధ్యలో బషీర్ బౌలింగ్‌కు దిగాడు. భారత్ ఆఖరి వికెట్‌గా సిరాజ్‌ను ఔట్ చేసి మ్యాచ్‌ను ముగించాడు.భారత్‌తో నాలుగో టెస్టు.. ఇంగ్లాండ్ జట్టు బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్స్, జాక్ క్రాలీ, లియామ్ డాసన్, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్.



# 114 ఏళ్ల దిగ్గజ మారథాన్ రన్నర్ మృతి



ప్రపంచంలోనే అత్యంత వృద్ధ మారథాన్ రన్నర్‌గా పేరొందిన ఫౌజా సింగ్ 114 ఏళ్ల వయసులో ఓ ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం మధ్యాహ్నం జలంధర్-పఠాన్‌కోట్ హైవేపై కారు ఢీకొనడంతో ఫౌజా సింగ్ తలకు తీవ్ర గాయమైంది. ఫౌజాను వెంటనే ఆసుపత్రికి తరలించగా.. రాత్రి 7:30 గంటల ప్రాంతంలో ప్రాణాలు వదిలారు.ఫౌజా సింగ్ మృతదేహాన్ని విదేశాల్లో నివసిస్తున్న అతని పిల్లలు వచ్చే వరకు మార్చురీలో ఉంచనున్నారు. వారు వచ్చిన తర్వాతే అతని అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఫౌజా సింగ్ మరణం పట్ల పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫౌజా కుటుంబానికి, అతని అభిమానులకు సానుభూతి తెలియజేశారు. ఫౌజా ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.114 ఏళ్ల వయసులోనూ ఫౌజా తన బలం మరియు నిబద్ధతతో తరతరాలను ప్రేరేపించాడని అన్నారు. గతేడాది 'నాషా ముక్త్ - రంగాలా పంజాబ్' మార్చ్‌లో ఫౌజాతో పాటు నడిచే గౌరవం లభించిందని గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు గులాబ్ చంద్ కటారియా తన అధికారిక ఫేస్‌బుక్ ఖాతాలో ఓ పోస్ట్ చేశారు.కాగా, ఫౌజా సింగ్ 1911 ఏప్రిల్ 1న పంజాబ్‌లోని జలంధర్‌లో జన్మించారు. భార్య, కొడుకు మరణంతో ఫౌజా సింగ్ మానసిక సమస్యలతో పోరాడుతూ 1992లో మరాథాన్‌వైపు మళ్ళారు. అప్పటి నుంచి ఫౌజా మారథాన్‌లో సంచలన ప్రదర్శనలు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు.ఫౌజా సింగ్ లండన్, టొరంటో, న్యూయార్క్ వంటి ప్రముఖ అంతర్జాతీయ మారథాన్‌లలో పాల్గొన్నారు. 42 కిలోమీటర్ల మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేయడంతో పాటు టొరంటో మారథాన్‌ను 5 గంటలు 44 నిమిషాలు 4 సెకన్లలో ముగించి రికార్డు నెలకొల్పాడు.

ఫౌజా 2004 ఏథెన్స్ మరియు 2012 లండన్ ఒలింపిక్స్ లకు టార్చ్ బేరర్ గా ఉన్నాడు. దిగ్గజ ఫుట్‌బాలర్ డేవిడ్ బెక్‌హమ్, బాక్సింగ్ లెజెండ్ ముహమ్మద్ అలీతో కలిసి ఓ ప్రధాన క్రీడా బ్రాండ్ కోసం ప్రకటనలో కనిపించారు.

# 2024/25 సీజన్‌లో అద్భుతమైన మిడ్‌ఫీల్డర్ పెడ్రి



బార్సిలోనా మిడ్‌ఫీల్డర్ పెడ్రి 2025 బార్కా ప్లేయర్స్ అవార్డు విజేతగా ఎంపికయ్యాడని ముండో డిపోర్టివో నివేదించింది. ఇది కేవలం ఫుట్‌బాల్ సామర్థ్యం కంటే చాలా ఎక్కువ జరుపుకునే ప్రత్యేక గుర్తింపు అని ముండో డిపోర్టివో నివేదించింది. బార్సిలోనా ప్లేయర్స్ అసోసియేషన్ సభ్యులు ఓటు వేసిన ఈ అవార్డు, మైదానంలో ప్రకాశించడమే కాకుండా దాని వెలుపల క్లబ్ విలువలను సూచించే ఆటగాళ్లను సత్కరిస్తుంది. సహచరులు, రిఫరీలు మరియు ప్రత్యర్థుల పట్ల గౌరవం, అలాగే అభిమానులు మరియు సామాజిక కారణాల పట్ల నిబద్ధత, ఈ అవార్డును అర్థవంతంగా చేసే వాటిలో భాగం.పెడ్రి, కేవలం 22 సంవత్సరాల వయస్సు ఉన్నప్పటికీ, బార్సిలోనా యొక్క అత్యంత ముఖ్యమైన ఆటగాళ్లలో ఒకరని మరోసారి నిరూపించాడు. అతని సాంకేతిక నైపుణ్యాలు, వ్యూహాత్మక మేధస్సు మరియు దృష్టి అతన్ని మిడ్‌ఫీల్డ్‌లో కీలక వ్యక్తిగా చేస్తాయి.కానీ పెడ్రిని ప్రత్యేకంగా ఉంచేది అతని వ్యక్తిత్వం. తన వినయపూర్వకమైన వైఖరికి పేరుగాంచిన అతను ఎల్లప్పుడూ అభిమానులతో సన్నిహితంగా ఉంటాడు మరియు కమ్యూనిటీ ప్రాజెక్టులలో పాల్గొనడానికి ఆసక్తి కలిగి ఉంటాడు.అతను మైదానంలో వివాదాలను నివారిస్తాడు, వాదనలలో పాల్గొనడం కంటే ఆటను సజావుగా ఉంచడంపై దృష్టి పెడతాడు.ఈ గౌరవాన్ని అందుకోవడం ఇది రెండోసారి, 2022లో తొలిసారి ఈ అవార్డును గెలుచుకున్నారు. మైదానంలో మరియు వెలుపల అతని నిరంతర ప్రతిభ అతనికి అభిమానులు, మాజీ ఆటగాళ్ళు మరియు క్లబ్ దిగ్గజాల గౌరవాన్ని సంపాదించిపెట్టింది.

# విడాకులు.. స్పోర్ట్స్ స్టార్స్‌కి ఏమైంది..?







సెలబ్రిటీల కు సంబంధించి పెళ్లిళ్లు ఎంత గొప్పగా ప్రచారానికి నోచుకుంటాయో విడాకులు అంతకు మించి ప్రచారం పొందుతాయి. ఒకప్పుడు సినిమా సెలబ్రిటీలే వివాహ బంధాన్ని విచ్ఛిన్నం చేసుకోవడంలో ముందుంటారని ఒక అభిప్రాయం ఉండేది. అయితే ఇప్పుడు అది దాదాపుగా అన్ని రంగాలకూ విస్తరించింది. అదే క్రమంలో ఇప్పుడు క్రీడారంగాన్ని కూడా అంటుకున్నట్టు కనిపిస్తోంది.తాజాగా బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ తన విడాకుల నిర్ణయాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటించారు. పారుపల్లి కశ్యప్‌తో (సైనా భర్త) విడిపోయే నిర్ణయం తాను స్వయంగా తీసుకున్నానని, ఈ ప్రయాణంలో "పీస్, గ్రోత్, హీలింగ్" కోసం ఇద్దరం ఒకే మాటతో ముందుకు వెళుతున్నామని తెలిపింది. ఇది ఓ రకంగా షాకింగ్ అనే చెప్పాలి.సాధారణంగా స్పోర్ట్స్ స్టార్స్‌కు సంబంధించిన విడాకుల అంశాలపై ముందస్తు అంచనాలు, సూచనలు ఏవీ వెలువడడం జరుగదు. అదే సినిమా రంగానికి చెందిన వాళ్లయితే విడిపోవడానికి కాస్త ముందుగానే మీడియా ఈ విషయాన్ని పసిగట్టేయగలుగుతుంది. ఆమె 2005లో మరో బ్యాడ్మింటన్ ప్లేయర్ చేతన్ ఆనంద్‌ను పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత కేవలం ఆరేళ్లకే అంటే 2011లో వీరిద్దరూ విడాకులు తీసుకున్నారు.నాటి ఒక యువ టాలీవుడ్ హీరోతో ఇక్కడ మరో చెప్పుకోవాల్సిన ముఖ్యమైన విశేషం ఏమిటంటే... హైదరాబాద్ నగరం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు, మరీ ముఖ్యంగా తమ క్రీడా విజయాలతో ఎందరో యువతులకు స్ఫూర్తిగా నిలిచిన మహిళలది ఇదే బాట కావడం. గతంలో ఇదే విధంగా విడిపోయిన ప్రముఖ క్రీడాకారిణుల్లో సానియా మీర్జా అందరికీ చిరపరిచితం.ఆటతోనే కాకుండా అందంతో కూడా అందరి మనసుల్నీ దోచుకున్న టెన్నిస్ స్టార్ సానియా.. పాకిస్తాన్ క్రికెటర్ షోయెబ్ మాలిక్ ని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వీరిద్దరి వివాహ బంధం చివరికి 2024 లో ముక్కలైంది. సానియా మీర్జా కూడా హైదరాబాద్ వాసే కావడం గమనార్హం.మరో క్రీడాకారిణి కూడా ఇదే నగరం నుంచి విడాకులు తీసుకుంది. దాదాపు పదేళ్ల క్రితం వరకూ బ్యాడ్మింటన్ కి చిరునామాగా నిలిచిన గుత్తా జ్వాల చాలా మందికి గుర్తుండే ఉంటుంది. ఆమె 2005లో మరో బ్యాడ్మింటన్ ప్లేయర్ చేతన్ ఆనంద్‌ను పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత కేవలం ఆరేళ్లకే అంటే 2011లో వీరిద్దరూ విడాకులు తీసుకున్నారు.నాటి ఒక యువ టాలీవుడ్ హీరోతో అనుబంధం అంటూ పుకార్లకు కూడా ఎదుర్కున్న గుత్తా జ్వాల కూడా హైదరాబాద్ వాసే. తెలుగు రాష్ట్రాలు, ముఖ్యంగా హైదరాబాద్ ప్రతిష్టను నలుదిశలా చాటిన ఈ టాప్ స్పోర్ట్స్ స్టార్స్ యువతుల్లో క్రీడారంగం పట్ల ఎంతగా స్ఫూర్తి నింపారో తెలియంది కాదు.

అయితే ఒకే నగరానికి చెందిన వీరంతా వ్యక్తిగత జీవితాల్లో ఒకే రకమైన ఒడిదుడుకులు ఎదుర్కోవడం విచిత్రం. కొసమెరుపు ఏమిటంటే... హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రికెట్ చిత్ర పటంలో చేర్చిన మహ్మద్ అజారుద్దీన్ కూడా విడాకులు తీసుకోవడం. ఆయన 1996లో సినీనటి సంగీతా బిజిలానీని పెళ్లి చేసుకుని 2010లో విడాకులు తీసుకున్నారు.

# ప్రిక్వార్టర్స్‌లో వైశాలి, హారిక



బాటుమి (జార్జియా): ఫిడే ప్రపంచ మహిళల చెస్ ప్రపంచకప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్లు హారిక, వైశాలి ప్రిక్వార్టర్స్‌లో ప్రవేశించారు. మూడో రౌండ్లో టైబ్రేకర్‌లో స్త్రవోలా (గ్రీస్)పై హారిక నెగ్గగా.. అమెరికాకు చెందిన కరీసా యిప్‌ను వైశాలి ఓడించింది. హంపి, దివ్య దేశ్‌ముఖ్ ఇప్పటికే తుది 16లో చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. మరో భారత గ్రాండ్‌మాస్టర్ వంతిక టోర్నీ నుంచి నిష్క్రమించింది. రష్యాకు చెందిన కేతరినా లాగ్నో చేతిలో ఆమె ఓడిపోయింది. ఈ టోర్నీలో టాప్ 3లో నిలిచిన వారికి క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత లభిస్తుంది.

# పల్లెకు పరిచయమైన 3డి గేమింగ్

వర్చువల్ రియాలిటీ గేమింగ్ అనేది గేమింగ్ ప్రపంచంలో విప్లవాత్మక మార్పును తీసుకొచ్చిన సాంకేతికత. ఇది ఆటగాళ్లను త్రిమితీయ 3డి వాతావరణంలోకి తీసుకెళ్లి, నిజంగానే ఆ ప్రపంచంలో ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. ఈ క్రీడలను హెడ్‌సెట్, మోషన్ కంట్రోలర్ లాంటి సాధనాలను ఉపయోగించి ఆడతారు. ను కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా విద్య, శిక్షణ, వైద్య రంగాల్లో కూడా ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం దేశంలోని పెద్దపెద్ద నగరాల్లో మాత్రమే ఈ సెంటర్లు వెలిశాయి.

అయితే, ఇటీవల కర్ణాటకలోని హసన్ జిల్లాకు కొందరు ఔత్సాహిక యువకులు ఈ ను ఓ మారుమూల పల్లెకు పరిచయం చేశారు.

టెక్నాలజీ అంటే ఏమిటో తెలియని ఆ పల్లె ప్రజలు ఈ కాల్పనిక క్రీడలను తెగ ఎంజాయ్ చేశారు. సదరు యువత ఇచ్చిన లను ధరించి నిజంకాని ప్రపంచంలోకి వెళ్లిపోయారుక్రీడలను హెడ్‌సెట్, మోషన్ కంట్రోలర్ లాంటి సాధనాలను ఉపయోగించి ఆడతారు. ను కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా విద్య, శిక్షణ, వైద్య రంగాల్లో కూడా ఉపయోగిస్తున్నారు. . పిల్లలు, మహిళలు, వృద్ధులు అన్న తేడా లేకుండా ఆ గ్రామంలోని ప్రతి ఒక్కరు తో కలిగిన కొత్త అనుభూతిని ఆస్వాధించారు. ద్వారా బాక్సింగ్, బిల్డింగ్‌పై నడవడం లాంటి కాల్పనిక క్రీడలను ఆడారు. ఈ కేంద్రానికి విశేషమైన స్పందన రావడంతో సదరు యువకులు దీనికి సంబంధించిన వీడియోను సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియోకు కూడా విపరీతమైన స్పందన వస్తుంది.



సూర్య
హైదరాబాద్
బుధవారం
16 జూలై 2025
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా



# జూలై 18న 'సంత్ తుకారాం'



ఆదిత్య ఓం దర్శకుడిగా, నిర్మాతగా, హీరోగా ఎన్ని రకాల ప్రయోగాల్ని చేస్తూ ఉన్నారో అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు 'సంత్ తుకారం' అంటూ దర్శకుడిగా రాబోతోన్నారు. 17వ శతాబ్దపు మరాఠీ సాధువు-కవి భక్తిని ప్రతిఘటనగా మార్చిన సంత్ తుకారాం జీవితం, వారసత్వం, సాహిత్య విప్లవం ఆధారంగా ఆదిత్య ఓం ఈ 'సంత్ తుకారం' చిత్రాన్ని రూపొందించారు. ఈ చిత్రంలో ప్రముఖ మరాఠీ నటుడు సుబోధ్ భావే టైటిల్ రోల్‌ను పోషిస్తున్నారు. మరాఠీ, హిందీ సినిమాల్లో భావే తన అద్భుతమైన నటనతో అందరినీ మెప్పించారు. ఇక ఇప్పుడు 17వ శతాబ్దపు సాధువైన సంత్ తుకారం పాత్రలో మెప్పించబోతోన్నారు. ఈ చిత్రం జూలై 18, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ చిత్రంలో శివ సూర్యవంశీ, షీనా చోహన్, సంజయ్ మిశ్రా, అరుణ్ గోవిల్, శిశిర్ శర్మ, హేమంత్ పాండే, గణేష్ యాదవ్, లలిత్ తివారీ, ముఖేష్ భట్, గౌరీ శంకర్, ట్వింకిల్ కపూర్, రూపాలి జాదవ్, డి.జె. అక్బర్ సామి వంటి ప్రఖ్యాత నటులు కీలక పాత్రలకు జీవం పోశారు. ప్రముఖ నటుడు ముఖేష్ ఖన్నా ఇచ్చిన వాయిస్ ఓవర్ సినిమాకి హైలెట్ కానుంది. నిఖిల్ కామత్, రవి త్రిపాఠి, వీరల్, లావన్ స్వరపరిచిన పాటలు అందరినీ ఆకట్టుకోనున్నాయి. శాస్త్రీయ, జానపద, భక్తి భావాల్ని కలిగించేలా పాటలు ఉండనన్నాయి.

# రియలిస్టిక్ లవ్‌స్టోరీ 'ఉసురే' ట్రైలర్

యదార్థ సంఘటనలతో, సమాజంలో జరిగిన వాస్తవ కథను తెరపై ఆసక్తికరంగా చూపిస్తే ఆ చిత్రాలు తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతాయి. ఇప్పుడు ఈ కోవలోనే యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా 'ఉసురే' ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మీ టాకీస్ పతాకంపై మౌళి ఎం రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను చూస్తుంటే ఇదొక సహజమైన, వైవిధ్యమైన ప్రేమకథలా అనిపిస్తుంది. ప్రతి సన్నివేశం ఎంతో రియలిస్టిక్‌గా అనిపిస్తుంది. ప్రముఖ హీరోయిన్ రాశి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తుందని అర్థమౌతుంది. యథార్థ సంఘటనల ప్రేరణగా రూపొందిన ఈ ప్రేమకథ అందరి హృదయాలను హత్తుకునే విధంగా ఉంటుందని, ముఖ్యంగా నేటి యువతకు ఈ సినిమా ఎంతో బాగా నచ్చుతుందని తెలుస్తోంది. ఇక దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ " ట్రైలర్‌కు ఎంతో మంచి స్పందన వస్తోంది. ముఖ్యంగా హీరో, హీరోయిన్ నటన, వారి మధ్య వచ్చే సంభాషణలు ఎంతో రియల్‌స్టిక్‌గా ఉన్నాయని అందరూ ప్రశంసిస్తున్నారు. ఇదొక వైవిధ్యమైన ప్రేమకథ. ఎంతో రియలిస్టిక్ అప్రోచ్‌తో ఈ ప్రేమకథ అందరి హృదయాలకు హత్తుకుంటుంది. సమాజంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించాం. రొమాన్స్, కామెడి, డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి అంశం ఎంతో ఆస్తకికరంగా, ఉత్కంఠగా ఉంటుంది. కొత్తదనం కోరుకునే తెలుగు ప్రేక్షకులకు ఈ చిత్రం తప్పకుండా నచ్చుతుంది' అన్నారు.



# "త్రిముఖ" టైటిల్ మోషన్ పోస్టర్

మనసును కదిలించే థ్రిల్లర్‌గా రూపొందుతున్న "త్రిముఖ" చిత్రం నుంచి టైటిల్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ చిత్రంలో యోగేష్ కల్లే, సన్నీలియోన్, ఆకృతీ అగర్వాల్, మొట్టా రాజేంద్రన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇది ఒక సైకలాజికల్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు త్వరలో రానుంది. టైటిల్ మోషన్ పోస్టర్‌లో ప్రతి ఫ్రేమ్ కూడా సస్పెన్స్‌తో నిండి ఉంది. ఒక మానవ మెదడు, దాని చుట్టూ చుట్టుముట్టిన విద్యుత్ కరెంట్ వేగం, రహస్యాలతో నిండిన కన్ను, దురుద్దేశంతో ఉన్నట్లు కనిపించే సూది, చివరగా రెండు ఉగ్ర గద్దల మధ్య ఉత్కంఠ పుట్టించే చీకటి శైలి అని కలిసి త్రిముఖ ఒక సైంటిఫిక్ సైకలాజికల్ థ్రిల్లర్ గా రూపు దిద్దుకుంటుంది. "ఇది సాధారణ పోస్టర్ కాదు, ఈ పోస్టర్ త్రిముఖ చిత్రం పైన కొంత ఆసక్తి కలుగ జేస్తుంది. పోస్టర్ లాగానే మా చిత్రం కూడా అంత కొత్తగా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. త్రిముఖ ఒక రహస్య కథ. ఒక మానసిక ప్రయాణం. ఒక నమ్మలేని వాస్తవం. త్వరలో థియేటర్లలో వాస్తవాన్ని చూపేందుకు సిద్ధమవుతోంది.



# "ప్రభుత్వ సారాయి దుకాణం" ఫస్ట్ లుక్

జాతీయ అవార్డ్ దర్శకులు నరసింహ నంది దర్శకత్వంలో వచ్చిన 1940లో ఒక గ్రామం, కమలతో నా ప్రయాణం, లజ్జా లాంటి ఉత్తమ విలువలు కలిగిన సినిమాల తరువాత నరసింహ నంది తాజాగా ఎస్విఎస్ ప్రొడక్షన్స్ , శ్రీనిధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రభుత్వ సారాయి దుకాణం సినిమా ఫస్ట్



లుక్ విడుదల కార్యక్రమం గ్రాండ్ గా జరిగింది, ఈ కార్యక్రమంలో నిర్మాత ప్రసన్న కుమార్, దర్శకులు సముద్ర, నటుడు పృధ్వీ తో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. షేక్సిపియర్ కథలోని పాత్రల ఆధారంగా తీసుకొని తెలంగాణలో ఒక మారుమూల ప్రాంతంలో జరిగే పొలిటికల్ ఫ్యామిలీ ఇతివృత్తంగా పగ ద్వేషం, ఈర్ష, అసూయ, ప్రేమ మనిషిలోని వివిధ కోణాలను చూపిస్తూ ప్రభుత్వం సారాయి దుకాణం సినిమా కథను తయారు చెయ్యడం జరిగింది. 1980 నాటి పరిస్థితులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మలచడం జరిగింది.

# ఎన్టీఆర్, ఎంజీఆర్ ప్రేరణతో 'హరి హర వీరమల్లు'లో పవన్ కళ్యాణ్

పవన్ కళ్యాణ్ ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు' జూలై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం గురించి దర్శకుడు జ్యోతి కృష్ణ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. 'హరి హర వీరమల్లు' చిత్రంలో పవన్ కళ్యాణ్ పాత్రను రూపొందించడానికి దిగ్గజ నటులు ఎన్టీఆర్, ఎంజీఆర్ ల నుండి ప్రేరణ పొందానని జ్యోతి కృష్ణ వెల్లడించారు. ఎన్టీఆర్, ఎంజీఆర్ వంటి దిగ్గజ వ్యక్తుల మాదిరిగానే పవన్ కళ్యాణ్ లో ఉన్న అద్భుతమైన లక్షణాలను గమనించిన తర్వాతే ఆయన పాత్రను రాయడానికి ప్రేరణ పొందానని జ్యోతి కృష్ణ పేర్కొన్నారు. ధర్మపరుడిగా, బలవంతుడిగా మరియు ప్రజల మనిషిగా పవన్ కళ్యాణ్ కి ఉన్న ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకొని 'హరి హర వీరమల్లు'లో ఆయన పాత్రను చాలా జాగ్రత్తగా రూపొందించినట్లు దర్శకుడు జ్యోతి కృష్ణ తెలిపారు. "ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఎంజీఆర్ సందేశాత్మక మరియు నిజాయి తీతో కూడిన సినిమాలు చేస్తూ నట జీవితాన్ని కొనసాగించారు. ఈ అంశం నాకు స్ఫూర్తి నిచ్చింది. అందుకే 'హరి హర వీరమల్లు'లో 'మాట వినాలి' అనే శక్తివంతమైన మరియు ఆలోచింపజేసే పాటను స్వరపరిచాము. ఈ పాట యొక్క సారాంశం పవన్ భావజాలాన్ని ప్రతిబింబిస్తూ జీవితంలో సానుకూలత మరియు ధర్మాన్ని స్వీకరించడాన్ని తెలియజేస్తుంది. ఈ పాట ప్రేక్షకులను బాగా ప్రభావితం చేసింది." అని జ్యోతి కృష్ణ అన్నారు. అదేవిధంగా, నటుడిగా ఎన్టీఆర్ యొక్క గొప్ప ప్రదర్శనలు పౌరాణిక మరియు జానపద చిత్రాల నుండి వచ్చాయి. ముఖ్యంగా రాముడు, కృష్ణుడు పాత్రలలో ఆయన ఒదిగిపోయిన తీరు చిరస్థాయిగా నిలిచిపోయింది. "ఎన్టీఆర్ తన శక్తిని మరియు ధర్మాన్ని నిలబెట్టే సామర్థ్యాన్ని సూచించే విల్లు, బాణం పట్టుకున్న శ్రీరాముడిగా అద్భుతంగా చిత్రీకరించబడ్డారు. ఈ అంశం నుండి ప్రేరణ పొంది, 'హరి హర వీరమల్లు'లో పవన్ కోసం విల్లు, బాణాన్ని రూపొందించాము. పవన్ కళ్యాణ్ యొక్క శక్తిని సూచించడానికి, న్యాయం కోసం పోరాడటానికి మరియు ధర్మాన్ని నిలబెట్టడానికి ప్రతీకగా ఈ ఆయుధాలు రూపొందించబడ్డాయి." అని జ్యోతి కృష్ణ వివరించారు. అలాగే తాను స్క్రిప్ట్



రాస్తున్నప్పుడు ప్రజలు పవన్ కళ్యాణ్‌ను కథానాయకుడిగా కాకుండా నాయకుడిగా చూస్తున్నారని గ్రహించానని ఆయన అన్నారు. "కథనాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేలా ప్రతి సన్నివేశాన్ని ప్రత్యేకంగా సృష్టించాలనుకున్నాను." అని జ్యోతి కృష్ణ చెప్పారు.

# 'ఆంధ్ర కింగ్ తాలూకా' కోసం లిరిసిస్ట్‌గా మారిన రామ్ పోతినేని



ఉస్తాద్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్ర కింగ్ తాలూకాతో అలరించబో తున్నారు. ఇందులో రామ్ సినిమా అంటే పిచ్చి ఇష్టం వున్న కుర్రాడిగా కనిపించబో తున్నారు. మహేష్ బాబు పి దర్శకత్వంలో, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం హైదరాబాద్‌లో చివరి షూటింగ్ షెడ్యూల్‌లో ఉంది. టాలెంటెడ్ మ్యూజిక్ డ్యూయో వివేక్ మెర్విన్ "ఆంధ్రా కింగ్ తాలూకా" కోసం అదిరి పోయే ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఈ ఆల్బమ్ నుంచి ఫస్ట్ సింగిల్ జూలై 18న రిలీజ్ కానుంది.

ఈ మెలోడియస్ ట్రాక్‌ని రాక్‌స్టార్ అనిరుధ్ రావిచందర్ పాడడం విశేషం. అనిరుధ్ పాడిన చాలా పాటలు చార్ట్‌బస్టర్స్ హిట్ కావడంతో ఈ పాటపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇంకొక స్పెషల్ సర్‌ప్రైజ్ ఏంటంటే.. ఈ పాటకి లిరిక్స్ రామ్ పోతినేని రాశారు. లిరిసిస్ట్‌గా ఇది అతని తొలి సాంగ్. మంచి ఎమోషనల్ లిరిక్స్, అనిరుధ్ వాయిస్, బ్యూటీఫుల్ లొకేషన్స్.. అన్నీ కలసి ఈ పాట అందరినీ అద్భుతంగా అలరించ బోతోంది.

ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, గణేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మ్యూజిక్ ప్రమోషన్స్ జోరు అందుకున్నాయి, పోస్ట్-ప్రొడక్షన్ కూడా చివరిదశలో ఉంది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా పట్ల ఉన్న ప్రేమ, స్టోరీ టెల్లింగ్ ని సెలబ్రేట్ చేసే ఫీల్‌గుడ్ ఎంటర్టైనర్‌గా అలరించబోతోంది.

# 'కొత్తపల్లిలో ఒకప్పుడు' మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్- డైరెక్టర్ ప్రవీణ పరుచూరి



రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ చేస్తున్న రూరల్ కామెడీ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అనుబంధం కలిగిఉన్న నటి-చిత్రనిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఫస్ట్ లుక్, టీజర్ ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఈ నెల 18న సినిమా విడుదల కానుంది.

ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రవీణ పరుచూరి సమావే శంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

మీరు నిర్మాత, నటి కదా.. డైరెక్షన్ వైపు రావాలని ఆలోచన ఎప్పుడు వచ్చింది? ?

నాకు డైరెక్షన్ చేయాలని ఆసక్తి ఎప్పటి నుంచో ఉంది. చిన్నప్పుడు నుంచిసినిమాలు అంటే పిచ్చి. నేను ఆంధ్ర నాట్యం నేర్చుకున్నాను. తర్వాత కూచిపూడి. అలా నటన సంగీతం సాహిత్యం గురించి పరిచయం ఏర్పడింది. అమెరికాలో యాక్టింగ్ క్లాసెస్ కి వెళ్ళాను. అక్కడ ఫిలిం మేకింగ్ సంబంధించి ఒక షార్ట్ కోర్సు చేశాను. డైరెక్టర్ అనేది చాలా డిఫికల్ట్ క్రాఫ్ట్. ప్రొడక్షన్ చేసి నేర్చుకోవాలని నిర్ణయించకున్నాను. నా గత రెండు సినిమాలు అన్ని క్రాఫ్ట్ మీద అనుభవాన్ని ఇచ్చాయి.

ఈ కథ ఎలా మొదలైంది?

కరోనా సమయంలో అందరం బాధపడ్డాం. ఒక డాక్టర్ గా ఇంకా ఎక్కువ బాధ ఉండేది. ఆ సమయంలో నేను సినిమాల గురించి ఎక్కువ ఆలోచించలేదు. మరో సినిమా చేస్తానని కూడా అనుకోలేదు. అప్పుడు మిక్కీ మేయర్ గారి కొలాబరేషన్ లో షార్ట్ ఫిలిం చేశాను. తరువాత ఒకసారి ఇండియాకు వచ్చాను. ఈ కథ ఆలోచన అప్పుడే పుట్టింది. ఇది కంచరపాలెం లాగానే ఒక మంచి ఎంటర్టైనర్ అవుతుందనే నమ్మకం వుంది.

ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?

నా క్యారెక్టర్ చాలా ఫన్ అనిపించింది. ఊర్లో ఉండే మహిళలు కాస్త టఫ్ గా ఉంటారు. నాది కూడా అలాంటి టఫ్ క్యారెక్టర్. నా పర్సనాలిటీకి చాలా డిఫరెంట్ గా ఉండే క్యారెక్టర్ ఇది. ఇందులో నాకు రెండు అద్భుతమైన సీన్స్ ఉన్నాయి. పుష్ప సినిమాలో జాతర సీన్ ఎంత పవర్ఫుల్ గా ఉంటుందో ఇందులో అలాంటి ఒక సీక్వెన్స్ ఉంది. అది తప్పకుండా మీ అందరిని అలరిస్తుందని భావిస్తున్నాను. ఈ సినిమాకి చాలా మంచి స్క్రీన్ ప్లే కుదిరింది. అలాగే చాలా మంచి విజువలైజేషన్ ఉంది.

# 'జూనియర్'లో ఇప్పటివరకూ చేయని చాలా డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను



ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. జెనీలియా కీలక పాత్ర పోషిస్తున్నారు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమా పాటలు చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. టీజర్, ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రానికి స్టార్ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ డివోపీగా పని చేస్తున్నారు. సినిమా జూలై 18న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**దాదాపు 13 ఏళ్ల తర్వాత సౌత్ సినిమా సినిమా చేస్తున్నారు. జూనియర్‌లో మిమ్మల్ని అంతగా ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్ ఏమిటి?**

ఈ ప్రాజెక్టు మూడేళ్ల క్రితం నా దగ్గరికి వచ్చింది. అయితే చేయాలా వద్దా అనేది ఇంకా డిసైడ్ చేసుకోలేదు. రితేష్ ఈ కథ గురించి నాకు చాలా పాజిటివ్ గా చెప్పారు. ఒకసారి విన్న తర్వాత నిర్ణయం తీసుకో అన్నారు. దర్శకుడు ఆ కథ, అందులో నా పాత్రను చెప్పిన విధానం నాకు ఎంతగానో నచ్చాయి.

నేను బిగినింగ్ నుంచి ఎప్పుడూ చేయని కొత్త క్యారెక్టర్స్ చేయాలనే ఉద్దేశంతోనే సినిమాలు చేస్తూ వచ్చాను. ఇందులో నా పాత్ర చాలా స్పెషల్. ఇప్పటి వరకు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు. అందుకే తప్పకుండా సినిమా చేయాలి అనిపించి చేశాను.

ఈ సినిమా ఒక అద్భుతమైన ప్యాకేజ్. దేవి శ్రీ ప్రసాద్, సెంథిల్ కుమార్ వీళ్ళ అందరితో పనిచేయడం రీయునియన్ లా అనిపించింది.

**ట్రైలర్‌లో చూసినప్పుడు మీ క్యారెక్టర్ చాలా సీరియస్ గా ఉంటుందని అనిపించింది?**

సీరియస్ అనడం కంటే ఒక మంచి బాస్ క్యారెక్టర్. సినిమా ముందుకెళ్తున్న కొద్దీ ఆ క్యారెక్టర్‌లో చాలా మార్పులు వస్తాయి. అవన్నీ కూడా చాలా కొత్తగా ట్రీట్ చేశారు డైరెక్టర్.

**కిరీటి గురించి?**

నేను ఇప్పటివరకు చాలామంది కొత్త నటులతో పని చేశాను. అయితే కిరీటి మాత్రం చాలా కాన్ఫిడెంట్ యాక్టర్. అద్భుతమైన డాన్సర్, పెర్ఫార్మెన్స్ అన్ని వండర్ఫుల్‌గా చేశాడు. చాలా హార్డ్ వర్కింగ్ చేసి కంప్లీట్ ఎఫర్ట్ పెట్టాడు.

**సెంథిల్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

మేము కలిసి సై సినిమా చేశాం. ఆయన బాహుబలి ఆర్‌ఆర్‌ఆర్ లాంటి అద్భుతమైన సినిమాలు చేసి వచ్చారు. చాలా రోజుల తర్వాత ఆయనతో కలిసి పని చేయడం చాలా ఆనందంగా అనిపించింది.

మీరు కెరీర్ చాలా పీక్ స్టేజ్ లో ఉన్నప్పుడు సినిమాలకి **బ్రేక్ ఇచ్చారు కదా..ఆ రిగ్రేట్ ఏమైనా ఉందా?**

లేదండి. జీవితమన్నప్పుడు అన్ని ఉంటాయి. అయితే ఎన్నో అద్భుతమైన సినిమాలు చేశాను. బొమ్మరిల్లు హాసిని వెరీ మెమొరబుల్ క్యారెక్టర్. అలాగే హ్యాపీలో మధుమతి, కథ సినిమా.. ఇప్పటికీ ఆడియన్స్ నా క్యారెక్టర్స్ పేరుతోనే నన్ను పిలుస్తుంటారు. అది ఒక నటిగా చాలా గొప్ప ఆనందాన్ని ఇస్తుంది.

# సంజయ్ దత్ కామెంట్స్..

బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ గురించి అందరికీ తెలిసిందే. తన యాక్టింగ్‌తో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. హిందీలో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ సాధించిన ఆయన.. ఇప్పుడు సౌత్ పై ఫోకస్ పెట్టినట్లు క్లియర్‌గా తెలుస్తోంది. ఇప్పటికే వివిధ చిత్రాల్లో నటించి అందరినీ మెప్పించారు. కేజీఎఫ్ 2లో విలన్‌గా నటించి ఆకట్టుకున్న సంజయ్.. ఆ తర్వాత కోలీవుడ్‌లో లియో మూవీలో కనిపించి మెప్పించారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో ది రాజా సాబ్, అఖండ 2 వంటి పలు సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. కన్నడలో కేడీ ది డెవిల్ మూవీలో నటిస్తున్నారు. ఆ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా రీసెంట్ గా ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. లియో మూవీలో యాక్ట్ చేయడం ఆనందంగానే ఉందని, కానీ డైరెక్టర్ పై కోపం ఉందని అన్నారు. ఎందుకంటే తన రోల్ చాలా చిన్నదని, ఇమేజ్ కు తగ్గట్లు పాత్రను డిజైన్ చేయలేదని వ్యాఖ్యా



నించారు. తన టైమ్ వేస్ట్ అయిందంటూ నవ్వుతూ అన్నారు. దీంతో ఆయన కామెంట్స్ చక్కర్లు కొట్టడంతో.. ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అయ్యారు. ఆ నేపథ్యంలో ఇప్పుడు లోకేష్ కనగరాజ్ స్పందించారు. తన అప్ కమింగ్ మూవీ కూలీ ప్రమోషన్స్‌లో భాగంగా ఆ విషయంపై క్లారిటీ ఇచ్చారు. సంజయ్‌సార్ ఆ వ్యాఖ్యలు చేసిన తర్వాత, ఆయన నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని లోకేష్ తెలిపారు. తాను ఫన్నీగా కామెంట్ చేశానని సంజయ్ చెప్పినట్లు వెల్లడించారు. కానీ సోషల్ మీడియాలో మరో రకంగా రీచ్ అయ్యాయని తెలిపినట్లు చెప్పారు. ఇబ్బందిగా అనిపించిందని కూడా సంజయ్ చెప్పారట. దీంతో తాను పర్వాలేదు సార్ ఇలాంటివి సహజమేనని చెప్పినట్లు తెలిపారు. తాను గొప్ప ఫిల్మ్ మేకర్ ను కాదు, ఇంకా నేర్చుకోవడంలోనే ఉన్నానని అన్నట్లు చెప్పారు. అయితే తాను భవిష్యత్తులో సంజయ్ దత్ కోశ. అత్యుత్తమమైన పాత్రను రెడీ చేస్తానని ప్రకటించారు. మరో సినిమాతో ఆ తప్పును కచ్చితంగా సరిదిద్దుకుంటానని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044